www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
గురువారం 27 మార్చి 2025
సంపుటి :06 సంచిక : 296 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH



## సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన మంత్రి పొన్నం

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 26:** శాతవాహన యూనివర్సిటీ కి హుస్నాబాద్ లో ఇంజనీరింగ్ కాలేజి & యూనివర్సిటీ కేంద్రంలో లా కాలేజి మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికీ అసెంబ్లీ లో కలిసి ధన్యవాదాలు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,వీసీ ఉమేష్ కుమార్ లు తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు,



## సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన ఆస్ట్రేలియా ఉన్నత స్థాయి బృందం

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 26:** ప్రీమియర్ ఆఫ్ సౌత్ ఆస్ట్రేలియా పీటర్ మాలినాస్కస్ ఎంపీ నేతృత్వంలోని ఉన్నతస్థాయి బృందం తెలంగాణ అసెంబ్లీ కమిటీహాలులో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ని బుధ వారం మర్యాదపూర్వంగా కలిశారు. ఈ సమావేశంలో ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ ఓఏఎం, మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు , రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల నిషేధానికి సిట్

- వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చట్టసవరణకు బిల్లు
- ఆన్‌లైన్ గేమ్‌ల పట్ల కఠినంగా వ్యవహరిస్తాం
- శాంతిభద్రతలపై కొందరు అడ్డగోలు వ్యాఖ్యలు
- అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన

**హైదరాబాద్,మార్చి26( వెలుతురు):** బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల నిషేధానికి సిట్ ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇటీవల యాప్స్ వల్ల జరుగుతున్న అనర్థాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు తాము అధికా ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. అందుకే తమ ఏడాదికి పైగా పాలనలో ఎలాంటి ఘటనలు లేవని చెప్పారు. ఈ మేరకు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. వీటిని నిరోధించడానికి స్పెషల్ ఇన్వేస్టిగేషన్ టీం సిట్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. మన పరిధిలో విచారణ జరిపిస్తే సమస్యకు సరైన పరిష్కారం దొరకదన్నారు. ఈ కేసులో శిక్షపడేలా ప్రత్యేక చట్టం చేస్తామని కూడా అన్నారు. బెట్టింగ్ యాప్ ల వల్ల ఎంతోమంది బలైపోతున్నారని సీఎం రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. నేరం అంతర్జాతీయ స్థాయిలో జరుగుతోందన్నారు. గుట్కా నిషేదం పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. బెట్టింగ్ యాప్ ప్రమోషన్ చేసిన వాళ్లను విచారిస్తే సరిపోదు.. బెట్టింగ్ యాప్ నిర్వాహకులపై కూడా కఠిన చర్యలు ఉండాలన్నారు. మమ్మల్ని చంపుతారని కోర్టులో పిటిషన్ వేసినా వామనర్ రావు దంపతుల ప్రాణాలు దక్కలేదన్నారు. వామన్ రావు హత్య ఆరోపణలు ఎదుర్కొన్న వాళ్లను తప్పించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. గంజాయి మత్తులో సింగరేణి కాలనీలో ఆరేళ్ళ చిన్నారిని దారుణంగా హత్య చేశారని చెప్పారు. శాంతి భద్రతలపై కొందరు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని సిఎం మండిపడ్డారు. పెట్టుబడుదారులకు రక్షణ కల్పించినప్పుడే పెట్టుబడులొస్తాయని చెప్పారు. తెలంగాణ అభివృద్ధిపై యాసిడ్ దాడులు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రం దివాళా తీస్తేనే మంచిదనేటట్లు కొంతమంది వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తాము వచ్చిన తర్వాత ఏక్కడైన గొడవలు జరిగాయా? అని రేవంత్ ప్రశ్నించారు. 2 లో..



## ట్రైబల్ మ్యూజియం పోస్టర్ల ను ఆవిష్కరించిన మంత్రులు

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 26:** హైదరాబాద్ – ఉమ్మడి ఖమ్మం జిల్లా – భద్రాచలం లో "ట్రైబల్ మ్యూజియం" పోస్టర్ను ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , శ్రీ శ్రీధర్ బాబు , పొన్నం ప్రభాకర్ లు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు , అలాగే భద్రాచలం ఐటిడిఏ పి ఓ , సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయిదయానంద్ మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసనసభ్యులు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.



## లోక్‌సభలో ప్రతిపక్ష గొంతు నొక్కే కుట్ర

- స్పీకర్ సభ నడిపే తీరు ఇది కాదు
- మీడియాతో విపక్షనేత రాహుల్

**న్యూఢిల్లీ,మార్చి26( వెలుతురు):** లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ స్పీకర్ ఓం బిర్లా తీరుపై మండిపడ్డారు. స్పీకర్ సభ నడుపుతున్న తీరు సరిగ్గా లేదని, ఇది అప్రజాస్వామికమని ఆయన వ్యాఖ్యానించారు. 2 లో..



## సిస్కో సంస్థ తో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఓప్పోదాం

- సీఎంను కలిసిన సిస్కో ప్రతినిధులు

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 26:** సాంకేతిక రంగంలో దిగ్గజ సంస్థ సిస్కో(CISCO) 2 లో..

## ఎంఎంటీఎస్ సంఘటన నిందితుడి ని అరెస్టు చేశాం

- శాసన సభలోఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 26:** ఎంఎంటీఎస్ సంఘటన లో నిధింతుడిని అరెస్టు చేశాం..పోలీస్ స్టేషన్ అదుపులో ఉంచామనీ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు, మీరు రాకముందు పోలీసింగ్ నక్సలైట్ వ్యవస్థ శాంతి భద్రతల 2 లో..



రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల పద్దులపై శాసనసభలో జరిగిన చర్చలలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రసంగం.

# ప్రకటనల పేరిట బీఆర్ఎస్ ప్రభుత్వం దోపిడీ

- సొంత మీడియా ప్రజాధనం ధారాదత్తం
- ఏప్రిల్ నెలలో భూ భారతి
- ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహిస్తాం
- త్వరలో గ్రామ పాలనాధికారులు
- పేదవాడి సొంతింటి కల ఇందిరమ్మ పథకం
- లైసెన్స్డ్ సర్వేయర్ల నియామకం
- సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలలో స్లాట్ బుకింగ్ విధానం

**హైదరాబాద్ వెలుతురు మార్చి 26:** గత బీఆర్ఎస్ ప్రభుత్వం కోట్లాది రూపాయల ప్రజల సొమ్మును ప్రకటనల పేరిట కొల్లగొట్టిందని, సొంత పత్రికలు, మీడియాకు ధారాదత్తం చేసిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. బుధవారం ఆయన శాసనసభలో సమాచార పౌరసంబంధాల శాఖ పద్దులపై మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరాలలో ప్రకటనల కోసం ఖర్చులలో బీఆర్ఎస్ సొంత మీడియా నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే, టీన్యూస్ లకు ఎంత ఖర్చు పెట్టారన్న దానిపై సమాచార శాఖ మంత్రిగా బహిరంగ చర్చకు సిద్ధం అని ప్రకటించారు.

గత ప్రభుత్వ పదేళ్ల హయాంలో రూ.564.40 కోట్ల రూపాయిలను తెలంగాణేతర రాష్ట్రాలలో ఖర్చు చేసి పేదల సొమ్మును సొంత ప్రచారానికి వాడుకుందని ఆయన తెలిపారు. అంతేగాక వేలాది కోట్ల రూపాయిలను ఖర్చుచేసి సొంత మీడియాకు పంచిపెట్టిందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే 16నెలల వ్యవధిలో సుమారు 200 కోట్లు ఖర్చు చేసిందన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటనల పేరిట చేసిన ప్రజాధనం దుర్వినియోగాన్ని మంత్రి సోదాహరణంగా వివరించారు. 2014లో ప్రారంభమైన నమస్తే తెలంగాణ పత్రికకు కాలం సెంటీమీటర్‌కు రూ.875 గా ఉండేదని, తర్వాత 2016లో అది రూ. 1150కు చేరిందని, 2019లో రూ.1500కు పెంచేశారని తెలిపారు. ఇదే సమయంలో అత్యధిక సర్క్యులేషన్ కలిగిన ఈనాడు పత్రిక టారిఫ్ రూ. 1500 గా ఉందని, దీనిని బట్టి ప్రజాధనం ఏవిధంగా గత ప్రభుత్వం సొంతపత్రికకు ఇచ్చిందో అర్ధమవుతుందన్నారు. ఈనాడుకు నమస్తే తెలంగాణకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని మంత్రి అన్నారు.

ఇక తెలంగాణ టుడే అనే వారి సొంత ఆంగ్ల పత్రికకు 2017లో కాలం సెంటీమీటర్ రూ.1000 ఉండగా, కేవలం 2 ఏళ్ల వ్యవధిలో 2019లో ఈ రేటును రూ.2000 రూపాయలకు పెంచారని ఇదే సమయంలో టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రిక టారిఫ్ రూ.1000 మాత్రమేనని మంత్రి వివరించారు. ఇక్కడ కూడా ఎంత దోపిడీ జరిగిందో గమనించాలన్నారు. 2 లో..

## అసెంబ్లీలో ప్రతిపక్షం గొంతు నొక్కుస్తున్నారు

- సభా నిబంధనలకు విరుద్ధంగా సిఎం ప్రకటన
- పార్టీ మారిన ఎమ్మెల్యేలపై జడ్జిమెంట్ ఎలా ఇస్తారు
- అందుకే సభనుంచి వాకౌట్ చేశామన్న హరీష్ రావు



**హైదరాబాద్,మార్చి26( వెలుతురు):** పార్టీ మారిన ఎమ్మెల్యేలు వాపస్ పోతారనీ డౌట్ వచ్చిందేమో.. అందుకే ఉప ఎన్నికలు రావని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడాడని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేసిన అనంతరం 2 లో..

## టూరిజం అభివృద్ధి ఎప్పటికీ అవసరమే

- ఆనాడు చెప్పిన మాటలను అపార్థం చేసుకున్నారు
- రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలి
- కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు సూచన

**అమరావతి,మార్చి26( వెలుతురు):** టూరిజం అభివృద్ధి గురించి తాను ఆనాడు చెబితే ఎద్దేవా చేశారని, కానీ ఇప్పుడు అంతా గుర్తుకు చేసుకుని, తనవాదనకు బలం చేకూర్చారని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. తాను చెప్పిన మాటలను 30 ఏళ్ల తర్వాత తెలంగాణ అసెంబ్లీలో గుర్తు చెయ్యడం సంతోషం అన్నారు. గతంలో ఏ ఇజం లేదు టూరిజం ఒక్కటే అని తాను మాట్లాడితే తీవ్ర విమర్శలు చేశారన్నారు.. కలెక్టర్ల 2 లో..




## పశ్చిమ గోదావరి జిల్లా అభివృద్ధికి చర్యలు

- మొల్తూరు, పెరుగొండ సమస్యలపై దృష్టి
- డిప్యూటి సిఎం ఆదేశాలతో 28న గ్రామసభలు

**అమరావతి,మార్చి26( వెలుతురు):** గ్రామీణిభివృద్ధి శాఖను ప్రత్యేక స్వీకరించి, అభివృద్ధిపై దృష్టి సారించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. పశ్చిమ గోదావరి జిల్లాపై ఇప్పుడు ఫోకస్ పెట్టారు. చిన్నతనంలో పవన్ పెరిగిన ప్రాంతాలైన మొగల్తూరు, పెనుగొండ గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇప్పటికే తన పేషీ అధికారులకు ఆదేశాలిచ్చారు. దీంతో, మొగల్తూరు, పెనుగొండ గ్రామాల అభివృద్ధికి కోసం ఈ నెల 28న గ్రామ అభివృద్ధి సభలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 28వ తేదీ ఉదయం మొగల్తూరు, సాయంత్రం పెనుగొండల్లో గ్రామలో డిప్యూటీ సీఎం 2 లో..



(మొదటి పేజీ తరువాయి..)

## లోక్‌సభలో ప్రతిపక్ష గొంతు నొక్కే కుట్ర

ఎన్నిసార్లు అభ్యర్థించినా స్పీకర్ తనకు మాట్లాడే అవకాశం ఇవ్వడంలేదని రాహుల్ ఆరోపించారు. రాహుల్ గాంధీ బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. 'సభలో ఏం జరుగుతుందో నాకు తెలియదు. నాకు మాట్లాడే అవకాశం ఇవ్వమని స్పీకర్‌ని ఎన్నిసార్లు అభ్యర్థించినా.. నాకు మాట్లాడేందుకు మైక్ ఇవ్వడం లేదు. సభను నడిపే పద్ధతి ఇది కాదు. ఎలాంటి ఆధారాలు లేకుండా స్పీకర్ నా గురించి అసత్యాలు మాట్లాడుతున్నారు. సభను పదేపదే వాయిదా వేస్తున్నారు. ఇదంతా ఎందుకు? నేను మాట్లాడేందుకు లేచి నిలబడడానికి ప్రయత్నించినప్పుడల్లా ఆయన లేచి వెళ్లిపోతున్నారు. సభలో మాట్లాడేందుకు ప్రతిపక్షసభ్యులకు మైక్ ఇవ్వాలి కదా. ఇవ్వడం లేదు. మేం ఏం చెప్పాలో అది చెప్పనివ్వడం లేదు. నేను ఏం చేయలేదు. నిశ్శబ్దంగా కూర్చున్నాను. ఒక్కమాట మాట్లాడలేదు. 7-8 రోజులుగా నాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. ప్రధాని కుంభమేళా గురించి మాట్లాడారు. ఆ సమయంలో నేను నిరుద్యోగం గురించి మోడీని ప్రశ్నించాలని అనుకున్నాను. కానీ స్పీకర్ నాకు ఆ అనుమతి ఇవ్వలేదు. స్పీకర్ విధానం ఏంటో నాకు తెలియదు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధం అని రాహుల్ ధ్వజమెత్తారు. లోక్‌సభలో తాను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేస్తున్న స్పీకర్ ఓం బిర్లా తనకు మైక్ ఇవ్వడం లేదని రాహుల్ గాంధీ స్పీకర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు మైక్ ఇవ్వమంటే స్పీకర్ పారిపోతున్నారని అన్నారు. ఇది సభ నడిపే పద్ధతి కాదని, ఎలాంటి ఆధారాలు లేకుండా స్పీకర్ తనపై అసత్యాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 'మేము ఏం చెప్పాలి అని అనుకుంటున్నామో అది చెప్పాలి కదా.. అందుకు మైక్ ఇవ్వాలి. కానీ ఇవ్వడం లేదు. లోక్‌సభలో ప్రతిపక్షానికి అవకాశం ఇవ్వకుండా కుట్ర జరుగుతోందని.. ప్రధాని కుంభమేళ గురించి మాట్లాడిన రోజు తాను నిరుద్యోగం గురించి మాట్లాడుదాం అనుకుంటే.. అవకాశం ఇవ్వలేదని తెలిపారు. ఈ స్పీకర్ విధానం అర్థం కావడం లేదని.. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ధ్వజమెత్తారు.

### సిస్కో సంస్థ తో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఓప్పోదాం

నైపుణ్య శిక్షణ అందించడంలో తెలంగాణలోని ప్రతిష్టాత్మక యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ (YISU) తో కలిసి పనిచేయనుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సమక్షంలో ఈ మేరకు స్కిల్స్ యూనివర్సిటీకి, సిస్కో సంస్థకు మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది.అసెంబ్లీ కమిటీ హాలులో ముఖ్యమంత్రి తో పాటు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులు, సిస్కో సీనియర్ వైస్ ప్రసిడెంట్ డాక్టర్ గయ్ డీడ్రిక్ , సిస్కో సంస్థ ఇతర ప్రతినిధులతో కీలక సమావేశం జరిగింది.నైపుణ్య శిక్షణ అందించే విషయంలో ఈ సందర్భంగా సిస్కోకు స్కిల్స్ యూనివర్సిటీకి, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (TASK) కు మధ్య వేర్వేరు ఒప్పందాలు కుదిరాయి. ఈ సమావేశంలో స్కిల్స్ యూనివర్సిటీ వైఎస్ ఛాన్సలర్ వీఎల్వీఎస్ఎస్ సుబ్బారావు , టాస్క్ సీఈఓ శ్రీకాంత్ సిన్హా తదితరులు పాల్గొన్నారు.

### ఎంఎంటీఎస్ సంఘటన నిందితుడి ని అరెస్టు చేశాం

విషయంలో పకట్బందీగా వ్యవహరించామని స్పష్టం చేశారు మీరు ప్రజా ఉద్యమాలను అణిచివేస్తూ తెలంగాణ ధర్నా చౌక్ ను ఎత్తివేస్తూ నిర్బంధాలు , నియంతృత్వం చేశారనీ మంత్రి ప్రభాకర్ అన్నారు,ప్రజలతో ఫ్రెండ్లీ పోలీస్.. నేరస్తుల పై ఉక్కుపాదం మోపుతామనీ చెప్పారు ఎంఎంటీఎస్ రైలు జరిగిన ఘటనలో నిందితుడిని అరెస్టు చేశామనీ చెప్పారు ,పోలీసులకు మనోధైర్యాన్ని కల్పించే ప్రయత్నం చేయాలి. తెలంగాణ పోలీసులకు అభినందనలు చెప్పాలి..వారు ఎన్నో అవార్డులు తీసుకున్నారనీ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.శాంతి భద్రతలు కాపాడే ప్రయత్నంలో వారిని రాజకీయాల్లోకి లాగవద్దు. పోలీసులను ఉపయోగించుకుని ప్రభుత్వాన్ని నడిపితే మీలాగా ప్రతిపక్షంలో ఉండాల్సి వస్తుందనీ మంత్రి హెచ్చరించారు,గతంలో పలు జిల్లాల్లో సెక్షన్ 30 పెట్టీ నిర్బంధాలు చేశారనీ ఆయన ఆరోపించారు , 2014-23 మధ్య జరిగిన బదిలీలు. 2023 నుండి ఇప్పటి వరకు జరిగిన బదిలీలు సభ ముందుంచు తామన్నారు,ఎవరు ఎక్కడెక్కడ ఎంత కాలం పనిచేశారు సభ ద్వారా చూపుతమని ఆయన పేర్కొన్నారు పోలీసుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరిస్తున్నారనీ మంత్రి ఆరోపించారు ,మీరు నిర్బంధం ,నియంతృత్వం తో నడిపారనీ ఆయన మండిపడ్డారు ఫ్రెండ్లీ పోలీస్ ఉంటూనే నేరస్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నాం పోలీసుల సంక్షేమం పైమాట్లాడండి .మేము సమాధానాలు చెప్తమనీ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు,

### అసెంబ్లీలో ప్రతిపక్షం గొంతు నొక్కుస్తున్నారు

హరీశ్‌రావు మీడియాతో చిట్ చాట్ చేశారు. సుప్రీంకోర్టులో పెండింగులో ఉన్న పార్టీ ఫిరాయింపుల విషయమై నిబంధనలకు విరుద్ధంగా సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడారు. ముఖ్యమంత్రి సభలో మాట్లాడింది పూర్తిగా అసెంబ్లీ పార్లమెంట్ వ్యవస్థకు విరుద్ధం. కోర్టులో పెండింగులో ఉన్న విషయాలను చట్టసభల్లో మాట్లాడకూడదని పార్లమెంటరీ ప్రొసీజర్ బుక్‌లో స్పష్టంగా ఉంది. కోర్టు పరిధిని అధిగమించి ముఖ్యమంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టులో కేసు పెండింగులో ఉన్నా కూడా ముఖ్యమంత్రి అసెంబ్లీలో ఈ విషయంపై జడ్జిమెంట్ ఇచ్చాడు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు డిస్ క్వాలిఫై కారు, ఉప ఎన్నికలు రానే రావు అని జడ్జిమెంట్ ఇచ్చారు. ముఖ్యమంత్రి తన పరిధిని దాటి సుప్రీంకోర్టులో ఉన్న విషయం మీద మాట్లాడడం అసెంబ్లీ ప్రివిలేజ్ కిందకే వస్తుంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు. అందుకే తాము సభలో అభ్యంతరం చెప్పామని, నిరసనగా వాకౌట్ చేశామని అన్నారు. పాయింట్ ఆఫ్ ఆర్డర్ కింద నేను చెప్పే ప్రయత్నం చేస్తే మధ్యలో నా మైక్ కట్ చేశారు. ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా సభ నుంచి వాకౌట్ చేశాం. సలహాలు ఇవ్వాలంటే ఇవ్వచ్చని ముఖ్యమంత్రి చెప్పారు, కానీ సలహాలు ఇవ్వడానికి మైక్ ఇవ్వాలని కోరితే ఇవ్వలేదు. ప్రతిపక్షం గొంతు నొక్క ప్రయత్నం చేస్తున్నారు. తక్కువ సభ్యులు ఉన్నవారికి మైక్ ఇస్తున్నారు, మాకు ఇవ్వడం లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం బెట్టింగ్ యాప్స్ బ్యాన్ చేస్తూ వచ్చింది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల పాలనలో బెట్టింగ్ యాప్స్‌ని కంట్రోల్ చేయడంలో విఫలమైందన్నారు. రాష్ట్రంలో ప్రతి మూడు గంటలకు ఒక అత్యాచారం, ఆరు గంటలకు ఒక హత్య జరగుతున్నది. లా అండ్ ఆర్డర్ మెయిన్టైన్ చేయడంలో ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఫెయిలయ్యారు. ఒకరోజే హైదరాబాద్‌లో రెండు అత్యాచార ఘటనలు, రెండు హత్యలు జరిగాయి. హైదరాబాద్‌లో 50 శాతం సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. పెట్టిన సీసీ కెమెరాలును మెయింటైన్ చేయడంలో ఫెయిల్ అయ్యారు. పోలీసులకు ఆత్యాధునిక వాహనాలు మేం కొనిస్తే మీరు డీజిల్ పోయించే పరిస్థితిలో కూడా లేరు. పోలీస్ చరిత్రలో పోలీసు కుటుంబాలను పోలీసుల చేత అరెస్టు చేయించిన ఘనుడు సీఎం రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు విమర్శించారు. అమనగల్‌లో ముఖ్యమంత్రి భూముల కోసం నాలుగు లైన్ల రోడ్లు రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్ ఉండగా మరో రోడ్డు ఎందుకని ప్రశ్నించారు. రూ. 5000 కోట్లు- ఖర్చుపెట్టి 10 లైన్ల రోడ్డు ఎందుకు వేస్తున్నావ్. ఉద్యోగులకు పెన్షనర్లకు ఇవ్వడానికి డబ్బులు లేవని చెబుతూనే రూ. 5000 కోట్లతో అత్తగారి ఊరికి రోడ్లు వేస్తారా? అని ప్రశ్నించారు. జానారెడ్డి గారిని ఆదర్శంగా తీసుకోండి అన్నారు సీఎం. ఎమ్మెల్యేల నియోజకవర్గ అభివృద్ధి కోసం ఏసీడీపీ నిధులు ఇవ్వాలని కోరితే వెంటనే కేసీఆర్ వచ్చారు. మీరు కూడా ప్రతిపక్ష ఎమ్మెల్యేల నియోజకవర్గం అభివృద్ధి కోసం ఏసీడీపీ నిధులు ఇవ్వండని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు భూములమ్మితే బొంద పెట్టడానికి కూడా స్థలం మిగలదు అని చెప్పి.. ఈరోజు అసెంబ్లీ సాక్షిగా భూముల అమ్మకాన్ని సమర్థిస్తున్నారు. గచ్చిబౌలిలోని 400 ఎకరాలను బీఆర్ఎస్ ప్రభుత్వం కోట్లాడి కాపాడింది.. మీరు అధికారంలోకి వచ్చాక కోర్టు తీర్పు వచ్చిందని, వాటిని కాపాడకుండా అమ్మితే ఎలా అన్నారు.

## పంబన్ బ్రిడ్జికి త్వరలో మోడీ ప్రారంభోత్సవం

**చెన్నై,మార్చి 26( వెలుతురు):**

తమిళనాడులోని సముద్ర తీరంలో ఉన్న చారిత్రక పంబన్ బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకోవడంతో ఆ స్థానంలో అదే పేరుతో కొత్త పంబన్ బ్రిడ్జిని నిర్మించారు. ఆధునిక ఇంజనీరింగ్‌తో ప్రజలను, ప్రదేశాలను అనుసంధానిస్తూ వర్టికల్ లిఫ్ట్ విధానంలో భారత్‌తో నిర్మించి తొలి రైల్వే బ్రిడ్జి ఇదే కావడం విశేషం. వేగం, భద్రత, ఆవిష్కరణల కోసం రూపొందించిన బ్రిడ్జి ఇందంటూ రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఇటీవల ఆ ఫోటోలను విడుదల చేశారు. దేశంలోని ప్రధాన భూభాగాన్ని తమిళనాడులోని రామేశ్వరం ద్వీపానికి ఈ బ్రిడ్జి కలుపుతుందని ఆయన తెలిపారు. ఈ వంతన మధ్యలో భారీ ఓడలు వచ్చినప్పుడు తెరుచుకునేలా ప్రత్యేక గేట్లు కూడా ఏర్పాటు చేశారు. కాగా, కొత్త పంబన్ బ్రిడ్జి ప్రారంభం కాగానే పాత వంతెనపై రాకపోకలు నిలిచిపోనున్నాయి. ఈ ప్రాజెక్టుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2019 నవంబర్‌లో శంకుస్థాపన చేశారు. 2020 ఫిబ్రవరిలో నిర్మాణం ప్రారంభమైంది. కోవిడ్ కారణంగా జాప్యం చోటచేసుని ఏప్రిల్‌లో ప్రారంభానికి ముస్తాబవుతోంది.

# బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల నిషేధానికి సిట్

ఈ క్రమంలో జూదాల పట్ల కఠినంగా ఉండాలని అనుకుంటున్నామని అన్నారు. ఆన్ లైన్ బెట్టింగ్ పట్ల రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. విమర్శల జోలికి పోను.. ఆన్‌లైన్ రమ్మి.. బెట్టింగులపై కఠినంగా ఉంటామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. వచ్చే సమావేశాల్లో ఆ÷-లనైన్ బెట్టింగులుపై చట్ట సవరణ చేస్తామన్నారు. గుట్కా నిషేధిత పదార్థాలు మార్కెట్లోకి వచ్చాయి. వీటిపై కూడా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఇప్పటికే బెట్టింగ్ యాప్స్ ప్రచారం చేసే వారిని పిలిచి విచారిస్తున్నాము. దానితో పరిష్కారం కాదు. బెట్టింగ్ యాప్స్ నిర్వహిస్తున్న వారు.. బాధ్యులను కూడా విచారించాలన్నారు. దీనికోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీ-ం వేస్తున్నాం. ప్రకటనలు చేసినా.. నిర్వహణలో భాగస్వామ్యం ఉన్న.. కఠినంగా వ్యవహారం ఉంటుందని సభలో సిఎం రేవంత్ ప్రకటించారు. నేరాలు చెప్పి జరగవు. నేరాల పట్ల అప్రమత్తంగా ఉంటుంది ప్రభుత్వం. న్యాయవాదుల హత్య.. వెటర్నరీ డాక్టర్ హత్యలు గతంలో చూశాం. నడి బజారులో న్యాయవాదులను చంపిన వారిపై సీబీఐ విచారణకి ప్రభుత్వం సిద్ధంగా ఉందని సుప్రీం కోర్టుకు చెప్పినట్లు వెల్లడించారు. ఆరేళ్ల అమ్మాయిని సైదాబాద్ లో చంపితే అనాడు సర్కార్ పట్టించుకోలేదు. జూబ్లీహిల్స్ లో మైనర్ బాలిక రేప్ కేసు.. దాంట్లో బీఆర్ఎస్ నాయకుడు ముద్దాయి. మాజీమంత్రి కొడుకుపై ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి ఘటనల్లోని బాధితుల పట్ల సానుభూతితో ఉండాలి. కానీ ప్రతిపక్షం.. ప్రభుత్వమే చేయిస్తుంది అన్నట్టు మాట్లాడు తున్నారు అని సీఎం రేవంత్ మండిపడ్డారు. ఇకపోతే ధరల నియంత్రణలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా ఉంది. 85 శాతం సొంత పన్నుల వసూళ్లతో రాష్ట్రం అగ్రస్థానంలో ఉంది. కడుపునిండా విషం పెట్టుకొని ఎందుకు మాట్లాడుతారని ఘాటుగా స్పందించారు. గతంలో జానారెడ్డి.. విపక్ష నేతగా ప్రభుత్వానికి సహకరించారు. జానారెడ్డి నెలకొల్పిన సంప్రదాయాన్ని ఎందుకని కొనసాగించరని అన్నారు. ఎన్నికలు ఎప్పుడో 2029లో వస్తాయి.. మీరు కోరుకున్నంతమాత్రాన ఇప్పుడే రావు. భారాస ముఖ్యనేతలు ఇద్దరు పోటీపడి మరీ దుష్ప్రచారం చేస్తున్నారు. ఆ ఇద్దరి పోటీతో మాకు తలనొప్పి వస్తోంది. నేను పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యేలకు అందుబాటులో ఉంటాను. గజ్వేల్ ఎమ్మెల్యే నా దగ్గరకు వచ్చినా మనస్ఫూర్తిగా సహకరిస్తాను. పద్మారావు వచ్చారు.. కొన్ని నియోజకవర్గ పనులు అడిగారు. అక్కడికక్కడే ఇచ్చేశా. విపక్ష ఎమ్మెల్యేలు వచ్చినా పనులు చేసి పెడుతున్నాను అని సీఎం పేర్కొన్నారు.మాకు తరతమ భేదాలు లేవని, పార్టీలకు అతీతంగా అభివృద్ధికి సహకరిస్తామని అన్నారు.

# ప్రకటనల పేరిట బీఆర్ఎస్ ప్రభుత్వం దోపిడీ

ఇక టీవీ ప్రకటనల విషయానికి వస్తే టీ ఛానల్ కు సెకనుకు రూ.3000 గా రేటు నిర్ణయించారని అదే ఈటీవీకి రూ.2500 ఎన్‌టీవీకి రూ.3000 రూపాయలుగా ఉందని తెలిపారు.

ఈ రేట్లను గమనిస్తే ప్రజల సొమ్మును బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలా దుర్వినియోగం చేసిందో సుస్పష్టమవుతుందన్నారు. ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమేనని , ఈ అంశాలపై ఎక్కడైనా చర్చకు తాను సిద్ధమని మంత్రి పొంగులేటి ప్రకటించారు.

ఏప్రిల్ నెలలో భూ భారతి

రాష్ట్రంలో గత పది సంవత్సరాల నుంచి ముఖ్యంగా ధరణి పోర్టల్ ఆర్వోఆర్ చట్టం 2020 ద్వారా తెలంగాణ ప్రజలు పడుతున్న కష్టాలు, బాధల నుంచి శాశ్వత విముక్తి కల్పించేలా దేశానికి రోల్ మోడల్‌గా ఉండేలా భూ భారతి చట్టాన్ని అతి త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నాం అని చెప్పడానికి గర్వ పడుతున్నాం. రైతులకు కొత్త సమస్యలను తెచ్చిపెట్టిన ధరణిని అధికారంలోకి వస్తే బంగాళాఖాతంలో కలుపుతామని ఆనాడు మా నాయకులు రాహుల్ గాంధీ గారు, పిసీసీ అధ్యక్షుని హొదాలో రేవంత్‌రెడ్డిగారు, సిఎల్‌పీ నాయకునిగా భట్టి విక్రమార్క గారు ఎన్నికల్లో హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకొని మరికొన్ని రోజుల్లో ధరణిని బంగాళాఖాతంలో వేసి, ప్రజలందరికీ ఆమోదయోగ్యమైన భూభారతి చట్టాన్ని ఏప్రిల్ నెల నుంచి అమలులోకి తీసుకురాబోతున్నాం. అసెంబ్లీలో ఇచ్చిన మాట ప్రకారం భూభారతి చట్టం అసెంబ్లీ నుంచి గవర్నర్ ఆమోదం పొందిన మూడు నెలల్లోనే విధి విధానాలను రూపొందించి చట్టాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చే తుది అంకానికి చేరింది. సచివాలయంలో కూర్చొని రూల్స్ ఫ్రేమ్ చేయకుండా విస్తృత స్థాయిలో అధికారులు, మేధావులు, అనుభవజ్ఞుల సలహాలు సూచనలు తీసుకొని అందరి అభిప్రాయాలను క్రోడీకరించి పకడ్బందీగా భూ భారతి చట్టాన్ని తయారు చేసినట్టుగానే విధివిధానాలను కూడా రూపొందించాం. ఇందుకోసం కొన్ని జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ శాఖ రిటైర్డ్ అయిన ఉద్యోగులు ఇతర ఉన్నతాధికారులతో రెండు రోజులపాటు వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. "ఎలాంటి విధి విధానాలు తయారు చేయకుండానే 2020 ఆర్వోఆర్ చట్టాన్ని ఆనాటి ప్రభుత్వం అమలులోకి తీసుకురావడంతో ఎదురైన ప్రతికూల పరిస్థితులు దృష్టిలో పెట్టుకుని విధివిధానాలను రూపొందించాం.

కాంగ్రెస్ ప్రజా పాలనలో..

ధరణి సమస్యలను పరిష్కరించేందుకు కేంద్రీకృతమై ఉన్న అధికారాలను వికేంద్రీకరించి, మండల స్థాయిలో తహశీల్దార్‌కు, డివిజన్ స్థాయిలో ఆర్డీఓలకు, జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్లకు సమస్యలను పరిష్కరించే అధికారాన్ని అప్పగించాం.

07-12-2023 నుంచి ఇప్పటివరకు 6 లక్షల దరఖాస్తులు అందగా 5 లక్షల కు పైగా దరఖాస్తులను పరిష్కరించడం జరిగింది.

అధికారంలోకి రాగానే ధరణి బాధ్యతలను ప్రభుత్వ సంస్థలకు అప్పగిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాం. గత ప్రభుత్వం ధరణి పోర్టల్ నిర్వహణను 2020 నవంబర్ నుంచి టెర్రాసిస్ అనే విదేశీ సంస్థకు అప్పగించింది.

గ్రామాలలో రెవెన్యూ సేవలు పునరుద్ధరణకు చర్యలు

గత ప్రభుత్వం అర్ధరాత్రి విఆర్వో, విఆర్ఎ వ్యవస్థను రద్దుచేసి వారిని రోడ్డుపాలు చేసి, గ్రామీణ ప్రాంతాలలో సామాన్యులకు రెవెన్యూ సేవలను దూరం చేసింది. గ్రామీణ ప్రాంతాలలో రెవెన్యూ వ్యవస్థను పటిష్టపరచడానికి గ్రామాలలో రెవెన్యూ సేవలు పునరుద్ధరణకు చర్యలు చేపట్టింది. రాష్ట్రంలో 10,954 రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ వ్యవహారాలను పర్యవేక్షించేందుకు గ్రామ పాలన అధికారులను నియమించడానికి కార్యాచరణను రూపొందించాం. ఇప్పటికే ఈ పోస్టుల మంజూరు చేశాం. విఆర్వో, విఆర్ఎ వ్యవస్థలో ఇంటర్మీడియట్ ఆపైన చదివిన సుమారు 6000 మంది విఆర్ఓ/విఏఓ వ్యవస్థలోకి రావడానికి ఆప్షన్ ఇవ్వడం జరిగింది. వీరికి ఒక టెస్ట్ నిర్వహించి ఎంపిక చేయబోతున్నాం.

పూర్తి స్థాయి సిబ్బంది:

గత ప్రభుత్వం 31 మండలాలు రెండు రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేస్తూ జి.ఓ. ఇచ్చి చేతులు దులుపుకుంది. కానీ మా ప్రభుత్వం పూర్తి స్థాయిలో సిబ్బందిని కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది.

ఫోరెన్సిక్ ఆడిట్:

ఈ శాసనసభలో చెప్పిన విధంగా గత ప్రభుత్వంలో జరిగిన భూలావాదేవీలపై ఫోరెన్సిక్ ఆడిట్ ను విధివిధానాలతో ప్రజల ముందుకు రానుంది.

పేదవాడి సొంతింటి కల ఇందిరమ్మ పథకం

పేదవాడికి సొంత ఇల్లు ఒక కల... అది నెరవేరితే పేదవాడి ఇంట పండుగే

రాష్ట్రంలో ఉన్న పేద, నీరు పేదలందరికీ సొంత ఇల్లు ఉండాలన్న లక్ష్యంతో మా ప్రభుత్వం ఒక వినూత్నమైన ఆలోచన చేసింది.... అది ఇందిరమ్మ ఇల్లు. నిరుపేదలకు నిలువ నీడను కల్పించడం ప్రభుత్వాల తక్షణ కర్తవ్యం. కానీ తొమ్మిదిన్నర సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని ఏలిన గత పాలకులు ఈ కర్తవ్యాన్ని విస్మరించారు. రాష్ట్రంలో అవసరమైన వారందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇస్తామని గత ప్రభుత్వం చేసిన వాగ్దానాన్ని గాలికి వదిలేసింది. కానీ మా ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలం తో పాటు, స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల సహాయం అందిస్తుంది. ఈ ఏడాది 4,50,000 ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని ఈ ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

44 రోజుల్లో సర్వే

06.12.2024 నుండి 18.01.2025 వరకు 44 రోజుల్లో 16,644 మంది సర్వేయర్లు సర్వే నిర్వహించారు. జనవరి 21 నుంచి 24వ తేది వరకు గ్రామసభలు నిర్వహించాం. GHMCలో కూడా, సర్వే పూర్తయింది కానీ వార్డు సభలు జరగాల్సి ఉంది.

పైలట్ కింద 70,122 ఇండ్లు మంజూరు

పైలట్ ప్రాజెక్టు కింద రాష్ట్రవ్యాప్తంగా 562 గ్రామాల్లో 70,122 ఇండ్లను 2025 జనవరి 26న ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేయడం జరిగింది. ఇప్పటివరకు 6,131 ఇళ్లు గ్రౌండింగ్ అయ్యాయి. మిగిలిన ఇళ్ల గ్రౌండింగ్ పనులు చురుకుగా సాగుతున్నాయి.

నాలుగు దశల్లో ఇందిరమ్మ ఇండ్లకు చెల్లింపులు జరుపుతాం

లక్ష రూపాయల రీ-పేమెంట్ లోన్

ఇంటి నిర్మాణానికి ముందుగా లక్ష రూపాయలు సమకూర్చుకోలేని నిరుపేద ఆడబిడ్డల కోసం స్వయం సహాయక గ్రూపుల(ఎస్‌హెచ్‌జి) ద్వారా లక్ష రూపాయల రీ-పేమెంట్ లోన్ ఇప్పించడం జరుగుతుంది.

ఇప్పటికే నా నియోజకవర్గమైన పాలేరు లో ఈ ప్రక్రియను ప్రారంభించడం జరిగింది.

గత ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర కనీసం మౌలిక సదుపాయాలను విస్మరించింది. నీళ్ళు ఉంటే కరెంట్ లేదు, కరెంట్ ఉంటే డ్రైనేజ్ లేదు. ఇలా అన్నీ సమస్యలే.

మా ప్రభుత్వం రూ.196 కోట్ల రూపాయలతో ఆ కాలనీలలో మౌలిక సదుపాయాలను కల్పించడానికి చర్యలు చేపట్టింది.

లైసెన్స్ సర్వేయర్ల నియామకం:

వీటితో పాటు ప్రతి మండలం, పట్టణంలో భూ విస్తరణ, భూ లావాదేవీలను బట్టి రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5500 నుంచి 6000 లైసెన్స్ సర్వేయర్లను అందుబాటులో ఉంచబోతున్నాం.

స్టాంప్స్ & రిజిస్ట్రేషన్

సర్వేయర్ల కోసం విఆర్ఓ/విఏఓల నుంచి స్వచ్ఛంధంగా దరఖాస్తు చేసుకున్న దాదాపు 300 మందికి టెస్టు నిర్వహించి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. సబ్ - రిజిస్ట్రార్ కార్యాలయాల ఆధునీకరణ: రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు సమర్థవంతంగా సులువుగా, పారదర్శకంగా, అవినీతిరహితంగా మరింత మెరుగైన సేవలను అందించడానికి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను ఆధునీకరిస్తున్నాం.

స్లాట్ బుకింగ్ విధానం: మొదటి దశలో పైలట్ ప్రాజెక్టు కింద సుమారు 17 సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకురాబోతున్నాం. ప్రస్తుతం రిజిస్ట్రేషన్ కోసం 45 నిమిషాల నుంచి గంటకు పైగా సమయం పడుతుంది. ఎవరూ ఎదురు చూడవలసిన పరిస్థితి లేకుండా ప్రజల అమూల్యమైన సమయం వృధా కాకుండా ఈ స్లాట్ బుకింగ్ విధానంలో 15 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగుస్తుంది.

ఎల్ఆర్ఎస్ (LRS)

గత ప్రభుత్వం అనేక నిబంధనలతో సెమీద-అర్బన్, అర్బన్ ప్రాంతాల్లో ఎల్ఆర్ఎస్ పేరుతో ఒక జీ.ఓ ని తీసుకొచ్చింది. కానీ ఇది అమలు చేయలేదు. గత మూడు నాలుగు సంవత్సరాల నుంచి ప్రజలు ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ప్లాట్ ల గురించి సుమారు 25 లక్షలు, లే-అవుట్ల గురించి 13 వేల దరఖాస్తులు వచ్చాయి. వీరందరికీ భరోసా కల్పించే విధంగా ఎల్ఆర్ఎస్ సమస్యకు విముక్తి కల్పించే విధంగా మన ఇందిరమ్మ ప్రభుత్వం అద్భుత నిర్ణయం తీసుకుంది.

# పశ్చిమ గోదావరి జిల్లా అభివృద్ధకి చర్యలు

పవన్ కల్యాణ్ పేషి అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించనున్న అభివృద్ధి సభల్లో గ్రామస్తులు, అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహిస్తారు. ఆయా గ్రామాలకు కావల్సిన అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పనపై చర్చించి వాటిపై దృష్టిపెడతారు. అదే సమయంలో అయా గ్రామాల్లో ఉన్న వివిధ సమస్యలపై ప్రజలు ఇచ్చే అర్జీలను సైతం అధికారులు స్వీకరించి వాటి పరిష్కారంపై దృష్టిపెడతారు. తమ గ్రామాలకు సంబంధించి పవన్ కల్యాణ్ ప్రత్యేక దృష్టి పెట్టారని.. అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులకు చెప్పుకునే అవకాశం రావడంతో పెనుగొండ, మొగల్తూరు గ్రామానికి చెందిన ప్రజలు వివిధ సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చేందుకు సిద్ధమవుతున్నారు. డ్రైనేజీ వ్యవస్థ, ఫైర్ ఇంజన్లు, ఇతర మౌలిక వసతుల కల్పన అంశాలపై అధికారులకు విన్నవించేందుకు సిద్ధమవుతున్నారు. ఇదే సమయంలో పెనుగొండ గ్రామానికి సంబంధించి ఉన్న సమస్యలు అన్నింటిని అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరు సభకి హాజరుకావాలని ఇప్పటికే జనసేన నాయకులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు.. మరోవైపు మొగల్తూరు గ్రామంలో ఎప్పటి నుంచో ఇబ్బందికరంగా ఉన్న డ్రైనేజీ, రహదారుల విస్తరణ వంటి అంశాలతో పాటు- పర్యాటకంగా ప్రాంతంలో అభివృద్ధి చేయడానికి ఉన్న అవకాశాలపై అధికారులకు విన్నవించేందుకు సిద్ధమవుతున్నారు. వర్షాకాలంలో మురుగునీరు నేరుగా పంట కాలవల్లోకి చేరుతున్న పరిస్థితిపై అక్కడే రైతులకు జరుగుతున్న నష్టాన్ని వివరించేందుకు రైతుల సైతం సిద్ధమవుతున్నారు. ఇంతకాలం సమస్యలు అపరిష్కృతంగా ఉండడానికి కారణాలు ఏంటి, భవిష్యత్తులో ఆయా గ్రామాల్లో చేయబోయే అభివృద్ధి పనులు ఏంటనే అంశాలను మరింత లోతుగా ఆరా తీస్తున్నారు.

## సిఎం రేవంత్‌ను కలిసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే

***కూకట్‌పల్లి సమస్యలపై ప్రస్తావన ..నిధుల విడుదలకు వినతి***

**హైదరాబాద్,మార్చి26( వెలుతురు):**

కూకట్ పల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్టారావు సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని పలు సమస్యల పరిష్కారానికి వెంటనే నిధులు మంజూరు చేయాలని అసెంబ్లీల ఛాంబర్లో సీఎం రేవంత్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. నూతన రోడ్ల నిర్మాణం, మురుగునీటి వ్యవస్థ, తాగునీటి నూతన పైప్ లైన్ ల నిర్మాణం, పార్కులు, శ్మశాన వాటికల నిర్మాణం పనులకు) సుమారుగా రూ. 25-30 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయాలని కోరారు.ఐఅదే విధంగా కూకట్‌పల్లి మండలం పరిధిలోని హైదర్‌నగర్ గ్రామం సర్వే నెంబర్ 145,163 లలో నిర్మాణ అనుమతులను నిలిపివేసి స్థానికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, దశాబ్దాల కాలంగా ఏ పార్టీ అధికారంలో ఉన్నా గానీ ప్రభుత్వపరమైన అన్ని అనుమతులను జారీ చేశార చెప్పారు. ఇటీ-వల కాలంలో అకస్మాత్తుగా నిర్మాణ అనుమతులను నిలిపివేశారని సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. అదే విధంగా జేఎన్టీయూ వెనుక ఉన్న సాయినగర్ కాలనీ వాసుల ఇళ్ల స్థలాల రెగ్యులరైజేషన్ విషయంలో ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. 2014 కు ముందు ప్రభుత్వం నిర్ణయించిన ధరల మేరకు డబ్బులు చెల్లించేందుకు కాలనీ వాసులు సిద్ధంగా ఉన్నారని వారికి న్యాయం చేయాలని కోరారు. అన్ని విషయాలను వివరంగా తెలుసుకున్న సీఎం రేవంత్ వినతి పత్రాలను సంబంధిత అధికారులకు పంపిస్తానని త్వరలోనే పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు.

## టూరిజం అభివృద్ధి ఎప్పటికీ అవసరమే

సమావేశంలో ఈ అంశాన్నే ప్రస్తావించారు సీఎం.. టూరిజంపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు..తెలంగాణ అసెంబ్లీలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన వ్యాఖ్యలపై ఏపీ కలెక్టర్ల సదస్సులో రెండో రోజు చర్చ జరిగింది.. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో టూరిజంపై చేసిన వ్యాఖ్యలను తెలంగాణ సభలో సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రస్తావించారు.. ఇప్పుడు సమాజంలో ఏ ఇజం లేదు.. ఉన్నదంతా టూరిజమే అని నాడు చంద్రబాబు అనేవారు అంటూ చెప్పుకొచ్చారు కూనంనేని.. చంద్రబాబు నాడు ఇజంపై చెప్పిన మాటే నిజం అంటూ తెలంగాణ సభలో అభిప్రాయపడ్డారు ఎమ్మెల్యే కూనంనేని.. అయితే, పత్రికలో వచ్చిన ఆ వార్తను కలెక్టర్ల సదస్సుల్లో టూరిజం అంశంపై మాట్లాడుతూ ప్రస్తావించారు సీఎం చంద్రబాబు.. ఏ ఇజం లేదు అని నేను నాడు అంటే కమ్యూనిస్టులు నాపై విరుచుకుపడ్డారు.. నాపై విమర్శలు చేశారు.. ఇప్పుడు తెలంగాణలో శాసన సభ్యుడు మాట్లాడతూ ఖర్చు లేని ఇజం టూరిజమే అంటూ నేడు స్టేట్‌మెంట్ ఇచ్చారు అని గుర్తుచేశారు.. తాను చెప్పిన మాటలను, తన ఆలోచనలను అర్థం చేసుకోవడానికి 30 ఏళ్లు పట్టింది అంటూ నవ్వుతూ వ్యాఖ్యానించారు.. అయితే, ఇప్పుడు అంత సమయం లేదని.. త్వరగా ప్రాజెక్టులు తెచ్చి.. ప్రజల జీవితాల్లో మార్పులు తేవాలని సీఎం చంద్రబాబు న్నారు.. రాష్ట్రంలో ఇటు రాయలసీమ నుంచి అటు- ఉత్తరాంధ్ర వరకు టూరిజం అభివృద్ధికి అనేక అవకాశాలు ఉన్నాయన్న చంద్రబాబు.. కలెక్టర్లు జిల్లాల వారీగా టూరిజం అభివృద్ధి ప్రాజెక్టులపై శ్రద్ధ పెట్టాలని సూచించారు.. తద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని.. ఎకనమీ పెరిగి.. ప్రభుత్వ ఆదాయం పెరుగుతుందన్నారు.. ఎక్కువ ఖర్చు లేకుండా ఉపాధి కల్పించే రంగం టూరిజం అని వ్యాఖ్యానించారు.. ప్రతి జిల్లాలో కొన్ని ప్రత్యేకతలు ఉన్నాయని వాటికి అనుగుణంగా పనిచేస్తే టూరిజం పెద్ద ఉపాధి మార్గం అవుతుందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు..

# ప్రభుత్వం పాఠశాలలపై లెక్కలు తేల్చండి

- అసెంబ్లీలో బీజేఎల్పి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

(రాపర్తి భాస్కర్ గౌడ్)



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 26:** రాష్ట్రంలో 2014 లో పాఠశాలలు ఎన్ని ఇప్పుడున్న పాఠశాలలు ఎన్ని.ప్రభుత్వం వెరిఫై చేస్తే ఎన్ని పాఠశాలలు మూతపడ్డాయో అర్థం అవుతుందనీ బీజేపీ ఎమ్మెల్యే, బీజే ఎల్ పీ నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు,ఆయన శాసన సభలో విద్యా శాఖ పై మాట్లాడుతూ గతంలో ఉన్న 6% ఉన్న బడ్జెట్ ను 15 శాతానికి పెంచుతామని విద్యావ్యవస్థపై ప్రత్యేక శ్రద్ధ చూపుతామని ఇలా కేవలం 23,108/- కోట్లు కేటాయించారు. 15% నిధులు అంటే దాదాపు 40 వేల కోట్లు పైనే కేటాయించాలన్నారు. ఫీ రెగ్యులేటరీ కమిటీని ఎందుకు వేయలేక పోతున్నారు. మేనిఫెస్టో లో పొందుపరిచిన అంశాన్ని పక్కన పెడతున్నారనీ ఆయన విమర్శించారు,ఫీ రీయింబర్స్ మెంట్ పై మంత్రి స్పష్టతనివ్వాలి.బడా కాంట్రాక్టర్ల బిల్లుల కోసం అప్పులు చేసి మరీ బిల్లులు చెల్లిస్తున్నారు. కానీ ఫీ రీయింబర్స్ మెంట్ పై శ్రద్ధ చూపకపోవడానికి కారణమేంటో ప్రభుత్వం చెప్పాలనీ డిమాండ్ చేశారు,ప్రభుత్వ గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్ జరిగి చాల మంది విద్యార్థులు అస్వస్థతకు గురై, కొందరు విద్యార్థులు చనిపోయారు. దీనిపై హైకోర్టు సైతం సీరియస్ అయిందనీ మహేశ్వర్ రెడ్డి గుర్తు చేశారు,ప్రభుత్వ ఉపాధ్యాయులకు సైతం చెల్లించే బెనిఫిట్స్ పై ప్రభుత్వం నోరుమెదపడం లేదు. పీఆర్సీ, లీవ్ సరెండర్స్, అలాగే రిటైర్ అయిన ఉద్యోగులకు చెల్లించే బెనిఫిట్స్ కూడా ప్రభుత్వం చెల్లించడం లేదు. దాదాపు 8000 కోట్ల బకాయిలు ఉన్నాయని చెప్పారు. వాటిని ఎప్పటిలోగా చెల్లిస్తారు సమాధానం చెప్పాలన్నారు ,ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు, ఇన్ఫ్రాస్ట్రక్చర్ లకు ప్రభుత్వం నిధులు కేటాయించక పోవడం బాధాకరం. విద్యావ్యవస్థ పట్ల అనేక హామీలు ఇచ్చి వాటిని దాటవేసే ప్రయత్నం చేస్తున్నారని, దీనిపై మంత్రి సమాధానం చెప్పాలనీ మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు,

# బీజేఎల్ పీ నేత మహేశ్వర్ రెడ్డి ని కలిసిన సేవ్ టీచర్స్ సంఘం నేతలు



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 26:**
ఎస్ ఏ వి టీ సేవ్ టీచర్స్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో బుధ వారం భారతీయ జనతా పార్టీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి నీ ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు ,రంగారెడ్డి జిల్లాలో 317 జీ ఓ నేపంతో జరిగిన అక్రమ ఉపాధ్యాయ పోస్టింగ్స్ రద్దు చేయించాలని భాజపా రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్ ఆధ్వర్యంలో సేవ్ టీచర్స్ సంఘం రాష్ట్ర అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు బత్తుల మధుకర్ రెడ్డి మరియు తలారి సురేష్ కుమార్ ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా జరిగిన ఉపాధ్యాయ పోస్టింగ్స్ అన్నింటిపైన న్యాయ విచారణ జరిపించేటట్లు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని వస్తానని హామీ ఇచ్చారు,రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఉపాధ్యాయ అక్రమ పోస్టింగ్స్ ఉద్యోగ అవకాశాలు కోల్పోయి నష్టపోయిన నిరుద్యోగ యువకులకు న్యాయం జరిగే వరకు మద్దత్తుగా ఉంటానని ఏలేటి మహేశ్వరరెడ్డి వారికి భరోసా కల్పించారు.

# చరిత్ర సృష్టిస్తున్న పోన్నం ప్రభాకర్..

- హుస్నాబాద్ లో యువజన, విద్యార్థి నేతల కృతజ్ఞత ర్యాలీ
- బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ
- హుస్నాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మరియు ఎన్.ఎస్.యు.ఐ ఆధ్వర్యంలో పట్టణంలో బైక్ ర్యాలీ

**హుస్నాబాద్ వెలుతురు మార్చి 26:**



హుస్నాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మరియు ఎన్.ఎస్.యు.ఐ ఆధ్వర్యంలో పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర నాయకులు పొన్నం అనూప్ గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం చైర్మన్ కేడం లింగమూర్తి,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివారెడ్డి,ఎన్.ఎస్.యు. ఐ అధ్యక్షుడు సనత్ రెడ్డి,పట్టణ మాజీ అధ్యక్షుడు అక్కు శ్రీనివాస్ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు వల్లపు రాజు,భూక్య సరోజన,లతో పాటు యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వంశీధర్ రెడ్డి,మ్యాదబోయిన శ్రీకాంత్,జూనోజు శ్రీకాంత్, అఖిల్ గౌడ్,యువజన,ఎన్.ఎస్.యు.ఐ మండల పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు బైక్ ర్యాలీ నిర్వహించి కూడళ్లలో బాణసంచా కాల్చి సీట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శివసేన రెడ్డి మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రాంతానికి శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల జీవో నెంబర్ 18 44 కోట్ల రూపాయల తో రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గారికి కృతజ్ఞతలు తెలిపేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించాము అని ఒక విద్యార్థి ఉద్యమ నాయకుడు ప్రాంతానికి పాలకుడిగా అవుతే పరిపాలన ఎలా ఉంటుంది అనేది సంవత్సరం కాలంలోనే పొన్నం ప్రభాకర్ గారు చేసి చూపించి చరిత్ర సృష్టిస్తున్నారు అని ఈ ప్రాంతానికి తీసుకొచ్చిన ఇంటిగ్రేటెడ్ స్కూల్,ఇంజనీరింగ్ కాలేజీ 250 పడకల ఏరియా ఆసుపత్రి 400 కోట్ల పై బడి నిధులు గౌరవెల్లి ప్రాజెక్టు కొరకు అలాగే రవాణా సౌకర్యాలు మెరుగుపరిచేందుకు కోట్ల రూపాయలు రోడ్లు,సిసి పనులు నిర్మాణానికి వెచ్చిస్తున్నారు,ప్రాంతాన్ని ప్రత్యేకంగా సుందరికర్ణ కొరకు కోట్ల రూపాయలు తీసుకొని వచ్చారు అని ప్రాంతం నుంచి విద్యను అభ్యసించడానికి ఎటు 40 కిలోమీటర్లు పైబడి ప్రయాణం చేయాల్సినటువంటి అవసరం లేకుండా మన హుస్నాబాద్ ప్రాంతానికి ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయడం పట్ల ప్రాంత విద్యార్థి విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు, వారు చేస్తున్న కృషికి ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు..



# కాంగ్రెస్- బీఆర్ఎస్ కలిసి బీజేపీ పై విష ప్రచారం చేస్తున్నాయి

## - కాసం వెంకటేశ్వర్లు

- బీజేపీ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు,హైదరాబాద్ బ్యూరో, మార్చి 26:**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ కాసం వెంకటేశ్వర్లు మాట్లాడారు,బీఆర్ఎస్– కాంగ్రెస్ పార్టీలు కుమ్మక్కై బిజెపి పై విషప్రచారం చేస్తున్నాయనీ ఆయన మండిపడ్డారు ,గత మూడు రోజుల నుంచి బీఆర్ఎస్ నాయకులు కల్లు తాగిన కోతిలాగా వ్యవహరిస్తున్నరు. ఏం మాట్లాడుతున్నారో వారికే అర్థం కావడం లేదు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్పై అవాకాశవాద రాజకీయాలు చేస్తూ తప్పుడు కేసులు పెట్టే ప్రయత్నం చేయడం, నోటికొచ్చినట్లు మాట్లాడడం వారి కుట్ర రాజకీయాలకు నిదర్శమనీ కాసం అన్నారు ,దాసోజు శ్రవణ్ సోకాల్డ్ విద్యావేత్త.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించగానే భవిష్యత్తును వెతుక్కుంటూ తిట్టిన పార్టీలోకి వెళ్లి బీఆర్ఎస్కు దాసోహమంటున్నారు.

దొంగనోట్ల కేసులో కేసీఆర్పై కాచిగూడ పీఎస్‌లో కేసు నమోదైందని ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ చేసిన ఆరోపణలు ఏమైపోయాయి? అంటూ కాసం ప్రశ్నించారు ,ఇప్పుడు ఎమ్మెల్సీ పదవి కోసం ఆరాటపడి, దాసోజు శ్రవణ్, ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ మాట మార్చి మాట్లాడుతున్నారు.పదవుల కోసం పార్టీలు మారుతున్న అలాంటి నాయకులు జాగ్రత్తగా మాట్లాడాలని హెచ్చరిస్తున్నాం. మేం తలుచుకుంటే ప్రజల్లో తిరగలేరన్నారు,కేసీఆర్ దొంగనోట్ల ప్రింటింగ్ ప్రెస్ పెట్టారని, దొంగనోట్ల వ్యాపారం చేశారని తెలంగాణ ప్రజలందరూ మాట్లాడుకుంటున్నరు. ఇదేమీ కొత్తగా వచ్చిన విమర్శ కాదు.

1996–99 మధ్య కేసీఆర్.రామకృష్ణ గౌడ్ అనే వ్యక్తితో కలిసి బీదర్ లో దొంగనోట్లు ముద్రించారని ఆరోపణలు వచ్చాయి. ఈ విషయాన్ని అప్పటి ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్పీ ధృవీకరించారనీ వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా గుర్తు చేశారు, కేసీఆర్ అవినీతి చరిత్ర ఆయన కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పటి నుంచే మొదలైంది.కేసీఆర్ .యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పనిచేశారు. అప్పుడు యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా వి.హన్మంతరావుపనిచేశారు.

దొంగనోట్ల వ్యవహారంలో కేసీఆర్ పై ఆలిండియా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గులాం నబీ ఆజాద్ కి వీహెచ్ ఫిర్యాదు చేశారనీ ఆయన ఆరోపించారు,ఆ తర్వాత కేసీఆర్ టీడీపీలో చేరింది వాస్తవం కాదా..?

దొంగనోట్ల కేసు ఉన్నందునే అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు కేసీఆర్ కు మంత్రి పదవి ఇవ్వలేదు. కేసీఆర్.. దొంగనోట్ల వ్యవహారాన్ని దారిమళ్లించేందుకే తెలంగాణ ఉద్యమానికి తెరలేపి, పార్టీ పెట్టింది వాస్తవం కాదా..? దొంగనోట్లు ముంద్రించడం, దొంగ పాస్ పోర్టులు చేయడం, విదేశాలకు మహిళల అక్రమ రవాణా చేయడం వంటి ఆరోపణలు గతంలో కేసీఆర్ పై వచ్చినవే కదా..! దీనిపై అసెంబ్లీలో, బయటా చర్చ కూడా జరిగింది. కేసులు నమోదయ్యాయనీ జరిగాయని కాసం తెలిపారు

దొంగనోట్ల నిందితుడు మంత్రి కేసీఆర్ ను బర్తరఫ్ చేయాలంటూ కాంగ్రెస్ పార్టీ ఆరోజు పెద్దఎత్తున ధర్నా చేసింది. ఇప్పుడు ఆ విషయం మర్చిపోయిందా..?ఇప్పుడేమో కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, డీఎంకే, సీపీఎం పార్టీలన్నీ కలిసి తిరుగుతున్నాయి.

2006లో యూపీఏ హయాంలో కేసీఆర్ కేంద్ర కార్మిక మంత్రిగా ఉన్నప్పుడు సహారా స్కాంలో చిక్కుకుని మంత్రి పదవి వదిలేశారు.

ఆ వెంటనే.. తెలంగాణ గురించి కాంగ్రెస్ పార్టీ పట్టించుకోవడం లేదంటూ ఆరోపిస్తూ మంత్రి పదవికి రాజీనామా చేస్తున్నట్లు కేసీఆర్ మాట్లాడారు.కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే, సీపీఎం, ఎంఐఎం పార్టీలు ముమ్మాటికీ దొంగల ముఠానే అంటూ కాసం తెలిపారు ,లిక్కర్ స్కాంలో దొరికింది బీఆర్ఎస్ పార్టీ నేతలు. గోల్డ్ స్కాం కేసులో పినరయి విజయన్ నిందితులుగా ఉన్నారు. రూ. 10 వేల కోట్ల లిక్కర్ స్కాం డీఎంకే పార్టీ మెడ మీద వేలాడుతోంది. ఈడీ ధృవీకరించింది,వీరికి తోడు పంజాబ్ లోని ఆప్ ప్రభుత్వం లిక్కర్ స్కాంలో మునిగిపోయింది.దేశాన్ని ముంచి, ప్రజలను వంచించిన రాజకీయ పార్టీలు ముఠాగట్టి.. డీలిమిటేషన్ వల్ల దక్షిణ భారతదేశానికి నష్టం జరుగుతుందంటూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాయనీ కాసం అన్నారు . తమిళనాడులో జనాభా తగ్గింది. కాని తెలంగాణలో తగ్గలేదు. ఉత్తరప్రదేశ్ లో మాదిరిగానే జనాభా పెరిగింది.

మేం ఇద్దరం.. మాకు ఇద్దరం అంటూ నినాదం తీసుకొచ్చి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించి హిందూ జనాభాను తగ్గించింది కాంగ్రెస్ కాదా..? అందువల్లే ఈరోజు దేశంలో ముస్లింల జనాభా 700 శాతం (22 కోట్లకు) పెరిగింది,జనాభా నియంత్రణ అందరికీ ఒకే విధంగా ఉండాలని కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే, సీపీఎం పార్టీలు డిమాండ్ చేస్తాయా..?

కాంగ్రెస్ మత రాజకీయాల కోసం డీలిమిటేషన్‌ను వక్రీకరించడం దుర్మార్గం! కర్ణాటక ప్రభుత్వం కాంట్రాక్టుల్లో మైనారిటీలకు 4 శాతం రిజర్వేషన్లు ఇచ్చి అక్కడి ప్రజలను మోసం చేసింది.కేసీఆర్ మొదటి నుంచి హిందూ వ్యతిరేకి. కరీంనగర్‌లో "హిందూగాళ్లు, బొందుగాళ్లు" అన్నది కేసీఆర్ కాదా? ఈ విషయాన్ని ప్రజలు మర్చిపోలేదు.

కాంగ్రెస్ పార్టీ కులం, మతం, ప్రాంతం, భాష పేరుతో దేశాన్ని విభజించింది. 1947లో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం ముస్లింలను కోరిన వెంటనే భారతదేశాన్ని విభజించింది.

1975 లో ఎమర్జెన్సీతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది.

1984లో ఇందిరా గాంధీ హత్య తర్వాత సిక్కులపై నరమేధం చేసి, మత ఘర్షణలకు కారణమైంది.

1990లో కశ్మీర్ లో కశ్మీరీ పండిట్లను ఉగ్రవాదులు, ముస్లింలు హత్యచేస్తుంటే కాంగ్రెస్ పార్టీ నోరు మెదపలేదన్నారు ,2008 ముంబై దాడుల తర్వాత పాక్‌కు మద్దతు తెలిపింది కాంగ్రెస్ పార్టీవిభజన రాజకీయాలు, దుష్ప్రచారం, కుట్రలు కాంగ్రెస్ పార్టీలో అంతర్భాగం. బీఆర్ఎస్ పార్టీలో మొలిచిన మరో విషవృక్షం ఎమ్మెల్యే గంగుల కమలాకర్...!అక్రమ మైనింగ్ చేసి వేలకోట్లు సంపాదించింది గంగుల కమలాకర్. తెలంగాణ ఉద్యమానికి వ్యతిరేకంగా మాట్లాడిన ఈయన దక్షిణ భారతదేశం కోసం ఉద్యమిస్తానని చెబుతున్నాడు.

బీసీ రిజర్వేషన్ల కత్తి బీజేపీపై వేలాడుతోంని మాట్లాడుతున్న గంగుల కమలాకర్.. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణలో బీసీలకు న్యాయం జరగలేదని మర్చిపోయారా? అంటూ ఆయన ప్రశ్నించారు,దళిత బంధు హామీ ఇచ్చి దళితులను మోసం చేసిన బీఆర్ఎస్, బీసీలకు ఏం చేసింది?

కేసీఆర్ కుటుంబ పాలనలో ఎంతమంది బీసీలకు మంత్రి పదవులిచ్చారు? తుక్డే తుక్డే గ్యాంగ్‌లను, విభజన రాజకీయాలను బిజెపి ఉపేక్షించదని కాసం అన్నారు

ఉగ్రవాదులతో కలిసి దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని, దేశ సమగ్రతను ఇబ్బంది పెట్టాలని చూస్తే ప్రజలు సహించరు.గంగుల కమలాకర్ లాంటి నేతలు మోసగాళ్లే, బీసీల పేరుతో రాజకీయ లబ్ధి పొందాలనుకుంటున్నారు.

బండి సంజయ్ కుమార్ పై, బిజెపి పై ఇష్టానుసారంగా మాట్లాడుతున్న దొంగల ముఠా పట్ల ఊరుకునేది లేదు. అవసరమైతే బిజెపి నేరుగా పోరాటం చేస్తుందని కాసం వెంకటేశ్వర్లు హెచ్చరిస్తున్నామన్నారు



# సంపాదకీయం..

## పర్యావరణ విధ్వంసం !


దేశంలో ఎండలు ముదరుతున్నాయి. పట్టణాల్లో ఎండల తీవ్రత తీవ్రంగా ఉంటోంది. గ్రామాల్లోనూ ఎండలు మంటపుట్టిస్తున్నాయి. కోతుల బెడద కారణంగా గ్రామాల్లో ఇంటిముందున్న చెట్లను నరికి వేస్తున్నారు. కోతుల బెడ నుంచి ఇప్పటికి రక్షణకు కార్యాచరణ కానరావడం లేదు. అడవులను వదిలి అవి గ్రామాల్లో తిష్టవేశాయి. ఇక ప్రజలు మొక్కల పెంపకాన్ని వదిలి చల్లదనం కోసం కూలర్లు, ఏసిలు వాడుతున్నారు. దీంతో విద్యుత్ వినియోగం పెరుగుతోంది. ఇదే సందర్భంలో కాలుష్యాన్ని కొని తెచ్చుకుంటున్నాం. మొక్కలు నాటడం,పర్యావరణాన్ని కాపాడుకోవడం అన్న విషయాలను పక్కన పెట్టారు. ఇదంతా ప్రభుత్వాల పని అన్నట్లుగా ప్రజల భావన ఉంది. అందమైన ఇల్లు కట్టుకుంటున్న వారు సైతం నాలుగు మొక్కలు నాటాలన్న స్పృహ లేకుండా పోతున్నది. మొక్కలు నాటేందుకు కొందరు చేస్తున్న ప్రయత్నాలు ఫోటోలకు పోజులిచ్చే కార్యక్రమంగా మారింది. తమ ఇళ్లల్లోనే ఓ మొక్కను నాటి గ్రీన్ ఛాలెంజ్ అంటూ ఇంతకాలం ప్రచారం చేసుకున్నారు. నిజానికి గ్రీన్ ఛాలెంజ్ అంటే గ్రామాల రూపురేఖలు మారాలి. కానీ అలా జరగడం లేదు. హరితహారంలో 200 కోట్లమొక్కలు నాటామిన ఘనంగా చెప్పిఉకున్న బిఆర్ఎస్ పాలకులు వాటి ఆనవాళ్లు ఎక్కడో చూపితే బాగుండేది. అలా జరిగితే కనీస మార్పు వచ్చి ఉండేది. చంద్రబాబు ఉమ్మడి ఎపిలో ఇలాంటి ప్రచారాలే చేసినా ఎక్కడా మొక్కల జాడలేదు. ప్రస్తుత పరిస్తితులు చూస్తుంటే ఇదంతా మనకుగా మనం చేసుకున్న పర్యావరణ విధ్వంసానికి ప్రత్యక్ష నిదర్శనంగా చెప్పు కోవాలి. అడవులను నరకడం, కాంక్రీట్ జంగల్‌ను పెంచడం, మొక్కల పెంపకాన్ని విస్మరించడం, భూగర్భ జలాలను తోడేయడం, ఇసుకను తవ్వితీయడం వంటి అనేకానేక చర్యలు పర్యావరణ విధ్వంసానికి కారణ మవుతున్నాయి. వాగులూవంకల జాడలేకుండా పోయింది. కొండలు, గుట్టలను తవ్వేస్తున్నాం. దీనికితోడు పర్యావరణ విధ్వంసానికి తోడ్పడే ప్లాస్టిక్ విపరీతంగా వినియోగిస్తున్నాం. ప్లాస్టిక్ ఎంతటి విధ్వంసం సృష్టిస్తుందో ఎండలను బట్టి అర్థం చేసుకోవచ్చు. ఏటా విధ్వంసం జరుగుతున్నా దానిని అడ్డుకునే కఠిన చర్యలను అవలంబించడం లేదు. ఎవరికి వారు మాకేంటిలే అన్న ధోరణిలో ఉన్నారు. ఇవే మనలను అనేకానేక రోగాలకు కారణం చేస్తున్నాయి. అంటువ్యాధుల నివారణకు పరిశుభ్రత ముఖ్యమని హెచ్చరి స్తున్నా ప్రజలు చలించడం లేదు. దశాబ్దాలుగా దేశంలో పర్యావరణ హితమైన చర్యలకు పాలకులు కట్టుబడకపోవడం వల్ల పచ్చదనం మాయమయ్యింది. పచ్చదనం అన్నది లేకుండా పల్లెల్లో ఉన్న చెట్లను ఎక్కడిక్కడ నరికి వేశారు. గతంలో ఇంటిముందు ఉండే చెట్లను కూడా డబ్బుకోసం అమ్ముకుంటున్నారు. ఇప్పుడు చాలా గ్రామాల్లో కోతుల బెడద కారణంగా చెట్లను తెగనరికి వేస్తున్నారు. అందుకే తెలుగు రాష్ట్రాలు ఎండవేడిమికి అతలాకుతలం అవుతున్నాయి. ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరిగి పోతున్నాయి. మండే ఎండలకు తోడు పలు రాష్ట్రాల్లోను తాగునీటికి కటకట ప్రారంభం అయింది. మూడునుంచి నాలుగు డిగ్రీలు సాధారణ ఉష్ణోగ్రతలకు అదనంగా నమోదవు తుండటంతో ప్రజలు బేజారెత్తుతున్నారు. ఉదయం నుండే మొదలవుతున్న ఎండవేడిమి సాయంత్రం అయినా ఎక్కడా తగ్గకపోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఈ క్రమంలో మన వాతావరణంలో మార్పులు రావడం లేదు. అకాల వర్షాలు..తట్టుకోలేని ఎండలు..తట్టుకోలేని చలిగాలులు మనలను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. పాలకులకు ఇవేవీ పట్టడం లేదు. ఎందుకంటే ఉన్నన్నాళ్లూ పదవి అనుభవించి.. తదుపరి ఏమైతే మాకేంటన్న ధోరణిలో ఉన్నారు. కోట్లాదిమంది చేస్తున్న విధ్వంసం అంటే ప్లాస్టిక్ వాడిపడేం, చెత్తాచెదారం తీసివేయడం వేలల్లో ఉన్న పారిశుధ్య సిబ్బందికి సాధ్యం కాదు. కనీసం ఇక్కడైనా ప్రజలను కట్టుబాట్లు పెట్టివుంటే బాగుండేది. ప్రజలు పారిశుధ్య పనులు లాంటివి ఎందుకనో చేయడం లేదు. దీంతో కాలుష్యం మళ్లీ పెరుగుతోంది. ఎక్కడిక్కడ చెత్తకుప్పలు పేరుకు పోతున్నాయి. ప్లాస్టిక్ వాడకంతో కాలువల్లో అవన్నీ నిండి మురుగునీటి పారుదల అస్తవ్యస్తంగా తయారయ్యింది. దేశ వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. ప్రజలు కూడా చెత్తను బయటకు విసిరేసి చోద్యం చూస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ తమ బాధ్యత కాదన్న రీతిలో కాలం గడిపేస్తున్నారు. చెత్త పేరుకుపోయిందని ..అందుకు ప్రభుత్వానిదే బాధ్యతన్నట్లుగా దీరాలు తీస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిషేధం లాంటి విషయాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దగా పట్టింపు లేకుండా ఉన్నాయి. అందుకే ఏటా మొక్కలు నాటుతున్నా..భూగర్భ జలాలు ఇంకేలా చేస్తున్నా.. ఏయేటికాయేడు దేశంలో ఎండలు మండి పోతున్నాయి. పర్యావరణ విధ్వంసం పై దృష్టి పెట్టకపోవడంతో భానుడు చెలరేగిపోతున్నాడు. ఎండ వేడిమి, వడగాడ్పులతో ప్రజలు అల్లాడి పోతున్నారు. గతంలో ఎప్పుడూ లేనంతగా ఈ యేడు చలికాలం వణికిస్తే..ఎండాకాలం ఉడికిస్తోంది. ఇలాంటి విపరీత వాతావరణ పరిస్థితులకు మనం చేస్తున్న విధ్వంసం కారణమని గుర్తించడం లేదు. పాలకులతో పాటు.. ప్రజలు కూడా ఇందుకు బాధ్యులే. కొన్ని రోజులుగా క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి చేరుతున్నాయి. గాలిలో తేమ శాతం తగ్గిపోతోంది. మేఘాలు తొలగిపోయి పూర్తిగా పొడి వాతావరణం ఏర్పడడంతో సూర్యుని కిరణాలు నిటారుగా తాకుతుం డటంతో రేడియేషన్ పెరిగి భూమి బాగా వేడెక్కి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. మే వరకు ఇదే పరిస్థితి కొనసాగనుందని వాతావరణశాఖ నిపుణులు చెబుతున్నారు. దీనిని కనీసం కొంతయినా తగ్గించడానికి కొంతమేరకు అయినా పరిసరాల పరిశుభ్రతను అలవాటు చేసుకోవాలి. ఇందుకోసం నిరంకుశంగా అయినా ప్రభుత్వాలు ప్రజలను హెచ్చరించాలి. ప్రచండ భానుడి ప్రతాపానికి దేశం అల్లాడుతోందని ఊరుకుంటే ఇకముందు కూడా ఇలాగే ఉంటుంది. ప్రధానంగా గతంలో ఎన్నడూ లేని విధంగా మంచినీటి సమస్య కూడా తీవ్రం అయ్యింది. ఇలాగే మనం ముందుకు సాగితే దేశం ఎడారిగా మారుతుందనడంలో సందేహం లేదు. ఏటా ఎండాకాలం బాధలను వానాకాలంటో గుర్తుంచుకోక పోవడం వల్ల మంచినీటి సమస్యలు పునరావృతం అవుతున్నాయి. తాగునీరు కాదుకదా రోజువారీ వాడకానికి సరిపడా నీటికి కూడా కటకట తప్పడం లేదు. ప్రధాన జలాశయాలు అడుగంటి పోవడంతో భూగర్భ జలాలు పాతాళానికి చేరుకుంటున్నాయి. పాలకులు కూడా కఠినంగా చర్యలు తీసుకుని పర్యావరణ విధ్వంసాన్ని ఆపకపోతే రానున్న రోజులు మరింత భయంకరంగా ఉండడం ఖాయమని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తు న్నారు. కనీసం ఒక్కొక్కరు ఒక్కో మొక్క నాటుతూ పోయినా కొంతయినా ఉపశమనం లభించేది. ప్రభుత్వాలను తిడుతూ కూర్చునే బదులు మన ఇంటినుంచే పరిశుభ్రత అన్నది అలవాటు కావాలి.

# త్వరలోనే స్థానిక ఎన్నికలంటూ ప్రచారం

- **మండుటెండల్లో రాజకీయ నేతలకు పరీక్ష**

**హైదరాబాద్,మార్చి26( వెలుతురు):**

త్వరలోనే స్థానిక ఎన్నికలంటూ ప్రచారం సాగుతోంది. అలాగే మంత్రివర్గ విస్తరణ కూడా జరుగనుందని ప్రచారం సాగుతోంది. అనేక హామీలను అమలు చేశామని చెప్పుకుంటున్న అధికార కాంగ్రెస్ స్థానిక ఎన్నికలను నిర్వహించేందుకు సమాయత్తం అవుతోంది. మొన్నటి ఫిబ్రవరిలో అని ఊరించారు. బిసి, ఎస్సీ రిజర్వేలషన్లపై హామీలను నెరవేర్చామని అంటున్నారు. పరిస్థితులు అనుకూలంగా ఉన్నప్పుడే ఎన్నికలకు వెళ్లాలని చూస్తోంది. ఇప్పుడు రాజకీయ వాతావరణం తమకు అనుకూలంగా ఉందని అన్ని పార్టీలు భావిస్తున్నాయి. ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందన్న భావనలో బిఆర్ఎస్, బిజెపి నేతలు ఉన్నారు. అందుకే ఏప్రిల్, మేలో స్థానిక ఎన్నికలు వస్తే ఎదుర్కోవడానికి ఇప్పటి నుంచే కార్యాచరణ సిద్ధం చేస్తున్నాయి. మండుటెండలు తెలంగాణతో పాటు ఎపిలోనూ వివిధ పార్టీల కార్యకర్త లకు పరీక్ష పెట్టబోన్నాయి. అన్ని పార్టీలు కూడా ఆందోళనలకు సిద్ధం అవుతున్నాయి. స్థానపిక ఎన్నికలు రాబోతున్న తరుణంలో అందుకు అనుగుణంగా రాజకీయ పార్టీలు సమాయత్తం అవుతున్నాయి. ఇందుకోసం వివిధ కార్యక్రమాలను రూపొందించుకుంటున్నాయి. వచ్చే నెలలో బిఆర్ఎస్ వార్షికోత్సవం ఉంది. అలాగే కెటిఆర్ పాదయాత్రను ప్రకటించారు. కాంగ్రెస్ కూడా ప్రజల్లోకి వెళ్లాలని యోచిస్తోంది. ఎపిలో టిడిపి కూడా అసెంబ్లీ సమావేశాలు ముగియడంతో పలు కార్యక్రమాలు చేయనుంది. ఈ క్రమంలో పార్టీల్లో ఉన్న కార్యకర్తలంతా ఎండల్లో పడి పోరాడాల్సి ఉంటుంది. ఎండలు ఆందోళనకరంగా పెరుగుతున్న దశలో పార్టీల కార్యక్రమాలుమరింత ఆందోళనకు గురి చేస్తున్నాయి. ప్రజలు ఇంటిపట్టున ఉండి దూరంగా ఉందా మనుకున్నా రాజకీయాల కారణంగా బయటకు రాక తప్పని పరిస్థితులు వస్తున్నాయి. వరుస ఆందోళనతో అధికార పార్టీతో పాటు అనేక పార్టీల కార్యకర్తలు నానాయాతన పడుతున్నారు. మార్చి ఎండలే కదా అని సర్దుకున్నా ఇప్పుడు మండుటెడల్లో ఆందోళనలకు దిగాల్సి వస్తోంది. ఎక్కడ వెనకబడి పోతామో




అన్న భయంతో నేతలు కార్యకర్తలను ఉరుకులు పరుగులు పెట్టిస్తున్నారు. దీనికితోడు రేపటి రాజకీయ పోరాటాలకు ఇప్పటి నుంచే అన్ని రాజకీయ పార్టీలు వ్యూహాలు రూపొందిస్తున్నాయి. అన్ని పార్టీలు మళ్లీ పోటీకి సమాయత్త మవుతున్నాయి. స్థానిక గెలుపు గుర్రాలను బరిలో దించి పాగా వేసేందుకు వ్యూహారచన చేస్తున్నాయి. ఇప్పటి నుంచే పట్టుపెంచు కునేందుకు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిలు ఎవరికి వారు అంచనాలు వేస్తున్నారు. ఆయా పార్టీల అధిష్ఠానాలు రాబోయే ఎన్నికలపై ప్రత్యేక దృష్టిపెట్టాయి. మరోవైపు ఎండలతో కార్యకర్తలు వాపోతున్నారు. వేసవిని తలచుకుంటేనే భయం వేస్తోందని అంటున్నారు. మొత్తంగా రాజకీయాపార్టీలు తమాందోళనా కార్యక్రమాలతో ఎండలకు మించి పరీక్ష పెడుతున్నాయి. మళ్లీ పార్టీల హడావిడితో తెలుగు రాష్ట్రాల్లో అప్పుడే ఎన్నికల వేడి మొదలు కానుంది. సర్పంచ్ ఎన్నికలంటే జిల్లాల్లో రాజకీయ వాతావరణం మళ్లీ వేడెక్కుతోంది. వామపక్ష నేతలు కూడా మెల్లగా తమ గళాన్ని పెంచారు. ఒకేసారి అన్ని పార్టీలు రోడ్లపైకి వస్తుండడంతో రాజకీయాలు రసవత్తరంగా మారనున్నాయి. అధికార పార్టీకి ధీటుగానే మరిన్ని కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రతిపక్ష పార్టీలైన బిఆర్ఎస్, బీజేపీలు సిద్ధమవుతు న్నాయి. రాష్ట్ర నేతలు, మంత్రులు కావాలనే కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. పోటీగా జిల్లాల్లో సమావేశాలు నిర్వహించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. రెండు పార్టీల నేతలు రైతులను మోసం చేసాయని బిజెపి నేతలు ఆరోపిస్తున్నారు. మరిన్ని కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాట్లను చేసుకుంటున్నారు. మొత్తంగా అన్ని పార్టీల కార్యకర్తలు రానున్న ఎన్నికలు ఎండలను లెక్క చేయకుండా రోడ్డెక్కాల్సిన ఆగత్యం ఏర్పడింది.

# పెరుగుతున్న విద్యుత్ వినియోగం

- **మండుటెండలతో అధిక వాడకం**
- **విద్యుత్ అధికారుల అప్రమత్తం**



**అమరావతి,మార్చి26( వెలుతురు):**

మంచినీటురు, విద్యుత్ సరఫరా విషయంలో సిఎం చంద్రబాబు కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఎక్కడా సమస్యలు రాకుండా చూడాలని ఆదేశించారు. అయితే ఇప్పటికే సమస్యలు ముంచుకొస్తున్నాయి. నానాటికీ పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా సదరన్ డిస్కం పరిధిలోని ఎనిమిది జిల్లాల్లో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతోంది. గతేడాది మార్చితో పోల్చుకుంటే ఈ ఏడాది మార్చిలో యూనిట్లు అధికంగా వినియోగించారు. సదరన్ డిస్కం పరిధిలో కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, కడప, అనంతపురం, కర్నూలు జిల్లాలు ఉన్నాయి. ఈ ఏడాది మార్చి నుంచే ఉష్ణోగ్రతలు పెరుగుతూ వచ్చాయి. దీంతో ప్రజలు ఫ్యాన్లు, ఏసీలు, కూలర్ల వినియోగం పెంచారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టే పనిలో ఉన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ విద్యుత్ వినియోగం పెరిగినందున గ్రామీణ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచకపోతే సరఫరాలో ఆటంకాలు ఏర్పడే ప్రమాదం ఉందని అధికారులు అంటున్నారు. గతంలో ఎన్నడూ ఇంతగా వినియోగంలేదని విద్యుత్ శాఖ గణాంకాలు తెలుపుతున్నాయి. పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుదుత్పత్తి, సరఫరా బాగానే ఉన్నా, ట్రాన్స్‌ఫార్మర్ల సంఖ్యను తగినంతగా పెంచుకోకుంటే అవి తరచూ పేలిపోయే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఎండ తీవ్రతకు రాష్ట్రం నిప్పులకొలిమిలా మారింది. ఉత్తరాది గాలులతో శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు వాతావరణం బాగా వేడెక్కింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు తీవ్ర వేడి కొనసాగడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. మధ్యాహ్న సమయంలో ఇంటి నుంచి బయటకు రావడాని కే భయపడుతున్నారు. కోస్తా, రాయలసీమల్లో కొన్నిచోట్ల 40 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మరో రెండుమూడు రోజులు ఎండ తీవ్రత కొనసాగుతుందని వాతావరణ శాఖ తెలిపింది. రానున్న 24 గంటల్లో కోస్తా, రాయలసీమల్లో పొడి వాతావరణం కొనసాగుతుందని పేర్కొంది. సూర్యుడు సెగలు కక్కుతుండటంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. కొద్దిరోజులుగా గరిష్ఠ ఉష్ణోగ్రత నిత్యం 38డిగ్రీలు దాటు తోంది. ఇప్పుడే ఇలా ఉంటే ఇక ఏప్రిల్,మే నెలల్లో ఎలా ఉంటుందోనని ప్రజలు భయపడుతున్నారు. మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకూ రోడ్లపై జనసంచారం కనిపించట్లేదు. భూగర్భజలాలు అడుగం టడం, భూతాపం పెరిగిపోవడంతో మంచినీటిసమస్య కూడా అధికం అవుతున్నది. బోర్లువేసి నీటిసమస్య కొంత తగ్గించాలని భావించినా ఎంత లోతుకు తవ్వినా నీళ్లు రాని పరిస్థితులు దాపురించాయి. వేసవి తాపంనుంచి ఉపశమనం పొందేందుకు ప్రభుత్వాలపరంగా ప్రత్యామ్నాయ ప్రణాళికలు లేవు. రాష్ట్రంలోని జలాశయాల్లో కూడా నీటివనరులు వేసవి తాపానికి ఆవిరి అవుతున్నాయి. మండుతున్న ఎండలు అటు శారీరక అస్వస్థతలు పెంచడంతో పాటు ప్రజల దాహార్తిని కూడా పెంచుతున్నాయి. ఉష్ణోగ్రత కు పక్షులు, పశువులు అసువులు బాస్తున్నాయి. ఉదయం పదిగంటలు దాటినప్పటినుంచీ రహదారులన్నీ నిర్మానుష్యం గా మారుతున్నాయి. ఉష్ణోగ్రత ప్రభావం, వడగాడ్పులు తీవ్రతరం కావడంతో రాష్ట్రంలో రేడియేషన్ ప్రభావం కూడా పెరుగుతున్నదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**(ఆధ్యాత్మిక చింతన )**

# బతుకు నావను ఈదే ధైర్యం ఉండాలి !

**తిరుమల,మార్చి26( వెలుతురు):**

కష్టాలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి. జీవితం అంటే వడ్డించిన విస్తరి కాదు. ఎప్పుడు ఎలాంటి ఉపద్రవం వస్తుందో ఊహించడం కష్టం అందువల్ల కష్టాలను తట్టుకుని నిలబడే ఆత్మసథయిర్యం కలిగి ఉండాలి. కుంగిపోతే మనలను ఎవరూ కాపాడలేరు. పదమూడేళ్ల అరణ్యవాసం, ఒక సంవత్సరం అజ్ఞాత వాసం..బతుకంతా అడవుల పాలు. అయినా సరే పాండవులు బతికారు. అరణ్యవాసంతం తరవాత శ్రీరాముడు చక్కగా రాజ్యం పాలించాడు. అడవుల్లో ఉన్నా, రాజ్యాధికారంలో ఉన్నా ఒకేలా ఉండాలని ఈ రెండు పురాణాలు మనలను గుర్తు చేస్తుంటాయి. ఎవరు ఈ బతుకును వద్దన్నారు? చాకచక్యంగా జీవిత నావను నెట్టుకుపోతే ప్రయాణ దూరం తగ్గిపోతుంది. లక్ష్యం చేరువవు తుంది. అన్నీ ఉన్న వాళ్లు బతుకుతారు. ఏమీ లేనివాళ్లు సైతం బతుకుతారు. కళ్లులేనివారు, కాళు లేనివారు కూడా అద్భుతాలు చేస్తున్నారు. సర్వాంగాలతో చక్కటి శరీరం ఇచ్చిన సర్వేశ్వరుడికి మనం ఎంతో రుణపడి ఉండాలి. మరణం గురించి పదేపదే



ఆలోచించనక్కర్లేదు. మరణం బతుకు రహస్యం ముడి విప్పుతుంది. బతుకు జీవనసారం అనుభవంలోకి తెస్తుంది. అపరిష్కృతంగా ఉన్న సమస్యను నల్ల బల్ల మీద నుంచి తుడిచి వేస్తే సమస్య పరిష్కారం కాదు. శోధించి, సాధించాలి. జీవించి చూపించి, సత్యాన్ని సాధించాలి.చెట్లు పైకి ఎదుగుతాయి. నిన్నటి వరకు పాకే పిల్లాడు ఈ రోజు నడుస్తాడు. సన్నటి పాయలుగా పారే నది, ప్రవహించి ప్రవహించి సముద్ర రూపం పొందుతుంది. గొప్పగా బతకడంలోనే బతుకు రహస్యం బోధ పడుతుంది. దివ్యంగా బతకడంలో జీవన పరమార్థం నెరవేరుతుంది. బతకడం ఎవరూ నేర్పనక్కర్లేదు. శరీరంలో, మనసులో, ఆత్మలో బతుకు విత్తనం ఎప్పుడో వేశాడు ఆ పైవాడు. దాని మీద ఆనందం అనే ఎరువు వేసి, సంతోషం అనే నీళ్లు జల్లుతూ ఉండాలి. అప్పుడు బతుకు వృక్షం పచ్చగా ఎదుగుతుంది. మనం వృక్షాలుగా మారితే చిలుకలు వాటంతట అవే వచ్చి వాలుతాయి. కోకిలలు చెట్లను వేదికలు చేసుకుని కచేరీలు చేస్తాయి. బతుకు ఒక పాట. హాయిగా పాడుకోవాలి. బతుకు ఒక ఉత్సవం. ఆనందానికి అర్థం చెప్పాలి. విషాదంగా ఉండటం ఆధ్యాత్మికత అని ఎవరూ చెప్పలేదు. విషాదాన్ని జీవితం నుంచి తరిమికొట్టడమే దివ్యమైన జీవితం! అజ్ఞానమే బతుకును అవగాహనకు రానివ్వకుండా చేస్తుంది. మొత్తం బతుకంతా బతకడానికే వచ్చింది. ఏదో ఒక పడవ తీసుకుని, ఎవరికి వారే సరంగులై నది దాటి ఒడ్డు చేరుకోవాలి. మరో ప్రయాణం మొదలు పెట్టాలి. ఈ యాత్ర ఆగదు. ఇది బతుకు యాత్ర..

# పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలి

- అపర్ణ డెవలపర్స్ యాజమాన్యం పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి
- సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్



**శంకర్ పల్లి వెలుతురు మార్చి 26**

శంకర్పల్లి పట్టణ కేంద్రంలో ని అతిథి గృహంలో సిపిఎం పార్టీ శంకర్పల్లి మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ హాజరై మాట్లాడుతూ కొండకల్ తండాలో గల సర్వేనెంబర్ 392లో 217 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తున్న అపర్ణ డెవలపర్స్ యాజమాన్యం పై అసైన్మెంట్ చట్ట ప్రకారం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఈ సర్వే నంబర్ను నిషేధిత జాబితాలో పెట్టాలని అన్నారు. సర్వేనెంబర్ 363, 369,377,391లలో గల భూమిపై గిరిజనులు అనేక సంవత్సరాలు ఆధారపడి బతుకుతున్నారని ఈ భూమిని కొమ్మ విక్రమ్ రెడ్డి మరియు అపర్ణ డెవలపర్స్ యాజమాన్యం ఆంధ్రప్రదేశ్ అసైన్మెంట్ చట్టాన్ని తుంగలో తొక్కి దురాక్రమణ చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా గిరిజనులకు సంబంధించిన పిటి భూముల పైన కూడా అపర్ణ కన్స్ట్రక్షన్ యాజమాన్యం కొమ్మ విక్రం రెడ్డి కలిసి రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అండదండలతో భూములు కాజేయాలని చూస్తున్నారని అన్నారు కాబట్టి వెంటనే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని, అపర్ణ డెవలపర్స్ యాజమాన్యం, కొమ్మ విక్రం రెడ్డి లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వేల మంది పేదవారితో అక్కడ గుడిసెలు వేసి పేదవారికి పంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శంకర్పల్లి మండల నాయకులు మల్లేష్, శ్రీనివాస్, రాములు, ఎల్లారెడ్డి, శ్రీనివాస్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకంలో తెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యత కల్పించాలి

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేసిన బీసీ నేత లింగంగౌడ్




**హైదరాబాద్ వెలుతురు మార్చి 26:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువత కోసం రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకొచ్చిందని అందులో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులని ఏనాడు పట్టించుకోలేదని ముఖ్యమంత్రి కేసీఆర్ వారికి అపాయింట్మెంట్ కూడా ఇవ్వ లేదన్నారు. ఈ ప్రభుత్వమైనా సబ్సిడీ ద్వారా ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ వర్గాలకు ఇచ్చే రుణాలను తెలంగాణా ఉద్యమంలో పాల్గొన్న వారి కోసం ప్రభుత్వం ప్రాదాన్యత కల్పించి వారి కోసం ప్రత్యేక కోటా కేటాయించాలనీ కోరారు.ం

# గ్రేటర్ హైద్రాబాద్ లో ఇచ్చినట్టే శివారు మున్సిపాలిటీ లకు కూడా ఉచితంగా నీళ్లు అందజేయాలని వినతి

- బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు బోసుపల్లి ప్రతాప్





**తుర్కయంజాల్ వెలుతురు మార్చి 26:**

తుర్కయంజాల్ మునిసిపల్ బిజెపి శాఖ ఎలిమినేటి నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో నగరం లో ఎలాగైతే 20000 వేల లీటర్లు ఉచితంగా ఇస్తున్నారో అలాగే మా తుర్కయంజాల్ మున్సిపాలిటీ లో ఉచితంగా నీరందించాలని HMWS జనరల్ మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన రాష్ట్ర క్రమశిక్షణ కంటి సభ్యులు శ్రీ బోసుపల్లి ప్రతాప్ గారు మాట్లాడుతూ బిన్ రెడ్డి నగర్ లో ఉన్న HMWS జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి గారిని కలిసి జిహెచ్ఎంసిలో 20వేల లీటర్లు మంచి నీరు ప్రతి ఇంటికి ఉచితంగా సరఫరా చేస్తున్నందున అదేవిధంగా తుర్కయంజాల్ మునిసిపాలిటీలో కూడా GO211 ప్రకారం 20వేల లీటర్లు మంచి నీరు ఉచితంగా అందించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది సానుకూలంగా స్పందించిన అధికారులు త్వరలోనే మంచినీరు సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా సహకార బ్యాంకు వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కోశాధికారి బచ్చిగళ్ళ రమేష్ , బల్దేవ్ రెడ్డి , ఎస్సీ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ కొండ్రు పురుషోత్తం, సామల యూసుఫ్ రెడ్డి, బిక్షపతి, సంజీవ రెడ్డి , మైలారం బాబు , దార వెంకటేష్ , సురేష్ , కోలన్ రవీందర్ రెడ్డి, గుండా కృష్ణ , సురేష్ సాగర్ , యటెల్లి శేఖర్ రెడ్డి , పిట్టల వంశీ , నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# రవీంద్ర భారతిలో ఆకట్టుకున్న భరతనాట్య ప్రదర్శన

**హైదరాబాద్ వెలుతురు మార్చి 26:**

రవీంద్రభారతిలో శ్లోక స్కూల్ విద్యార్థులు చేసిన భరతనాట్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. శ్లోక పాఠశాల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారు చేసిన నాట్యం వీక్షకులను ఆకట్టుకుంది



# భారత్ టీబీ నిర్మూలన బృహత్ కార్యక్రమానికి శక్తినందిస్తున్న పోషకాహారం

రచయిత :
**డాక్టర్ భారతి కులకర్ణి**

హైదరాబాద్ వెలుతురు మార్చి 26:

మనం అనారోగ్యానికి గురైన ప్రతిసారీ, మన శరీరం దానిపై నిశ్శబ్దంగా యుద్ధం చేస్తుంది. ఒకవైపు వ్యాధితో ఔషధం పోరాడుతుంటే, మనకు పోషకాహారం అపరిమితమైన బలాన్ని అందిస్తుంది. పోషకాహారం రోగనిరోధక శక్తికి పునాది. ఇదేమీ కొత్త విషయమేమీ కాదు. అయితే, సమతుల్య ఆహార ప్రాముఖ్యతను ప్రధానంగా వివరించే పోషణ్ మాహ్ వంటి జాతీయ ప్రచార కార్యక్రమాల నుంచి మొదలుకొని ఆరోగ్యం, పోషకాహారంపై సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న ఉత్సాహపూరిత చర్చల వరకు- ఇటీవల పోషకాహారంపై అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయి. మంచి ఆరోగ్యానికి పోషకాహారం చాలా ముఖ్యమనీ, 'ఆరోగ్యకరమైన ఆహారం ఆరోగ్యకరమైన దేశానికి పునాది' అనే ప్రాథమిక సత్యాన్ని ఈ సామూహిక అవగాహన కార్యక్రమాలు మనకు తెలియజేస్తున్నాయి.

క్షయవ్యాధి (టీబీ)కి వ్యతిరేకంగా మనం చేస్తున్న పోరాటంలో పోషకాహారం అత్యంత కీలకమని ఊహించడం కష్టమేం కాదు. పోషకాహారం, టీబీకి మధ్య గల ప్రత్యక్ష బంధం వైద్యులకు చాలా కాలం కిందట నుంచే తెలుసు. పోషకాహార లోపం వల్ల టీబీ వ్యాధి వచ్చే అవకాశం ఎక్కువ. ఒకసారి టీబీ వచ్చిన తర్వాత అది శరీరాన్ని మరింత బలహీనపరుస్తుంది. ఇది ఒక విష వలయం. అలాగని అంత భయపడాల్సిన పనిలేదు. బలమైన పోషకాహారం తీసుకున్నట్లయితే వ్యాధిగ్రస్థులకు చికిత్సాపరంగా మంచి ఫలితాలు వస్తాయి. అలాగే, కొత్తవారికి వ్యాధి సోకకుండా ఉంటుంది.

ఆచరణదిశగా ఆశాజనకమైన అనుభవాలు

తొలిసారి ప్రయోగాత్మకంగా జార?ండ్ రాష్ట్రంలో నిర్వహించిన "రేషన్స్ (పోషకాహార స్థితిని మెరుగుపరచడం ద్వారా క్షయవ్యాధి క్రియాశీలతను తగ్గించడం)" కార్యక్రమం...ఒక ప్రభుత్వ కార్యక్రమంగా ప్రజారోగ్య పరిరక్షణలో పోషకాహారానికి గల ప్రాధాన్యాన్ని తెలియజెప్పింది. చికిత్స ప్రారంభమైన తొలి నెలల్లో బరువు పెరగడం ద్వారా టీబీ కారణంగా సంభవించే మరణాల[1] ముప్పును 60% వరకు తగ్గించవచ్చనీ, అలాగే ఇంటిలో టీబీ సోకిన వారితో సన్నిహితంగా మెలిగే వారికి ఈ వ్యాధి సోకే ముప్పును కూడా నివారించవచ్చని నిరూపితమైంది. దేశవ్యాప్తంగా పోషకాహార వినియోగాన్ని పెంచితే, 2035 నాటికి సుమారుగా 9 లక్షల వరకు టీబీ కేసులను[2] నివారించవచ్చని రేషన్స్ ప్రయోగాన్ని ఉటంకిస్తూ- లాన్సెట్ గ్లోబల్ హెల్త్ -2025 ఒక అధ్యయనాన్ని ప్రచురించింది.

ఈ నూతన ఆవిష్కరణల ఆధారంగా, ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఇటీవల ని-క్షయ్ పోషణ్ యోజన (ఎన్పీవై) కింద రోగులకు పోషకాహారం కోసం అందించే నెలవారీ సహాయాన్ని రెట్టింపు చేస్తూ దానిని రూ. 1,000 కి పెంచింది. అలాగే



ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ (పీఎంటీబీఎంబీఏ) పరిధిని విస్తరిస్తూ, టీబీ రోగుల కుటుంబ సభ్యులను కూడా ఈ పథకానికి అర్హులను చేయడం ద్వారా వారికి కూడా ని-క్షయ్ మిత్రల ద్వారా పోషకాహారాన్ని అందించాలని నిర్ణయించింది. పీఎంటీబీఎంబీఏ ద్వారా అందించే పోషకాహారం టీబీ చికిత్స విజయవంతమయ్యే రేటును 95%కు పెంచడమే కాకుండా, రోగుల కుటుంబాల అదనపు ఖర్చులను తగ్గించగలదని గాంధీనగర్ లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ (ఐఐపిహెచ్) వెల్లడించింది.

ఇంకా, జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం (ఎన్ఈటీపీ) కింద రోగులకు వారి ప్రత్యేక అవసరాలకు తగినట్లుగా తగిన సహాయాన్ని అందించాలనే నిర్ణయం సరైన దిశగా తీసుకున్న చర్య. ఇలాంటి ఒక కార్యక్రమం ద్వారా టీబీ సోకిన విషయాన్ని గుర్తించిన సమయంలోనే - రోగుల్లో తక్కువ బరువుతో గల దాదాపు 12 లక్షల మంది టీబీ రోగులకు (18.5 కేజీ/మీ2 కన్నా తక్కువ బాడీ మాస్ ఇండెక్స్ లేదా బీఎమ్ఐ గల వారికి) అమితశక్తిని అందించే పోషకాహార సప్లిమెంట్ల (ఈడీఎన్ఎస్)ను అందిస్తారు. చికిత్సా ఫలితాలను గణనీయంగా మెరుగుపరచడం, మరణాలను తగ్గించే లక్ష్యంతో ఈ ప్రత్యేక విధానాన్ని రూపొందించారు. టీబీ ఫలితాలను మెరుగుపరచడంలో పోషకాహార కీలక పాత్రను, నిర్ధారిత ప్రమాణాల ఆధారంగా సరికొత్త విధానాలను అమలు చేయడంలో ఈ కార్యక్రమాల ప్రాధాన్యతను ఇవన్నీ స్పష్టం చేస్తున్నాయి.

బలమైన భవిష్యత్తు దిశగా ముందడుగు

టీబీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పీహెచ్‌సీలు) ద్వారా టీబీ రోగుల్లో బీఎమ్ఐ వంటి కీలక సూచికలతో వారి పోషక స్థితిని క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ సానుకూల చికిత్స ఫలితాలను రాబట్టేందుకు ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ముఖ్యంగా చికిత్స ప్రారంభించే ముందు నుంచి చికిత్స పూర్తయ్యే వరకు ముఖ్యమైన పోషకాహార లోపాలను ముందుగానే గుర్తించడంలోనూ, పురోగతిని పర్యవేక్షించడంలోనూ- ఈ పరీక్షలు చాలా కీలకం. అంతేగాకుండా, నెలవారీగా లేదా రెండునెలలకోసారి మందులు తీసుకోవడానికి వచ్చే రోగులకు- సప్లిమెంట్ తయారీ, సమతుల్య ఆహార వ్యూహాలను గురించి అందిస్తున్న పోషకాహార కౌన్సెలింగ్, వ్యాధి నుంచి కోలుకోవడంలో పోషకాహారానికి గల ప్రాముఖ్యాన్ని వారికి చెప్పడం సాధ్యం అవుతుంది. ఈ సహాయాన్ని అందించడం కోసం వికేంద్రీకృత సందర్శన కేంద్రాలుగా- టీబీ కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు అందరికీ అందుబాటులో ఉన్నాయి. వ్యాధి నుంచి కోలుకోవడానికి అవసరమైన ప్రయత్నాలు చేయడం, అలాగే చికిత్స పద్ధతులను సక్రమంగా అనుసరించేందుకు అవసరమైన చైతన్యాన్ని రోగులకు అందించడం కోసం వారికీ, వారి కుటుంబాలకు సందర్భోచిత మార్గదర్శకాలను అందించడం ఎంతో అవసరం.

పోషకాహారం, టీబీ, ఎన్‌సీడీల నుంచి లభిస్తున్న విభిన్న సమాచార విశ్లేషణల ద్వారా ఏకీకృతంగా ఒక లక్ష్యంతో సాగుతున్న కార్యక్రమాలు టీబీ నిర్వహణలో కొత్త కోణాన్ని ఆవిష్కరించగలవు. ప్రస్తుతం ఉధృతంగా సాగుతున్న ఈ 100 రోజుల టీబీ ప్రచార కార్యక్రమం- పోషకాహార లోపం గల వారు, మధుమేహ వ్యాధిగ్రస్తులు, ఇతరులు సహా టీబీ సోకే ముప్పు అధికంగా గల వ్యక్తులను గుర్తించడంతో పాటు, ఎలాంటి లక్షణాలు లేకుండానే సమాజంలో వ్యాధిని వ్యాపింపజేస్తున్న వారిని గుర్తించే దిశగా చక్కగా నడుస్తున్నది. ఈ కృషి ఆధారంగా, మల్టీ-డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ వంటి ప్రస్తుత సర్వేలు, పోషణ్ మాహ్ ద్వారా సేకరించిన సమాచారం ఆధారంగా, దేశవ్యాప్తంగా వ్యాధి ముప్పు అధికంగా ఉన్న ప్రదేశాలతో జియోస్పేషియల్ మ్యాప్‌లను మనం రూపొందించవచ్చు. పోషకాహారాన్ని పంపిణీ చేయడం కోసం అలాగే వ్యాధి ముప్పు గల రోగుల కుటుంబ సభ్యుల్లో వ్యాధిని నివారించే చర్యలను చేపట్టడం కోసం ఎన్టీఈపీ ఈ మ్యాప్‌ను వ్యూహాత్మకంగా ఉపయోగించుకోవచ్చు.

సాధారణ టీబీ సంరక్షణతో పోషకాహారాన్ని సజావుగా అనుసంధానించడం ద్వారా, రోగులకు వారి ఆరోగ్యాన్ని నియంత్రించుకునే శక్తిని ఇవ్వడంతో పాటు, టీబీ నిర్మూలన దిశగా పురోగతిని మేం వేగవంతం చేస్తున్నాం. పోషకాహారాన్ని అందించడం ద్వారా టీబీని పరిష్కరించడం వల్ల కలిగే ప్రయోజనాలు వ్యక్తిగతంగా కోలుకోవడం కంటే ఎంతో మెరుగ్గా ఉంటాయి. మంచి పోషకాహారం వినియోగించడం ద్వారా ప్రజలకు ఆరోగ్య సంరక్షణ ఖర్చులు తగ్గడంతో పాటు, మెరుగైన ప్రజారోగ్య ఫలితాలు సాధ్యమవుతాయి. ఇది ఆరోగ్యకరమైన, అధిక ఉత్పాదకత గల సమాజాన్ని రూపొందిస్తుంది. మన దేశానికి పోషకాహారం అందిస్తూ, ప్రతి ఒక్కరూ లాభపడేలా మంచి భవిష్యత్తు కోసం ఈ కృషి జరుగుతున్నది.

**డాక్టర్ కులకర్ణి**
*హైదరాబాద్ లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ సంస్థ (ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్) డైరెక్టర్ గా ఉన్నారు)*

# సీఎం రేవంత్ రెడ్డి మంచోడు కాబట్టే మీరు ప్రశాంతంగా ఉన్నారు

***బీఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే లను ఉద్దేశించి ఘాటుగా మాట్లాడిన మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి***

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 26:**



మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంచోడు కాబట్టి మీరు 15నెలల నుండి ప్రశాంతంగా పడుకున్నారు. లేకపోతే నిన్నటి వరకు ఒక లెక్క రేపటి నుండి ఇంకో లెక్క ఉంటది గుర్తుపెట్టుకోండి అని మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు,అసెంబ్లీలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడారు,అసెంబ్లీలో బి ఆర్ ఎస్ వాళ్ళు చేసిన నిర్వాకం గురించి పదేపదే చెప్పాలని మాకు కూడా లేదన్నారు,నిర్వాకం చేసి నిర్ణయాలు తీసుకున్నాయన సభకు రావడం లేదు, వీళ్లను పట్టుకుని ఎన్నిసార్లు అనాలని మాకే విసుగొస్తుందనీ రాజగోపాల్ రెడ్డి అన్నారు ,రాష్ట్ర పునర్విభజనలో భాగంగా తెలంగాణ ప్రాంతానికి 4000 మెగావాట్ల సామర్థ్యంతో ఎన్టిపిసి కేంద్ర నిర్మిస్తామన్న టిఆర్ఎస్ ప్రభుత్వం సహకరించలేదు ,అత్యధిక వడ్డీ రేటుకు డబ్బులు తీసుకొచ్చి సింగరేణి గనుల నుండి 280 కిలోమీటర్ల దూరంలో ఉన్న మిర్యాలగూడ వద్ద విద్యుత్ కేంద్రం నిర్మించారనీ ఆయన ఆరోపించారు,కాంగ్రెస్ అంటేనే కరెంటు కరెంటు అంటేనే కాంగ్రెస్ అని ఆయన తెలిపారు ,రైతుల గురించి వ్యవసాయం ఉచిత కరెంటు తీసుకువచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని రాజగోపాల్ రెడ్డి చెప్పారు ,

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా ప్రతిపక్షం లేకుండా చేసి ఈరోజు అక్కడ కూర్చుని మీరు మాకు నీతులు చెబుతున్నారనీ ఆయన విమర్శించారు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క నాయకత్వంలో గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దడమే కాకుండా రాబోయే కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఎన్నో సంస్కరణలు తీసుకొస్తున్నామన్నారు,మిగులు బడ్జెట్ తో రాష్ట్రాన్ని అప్పచెప్పితే బ్రహ్మాండంగా పనిచేయాల్సింది పోయి ఆలోచన చేయకుండా ఎన్నో తప్పుడు నిర్ణయాలు తీసుకొని రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారన్నారు

మేం మంచి పనులు చేస్తుంటే ఫ్రస్టేషన్ కి గురవుతున్నారు మా మంత్రులు ,ముఖ్యమంత్రి ఓపికతో సమాధానం చెబుతున్నారు ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ దాచిపెట్టేది లేదు. ఆర్థిక విషయాలైనా కరెంటు విషయాలైనా ప్రజలకు తెలిపాల్సిన బాధ్యత మాపై ఉందనీ రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు

బిఆర్ఎస్ సభ్యులు మాట్లాడే పద్ధతి, విమర్శించే పద్ధతి, అవసరం ఉన్నా లేకున్నా బైకాట్ చేసే పద్ధతి చూశాక ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించకుండా చేస్తున్నారు

మీరంటే ప్రతిపక్షం లేకుండా చేశారు మేము ఆ పని చేయడం లేదు ప్రజలే మిమ్మల్ని వదిలిపెట్టి వెళ్తున్నారు. ఎందుకంటే మీ నాయకుడు లేడు ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే ఆలోచన మీకు లేదన్నారు ,మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంచోడు కాబట్టి 15 నెలల నుండి ప్రశాంతంగా పడుకున్నారు. లేకపోతే నిన్నటి వరకు ఒక లెక్క రేపటి నుండి ఇంకో లెక్క ఉంటది గుర్తుపెట్టుకోండి అని రాజగోపాల్ రెడ్డి అన్నారు ,మీరు చేసిన పాపాలు కడగాలంటే ఎవరో దేవుడు వస్తారు తొందరపడకండి అని చెప్పారు ,2014 నుండి 2024 వరకు మీరు మీ ప్రభుత్వ హయాంలో పోలీసులను, అధికారులను అడ్డం పెట్టుకొని ఏ రకంగా అరాచకం సృష్టించారో మాకు తెలుసు అన్నారు

అదే ఈ 15 నెలల కాలంలో మీరు ఎంత రెచ్చగొట్టినా మీ ట్రాప్ లో పడకుండా ఎంతో ప్రశాంత వాతావరణం నిలబెడు తున్నామన్నారు ,నీలాగా అధికారులను అడ్డం పెట్టుకొని పోలీసులను అడ్డం పెట్టుకొని పని చేయడం లేదు పనిచేయడం కూడా అంటూ బీఆర్ ఎస్ పార్టీ పై విరుచుకుపడ్డారు ,ఇది కాంగ్రెస్ పార్టీ ఒక కుటుంబ పార్టీ కాదు, ఒక ప్రాంతీయ పార్టీ కాదు ఇది ఒక జాతీయ పార్టీ..అత్యధిక డిమాండ్ ఉన్నా కూడా ఒక్కరోజు కూడా కరెంటు పోకుండా అందిస్తున్నాం ,యాదాద్రి పవర్ ప్లాంట్ విషయంలో గానీ ఇతర పవర్ ప్లాంట్ల విషయంలో గానీ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది రాబోయే 10 - 15 సంవత్సరాలకు సరిపడా ప్రణాళికలు తయారు చేసుకున్నామన్నారు ,కరెంట్ విషయంలో బాధ్యతాయుతంగా ముందుకు వెళ్తున్నాం,అప్పుడు పని చేసిన పోలీసు అధికారులు వీరి బారినపడి బలిపశులై విదేశాలకు పారిపోయారనీ ఆయన ఆరోపించారు ,మొత్తం అధికారాన్ని అడ్డం పెట్టుకొని అందరి ఫోన్లు టాప్ చేసి ఆఖరికి మునుగోడు ఉపయోగి ఎన్నికల్లో అత్యంతరం లేక ఫోన్ టాప్ చేసిన అధికారులందరూ అధికార దాహానికి బలైపోయారనీ రాజగోపాల్ రెడ్డి ఆరోపించారు ,అధికార దుర్వినియోగం అంటే ఈ భారత దేశ చరిత్రలో విఆర్ఎస్ పార్టీ పాలించిన పది సంవత్సరాల కాలంలో జరిగింది

అక్రమాలు దుర్మార్గాలు అవినీతి దోపిడీ అహంకారపూరిత పరిపాలన సాగింది అంటే భారతదేశ చరిత్రలో అది బిఆర్ఎస్ పార్టీ 10 ఏళ్ల పాలనలోనే జరిగిందనీ ఆయన విమర్శించారు,మొత్తం ప్రజాస్వామ్యం కూని చేయబడింది అంటే ఈ భారత దేశ చరిత్రలో అది బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో నే పోలీసులను పెట్టి బెదిరించి రైతులను తీసుకెళ్లి భూసేకరణ చేశారు. భూ నిర్వాసితులకు ఆర్ఎన్ఆర్ ప్యాకేజీ ఇవ్వకుండా పోలీసులను పెట్టి కాంట్రాక్టర్ల కోసం ప్రాజెక్టులు కట్టించారనీ ఆయన మండిపడ్డారు

పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో కోట్ల రూపాయల అక్రమ ఇసుక దందా, బలవంతంగా భూములు లాక్కుని రియల్ ఎస్టేట్ చేశారు ,ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత సామాజిక తెలంగాణ వైపు అడుగులు వేస్తోందనీ తెలిపారు ,వీలైతే ప్రజా ప్రభుత్వానికి సూచనలు ఇవ్వండి కానీ ప్రతిరోజు గొడవ చేయడం తగదు

ఈ సభ మీకు సొంతమా అని అడుగుతున్నారు.. మీ కాలంలో కనీసం ప్రతిపక్షం లేకుండా సభలో మాట్లాడకుండా గొంతు నొక్కేశారు

మేము ప్రజల పక్షాన మాట్లాడుతున్నాం ఇచ్చిన హామీలు నెరవేర్చే పనిలో మా ప్రభుత్వం పని చేస్తుంది ,చరిత్రలో ఎప్పుడైనా సరే ధర్మం గెలుస్తది, ధర్మం ఇక్కడుంది కాబట్టే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందనీ మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి సవివరంగా తెలిపారు,



# రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకునే వారి సమస్యలు పరిష్కరించాలి

***బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి విజ్ఞప్తి చేసిన బీసీ నేత జాజుల లింగంగౌడ్***

**హైదరాబాద్ వెలుతురు మార్చి 26:**

గతంలో 2017-2018 లో ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధికి దరఖాస్తు చేసుకున్నవారు ప్రస్తుతం వీరు రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ప్రయత్నిస్తే ఆల్రెడీ అప్లైడ్ అని చూపుతుందని దీనిని సవరించి వారి సమస్య పరిష్కరించాలని కోరుతూ మంత్రుల నివాసంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్, యువజన విభాగం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యామ్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతు గతంలో దరఖాస్తుదారులు నమోదు చేసిన వివరాలను అధికారులు తొలగించకపోవడం వల్ల ఆల్రెడీ అప్లైడ్ అనే సమస్య వస్తుందని దీనివల్ల నిరుద్యోగ యువత ఆందోళన చెందుతున్నారని కొత్త దరఖాస్తులు స్వీకరించని పక్షంలో లబ్ధిదారులు గతంలో చేసిన దరఖాస్తులనైనా పరిగణలోకి తీసుకోవాలని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

# రంగారెడ్డి జిల్లా నుండి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారికి మంత్రి పదవి ఇవ్వాలి

**రంగారెడ్డి జిల్లా వెలుతురు మార్చి 26:** జిల్లాకు మంత్రి పదవి ఇచ్చి అభివృద్ధి కి సహకరించాలని తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి గారిని మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారిని వేడుకొనుచున్నాము, జిల్లా ప్రజలకు, నేతలకు ఉక్కుల అశోక్ సంకేతలు ఇతర కొన్ని జిల్లాకు ఇద్దరు మరియు ముగ్గురు మంత్రులు ఉన్నారు కానీ రంగారెడ్డి జిల్లా కు ఒక మంత్రి కూడా అవసరం లేదా రంగారెడ్డి జిల్లా నుండి గెలిచినా ఒకే ఒక కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి రంగారెడ్డి జిల్లాకు మంత్రి పదవి ఇవ్వాలి, కార్యాచరణ సిద్ధం చేస్తున్నా ఉక్కుల అశోక్ ఉగాది పండుగ కు తీపి కబురు వస్తుంది అని ఆశిస్తున్నాము లేకుంటే నిరాహార దీక్ష వాల్ పోస్టర్ రిలీజ్ చేస్తాం, అసెంబ్లీ సమావేశాలు మరియు 10th క్లాస్ పరీక్షలు తర్వాత ఏప్రిల్ మొదటి వారములో నిరాహార దీక్ష, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ శేరిగూడ గ్రామములోని గాంధీ విగ్రహం ముందు దీక్ష, మల్ రెడ్డి రంగారెడ్డి గారికి మంత్రి పదవి ఇవ్వకుంటే ఆమరణ దీక్ష కు సిద్ధం తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ వైద్యుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు మరియు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి ఉక్కల అశోక్ మాట్లాడుతూ రాష్ట్రములో కాంగ్రెస్ పార్టీ అధికారములోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా రంగారెడ్డి జిల్లాకు మంత్రివర్యులు లెరని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు జిల్లా ప్రజలందరూ త్రీవ నిరుత్సాహములో ఉన్నారన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అధికారములోకి రావాలని ఎంతో కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు పార్టీ పదవులు నామినేట్ పదవులు రాక మరియు జిల్లాలోని ప్రజలందరూ జిల్లా అభివృద్ధి నోచుకోలేదని చాలా ఆందోళన చెందుతున్నారు రంగారెడ్డి జిల్లా అభివృద్ధి చెందాలంటే మాల్ రెడ్డి రంగారెడ్డి గారికి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు, జిల్లాకు మంత్రి పదవులు లేకుంటే రాబోయే స్థానిక లోకల్ బాడీ ఎన్నికలో ఇబ్బందులు కలుగుతాయాన్ని ప్రతి నాయకుడు కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు తెలంగాణ కు గుండె కాయ



లాంటి రంగారెడ్డి జిల్లాకు ఇప్పటి వరకు మంత్రి లేకపోవడం కూడ నిరుత్సహానికి గురించేస్తుందిన్నారు. జిల్లాలో ఏ సమస్య ఉన్న మంత్రి కి చెప్పాలంటే జిల్లాకు మంత్రి పదవి లేదన్నారు రంగారెడ్డి జిల్లా నుండి ఏకైక కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే గా గెలిచినా మల్ రెడ్డి రంగారెడ్డి గారికి మంత్రి పదవి ఇచ్చి జిల్లా ప్రజలకు ఉగాది పండుగ సందర్భంగా తీపి కబురు చెప్పాలని కోరుతున్నాం జిల్లా మంత్రి ఆధ్వర్యంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలో ప్రతి ఒకరికి అండగా ఉండి వారిని సర్పంచులుగా, ఏంపిటిసి లుగా, జెడ్పిటిసులుగా గెలిపించుకోవడానికి వెన్ను దండిగా ఉండి కృషి చేస్తామన్నారు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జిల్లాకు మంత్రి పదవి ఇవ్వాలి అన్నారు.

# ఘనంగా ధర్మ భిక్షం వర్ధంతి నిర్వహించిన గీత పనివారల సంఘం

- సూర్యాపేట జిల్లాకు ధర్మ బిక్షం పేరు పెట్టాలి

**సంస్థాన్ నారాయణపురం వెలుతురు మార్చి 26:** సూర్యాపేట జిల్లాకు బొమ్మగాని ధర్మబిక్షం పెట్టాలని గీతా పనివారాల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి పందుల యాదగిరి గౌడ్ అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో గీత పనివారాల సంఘం ఆధ్వర్యంలో ధర్మబిక్షం 14వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన విచ్చేసి విగ్రహానికి పూలమాల వేసి నివాళిలు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ముందు నిలబడి పోరాడిన వీరుడని కొనియాడారు. నల్గొండ జిల్లాలో పార్లమెంట్ సభ్యులుగా శాసన సభ్యులుగా ప్రాతినిధ్యం వహించి జిల్లాలోని వివిధ



సమస్యలపై పోరాటాలు చేశారు. కాబట్టి సూర్యాపేట జిల్లాకు ధర్మబిక్షం పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బద్దం యాదయ్య, నీళ్ల గాలయ్య,మొగుదాల సత్తయ్య, వీరమల్ల యాదయ్య, పాలకూర్ల సతీష్, నీళ్ల యాదయ్య, రాపర్తి బుచ్చయ్య, సిపిఐ నాయకులు బచ్చన గోని గాలయ్య, దుబ్బాక భాస్కర్, కలకొండ సంజీవ, చిలువేరు అంజయ్య, భీమనపల్లి గాలయ్య,బీసీ సంఘం నాయకులు వీరమల్ల కార్తీక్ గౌడ్, కొప్పు రామకృష్ణ, సంఘం నాయకులు కొండూరు వెంకటేష్, పెద్దగోని విష్ణు, చెదురుపల్లి రాజు, బొమ్మ గాని ఐటి పాముల అంజయ్య, విరమళ్ల శ్రీను, దూసరి నారాయణ,సుర్వి లింగస్వామి,అంతటి కృష్ణ, బద్దం బిక్షం,బత్తిని మల్లేష్, బొడిగే యాదయ్య,బొడిగే నర్సింహ,గొల్లురి సత్యనారాయణ, మెగావత్ రవి, నాను తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి క్రీడా పోటీలకు కల్వకుర్తి గురుకుల విద్యార్థులు

***అభినందించిన ప్రిన్సిపల్ డాక్టర్ నాగమణి, ఫిజికల్ డైరెక్టర్ సింధూజ***




**కల్వకుర్తి వెలుతురు మార్చి 26:** జాతీయ స్థాయి క్రీడా పోటీలకు కల్వకుర్తి మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈనెల 15,16 తేదీల్లో తెలంగాణ లోని హన్మకొండలో జరిగిన సీనియర్ టెన్నికాయిట్ చాంపియన్ షిప్ పోటీల్లో అత్యున్నత ప్రతిభ కనబరిచిన మమత, జాహ్నవి (9వ తరగతి) శ్రీనిధి ( 8వ తరగతి) ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సింధూజ తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన వీరు ఈనెల 26 నుంచి 29వ తేదీ వరకు ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్ నగరంలో జరిగే జాతీయ స్థాయి సీనియర్ టెన్నికాయిట్ చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొంటారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్. టి.నాగమణి, ఫిజికల్ డైరెక్టర్ సింధూజ మరియు సిబ్బంది అభినందించారు.

# నేడే ఉద్యోగుల భవిష్య విధి సంస్థ ఆధ్వర్యంలో అవగాహన శిబిరం

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 26** ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 27న జిల్లా అవగాహన శిబిరం, ఔట్రీచ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సహాయ పి.ఎఫ్. కమీషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27వ తేదీ ఉదయం 9 గం.ల నుండి సాయంత్రం 5.45 గం.ల వరకు జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సభ్యుల ఫిర్యాదుల పరిష్కార వేదికగా, సమాచార మార్పిడి నెట్వర్క్ ఔట్రీచ్ కార్యక్రమం ఉ పయోగపడుతుందని తెలిపారు. సభ్యులు, కార్మిక సంఘాలు, యజమానుల సంఘాలు వారి ఫిర్యాదులను పరిష్కరించుకోవడానికి, సూచనలు తెలుసుకోవడానికి జిల్లా అవగాహన శిబిరం, ఔట్ రీచ్ ప్రోగ్రామ్కు హాజరు కావాలని, తద్వారా సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.

# బిజెపి, బీఆర్ఎస్ నాయకులారా మీరు సోయిలో ఉండే మాట్లాడుతున్నారా..!?

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు గుండ్లపల్లి భరత్ గౌడ్
- ముక్కెర్ల మల్లేష్ యాదవ్ ల ఫైర్



**యాదగిరిగుట్ట , వెలుతురు న్యూస్, మార్చి 26:** ఏలాంటి ఆధారాలు లేకుండా నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్న బిఆర్ఎస్ బిజెపి నాయకులారా ఖబర్దార్ అంటూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్, ముక్కెర్ల మల్లేష్ యాదవ్ లు బిజెపి బిఆర్ఎస్ నాయకులను ఘాటుగా హెచ్చరించారు. మంగళవారం యాదగిరిగుట్టలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు ఎటువంటి ఆధారాలు లేకుండా నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఆరోపణలు చేసే ముందు అన్ని ఆలోచించుకోవాలని, ఆధారాలు ఉంటేనే ఆరోపణలు చేయాలని అన్నారు. యాదగిరిగుట్టలో ఓ పెట్రోల్ బంకు యజమాని వద్ద తాము డబ్బులు డిమాండ్ చేశామన్న బిజెపి , బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల ఆరోపణలో ఎలాంటి వాస్తవం లేదని ఖండించారు. యాదగిరిగుట్ట పట్టణంలోని మెయిన్ రోడ్డులో నిర్మిస్తున్న ఓ పెట్రోల్ బంకు యజమాని అక్కడ 33 ఫీట్ల రోడ్డు వదలాల్సి ఉండగా, రోడ్డును కబ్జా చేసి రోడ్డుకు అడ్డంగా గోడ నిర్మించారని అన్నారు. ఈ విషయమై తాము స్థానిక నాయకులుగా, మాజీ కౌన్సిలర్లుగా బాధ్యత కలిగిన స్థానిక నేతలుగా ఆయనను వివరణ అడిగామని తెలిపారు. కానీ ఆ పెట్రోల్ బంకు యజమాని నుండి ఎలాంటి డబ్బులు డిమాండ్ చేయలేదని అన్నారు. ఒకవేళ ఆయనను డబ్బులు డిమాండ్ చేస్తే దానికి సంబంధించిన ఆధారాలను బిజెపి బీఆర్ఎస్ నాయకులు బయటపెట్టాలని సవాల్ విసిరారు. నూతనంగా నిర్మిస్తున్న పెట్రోల్ బంక్ పక్కనుండి గల దారి నుండి వెళితే తనకు విలువైన రెండు ప్లాట్లు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్ తెలిపారు. తన ప్లాట్లకు లింక్ రోడ్డు, అప్రోచ్ రోడ్డు లేకుండా ఎందుకు చేస్తున్నారని ? ..మున్సిపల్ నుంచి మీకు అనుమతి ఉందా ? అని తాను నిలదీశానని గుండ్లపల్లి భరత్ గౌడ్ తెలిపారు. కానీ ఆ పెట్రోల్ బంకు యజమాని నుండి ఎలాంటి డబ్బులు డిమాండ్ చేయలేదని అన్నారు . కానీ బిజెపి నాయకులు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య ఎలాంటి ఆధారాలు లేకుండా తమ పైన ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. తాము స్థానిక నాయకులుగా బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్నామని యాదగిరిగుట్టలో ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి వస్తాయని అన్నారు. స్థానికులు ఎటువంటి సమస్యనైనా తమ వద్దకు వచ్చి ఆయా సమస్యలను పరిష్కరించుకుంటారని, స్థానికేతరులైన వారికి ఇక్కడి విషయాలు తెలియవని అన్నారు. తాము కొబ్బరి బొండాల షాపుల వద్ద మార్వాడి షాపుల వద్ద ఎలాంటి లావాదేవీలు జరపలేదని , ఇటువంటి వ్యవహారాలలో బిజెపి బీఆర్ఎస్ నాయకులు ఆరీ తేరి ఉంటారని విమర్శించారు. అందుకే వారు తమపై ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. వారికి ధైర్యం ఉంటే తమపై చేసిన ఆరోపణలు నిరూపించాలని లేకపోతే బహిరంగ క్షమాపణ చెప్పాలని అన్నారు. తమకు వ్యక్తిగతంగా, స్థానికంగా ఉన్న సమస్యలను కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎమ్మెల్యేకు అంటగట్టడం సరి అయింది కాదని అన్నారు . వారు ఇలాగే విమర్శలు చేస్తే ఇకపై సహించేది లేదని వారికి తగిన విధంగా బుద్ధి చెప్తామని హెచ్చరించారు. అవసరమైతే వారిని ఎక్కడ తిరగనివ్వమని ఎక్కడికక్కడ తమ కార్యకర్తలు అడ్డుకొని వారికి తగిన విధంగా బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఇకనైనా ఆధారాలు లేకుండా నిరాధార ఆరోపణలు చేయవద్దని సలహా ఇస్తున్నామని అన్నారు. అక్రమ మార్గంలో వెళ్లి సంపాదించడం బిజెపి, బిఆర్ఎస్ నాయకులకు వెన్నతో పెట్టిన విద్య అని, అలాంటివి తమ కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలియవని అన్నారు . యాదగిరిగుట్ట దేవస్థానం అభివృద్ధి పేరున 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ అనేక అవకతవకలకు, అక్రమాలకు పాల్పడిందని ఆరోపించారు. గతంలో కొండపైన వర్తక సంఘం అధ్యక్షునిగా ఉన్న కర్రె వెంకటయ్య ఒక్కో వ్యాపారి వద్దనుండి 2 లక్షల రూపాయల చొప్పున వ్యాపారుల వద్ద వసూలు చేశారని ఆరోపించారు. ఆ డబ్బులు ఏమయ్యాయో చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఇకనైనా బిజెపి నాయకులు , బిఆర్ఎస్ నాయకులు మాట్లాడే ముందు వెనుక ముందు ఆలోచించుకోవాలని లేకపోతే తాము వారికి తగిన విధంగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బందారపు భిక్షపతి గౌడ్, నాయకులు సుడుగు శ్రీనివాస్ రెడ్డి, ఎస్ డి సలీం , కలకుంట్ల శేఖర్ గౌడ్ ,గౌలికార్ రాజేష్, బూడిద మధు బూడిద భాస్కర్ రాజు నేత మిట్ట రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# తాగు మరియు సాగునీటి సమస్యలు పరిష్కరించండి

**జిల్లా కలెక్టరుకు రాచాల వినతి**



**వనపర్తి జిల్లా వెలుతురు మార్చి 26:** జిల్లాలో తాగు మరియు సాగునీటి సమస్యలపై దృష్టి సారించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి గారిని కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా చేపట్టిన మార్నింగ్ వాక్ కార్యక్రమంలో స్థానిక ప్రజలు మరియు రైతుల నుంచి మాకు అనేక విజ్ఞప్తులు వస్తున్నాయన్నారు. సోమవారం ఏదుల మండల కేంద్రంలో పర్యటించామని ఆ సందర్భంగా విద్యార్థులు, ప్రజలు త్రాగునీటి సమస్యను తమ దృష్టికి తెచ్చారన్నారు. వారానికి ఒకసారి కూడా మంచినీరు రావడంలేదని, దీంతో చాలా అవస్థలు ఎదుర్కొంటున్నామని వారు చెప్పారన్నారు. వర్షాలు సంవృద్ధిగా కురిసినా... అధికారుల నిర్లక్ష్యం, ప్రణాళిక లేని కారణంగా తాగునీటి సమస్య ఏర్పడిందన్నారు. పక్కనే ఏదుల రిజర్వాయర్ ఉన్నప్పటికీ తాగునీటికి అవస్థలు పడటం చూస్తుంటే అధికారుల నిర్లక్ష్యం తెలుస్తుందన్నారు. జిల్లాలోని రైతులు అధికంగా వరిని సాగుచేస్తున్నారని, పంట చివరి దశలో నీరు అందక రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అవేదన వ్యక్తం చేశారు. కావున కలెక్టర్ గారు వెంటనే అధికారులతో సమీక్ష జరిపి తాగు మరియు సాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. స్పందించిన కలెక్టర్ సంబధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని చెప్పినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి వనపర్తి పట్టణ అధ్యక్షులు దేవర శివ, రాఘవేందర్, మ్యాదరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# కోనోకార్పస్ చెట్లను తొలిగించి ప్రజలను రక్షించండి

## - ఎస్టీ మోర్చా వైస్ ప్రెసిడెంట్....



**జహీరాబాద్ వెలుతురు మార్చి 26:** కోనోకర్పస్ చెట్లను తొలగించి ప్రజలు క్యాన్సర్ భారీ నుండి రక్షించాలని మొగుడంపల్లి మండలం ఎస్టీ మోర్చా వైస్ ప్రెసిడెంట్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోనోకార్పస్ చెట్లతో ప్రజలకు క్యాన్సర్ ప్రభలే అవకాశం ఉందని, వాటిని తొలగించాలన్నారు. గత ప్రభుత్వ పాలనలో కోనోకార్పస్ చెట్లను ఎక్కువగా నాటారని, అవి కేవలం ఆక్సిజన్ పీల్చుకొని కార్బన్ డై ఆక్సైడ్ వదులుతాయన్నారు. ప్రజలు క్యాన్సర్ భారీన పడకుండా ఉండాలంటే మొగుడంపల్లి మండల కేంద్రంలో ఉన్న కోనోకార్పస్ చెట్లను తొలగించి ప్రజలను రక్షించాలని వారు ప్రభుత్వానికి కోరారు.

# మహేష్ హత్యకేసులో నిందితులు అరెస్టు

## - సీఐ వినోద్ కుమార్

- ఆరుగురు నిందితులు- వారి నుంచి పలు ఆధారాలు స్వాధీనం



**వెలుతురు, ఎల్ బి నగర్, మార్చి 26:** రంగారెడ్డి జిల్లా ఎల్ బి నగర్ నియోజక వర్గం పరిధిలోని శివ గంగా కాలనీ లో ఈ నెల 23 న పాత కక్షలతో బొడ్డు మహేష్ అనే వ్యక్తిని హత్య చేసిన 6 గురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు, వారిని రంగారెడ్డి కోర్టు లో హాజరు పరిచి రిమాండ్ కు పంపించామని సీ ఐ వినోద్ కుమార్ తెలిపారు, ఈ కేసులో అరెస్టు అయిన వారిలో నాగార్జున, సందీప్,రాము,రాకేష్, ఓంకార్ మరియు పురుషోత్తం లున్నారనీ సీఐ వినోద్ కుమార్ తెలిపి నిందితుల నుండి బైక్, కారు, గొడ్డలి మరియు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

# శ్రమ దోపిడీకి గురవుతున్న ఉపాధి హామీ కూలీలు

- రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలి
- బి కె యం యు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్



**కరీంనగర్ వెలుతురు మార్చి 26:** ఉపాధి హామీ కూలీలు రోజు వారి పనికి సరైన కూలీ రావడం లేదని, శ్రమ దోపిడీకి గురవుతున్నారని,రోజు వారి కూలీ 600 రూపాయలు ఇవ్వాలని బి కె యం యు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం రోజున కరీంనగర్ రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో ఉపాధి హామీ కూలిలను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న బడుగు బలహీన వర్గాలకు చేతినిండా పని కల్పించి వారిని ఆర్థికంగా ఆదుకువాలనే ఉపాధి హామీ పథకం లక్ష్యం నెరవేరడం లేదని,కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయంపులు పెంచాలని, జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి పని కల్పించాలని, కూలీలకు కోలుతలు పెట్టి పని చేయించడం ద్వారా పని ప్రేదేశాల్లో భూములు గట్టి పడడం వల్ల రోజు వారి కూలీ కేవలం వంద రూపాయలు పడుతున్నాయని దింతో కూలీలు శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొలతలు నిబంధన లేకుండా ప్రతి రోజు కూలీ 600 రూపాయలు చెల్లించాలని, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు అయిన త్రాగునీరు, నీడ సౌకర్యం, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ల పంపిణి, ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు.పని ప్రదేశం కిలో మీటర్ దూరం దాటితే రవాణా సౌకర్యం కల్పించాలని, పార, గడ్డ పార పదును వేయడానికి డబ్బులు చెల్లించాలని, 200 రోజులు పని కల్పించాలని, ఉపాధి కూలీలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, పని గ్యారంటీ చట్టాన్ని అమలు చేయాలని సృజన్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ శ్రీనివాస్, రాజయ్య, మల్లేశం, రజిత, కవిత, రాజేశ్వరి, విజయ, కనుకవ్వ, లక్ష్మి, శోభరాణి తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు మార్చి 26:** రంజాన్ పండుగను పురస్కరించుకొని ముందస్తుగా నగరంలో పలు ప్రాంతాలలో ముస్లిం సోదరులు ఇఫ్తార్ విందులో ఏర్పాటు చేస్తారు అందులో భాగంగా బుధవారం రాత్రి హిమాయత్ నగర్ డివిజన్లో హిమాయత్ నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అఖిల్ అహ్మద్ కాంగ్రెస్ మైనార్టీ సీనియర్ లీడర్ జక్కీ హుస్సేన్ నవాబ్ ముజయద్ అలంఖాన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు హాజరైన టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ వినోద్ రెడ్డి హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ కార్పొరేటర్ విజయ రెడ్డి నిరంజన్, ఇలియాస్, తదితరులు పాల్గొన్నారు.





# కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

● అనంత చంద్రశేఖర్ గౌడ్, కొరిమి ఓంకారం



**చండూర్ వెలుతురు మార్చి 26:** చండూర్ మండల తహసీల్దార్ ఆఫీస్ నందు చండూరు మండల మరియు పట్టణ 52 మంది కల్యాణ లక్ష్మీ లబ్ధిదారులకు చెక్కులను పంపినీ చేసిన తహసీల్దార్ దశరథ నాయక్ కార్యక్రమంలో పాల్గొన్న చండూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొరిమి ఓంకారం,మార్కెట్ వైస్ ఛైర్మెన్ పోలు వెంకట్ రెడ్డి, తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, కోడి శ్రీనివాసులు, సీపీఐ మండల కార్యదర్శి నల్పరాజు సతీష్,మాజీ సర్పంచులు నల్లగంటి మల్లేశం,అబ్బనబోయిన లింగయ్య, బొమ్మరబోయిన సైదులు, భూతరాజు ఆంజనేయులు, పడసనబోయిన యాదయ్య, కారింగు రామ్మూర్తి, భూతరాజు దశరథ, కడారి లక్ష్మణ్, ఇరిగి రాజు, మైపాల్ రెడ్డి , జూలురు వెంకటేశం, ఇరిగి వెంకటేశం,కన్నెబోయిన నాగరాజు,సంగేపు శ్రీను, తదితరులు పాల్గొన్నారు

# కమిటీలో చేరేందుకు దరఖాస్తుల స్వీకరణ

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 26** జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ఎస్.సి./ఎస్.టి., పి.సి.ఆర్/పి.ఓ.ఎ. యాక్ట్-1989 నందు కేటగిరి-ఎఫ్ ఐదుగురు అనధికార సభ్యులు షెడ్యూల్డ్ కులముల / షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారు సభ్యత్వం కొరకు, కేటగిరి-జి నందు ముగ్గురు నాన్ అఫిషియల్ సభ్యులు స్వచ్ఛంద సంస్థలతో సంబంధాన్ని కలిగి ఉన్న ఎస్.టి., ఎస్.టి.లు కాకుండా ఉన్న జిల్లాకు చెందిన వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత గల వారు తాము చేసిన సేవా కార్యక్రమాలతో కూడిన ఆధారాలు పేపర్ క్లిప్పింగ్లు, ఫోటోలు, స్వచ్ఛంద సేవా సంస్థలకు చేసిన సేవలతో కూడిన ఆధారాలతో ఏప్రిల్ 2వ తేదీ సాయంత్రం 5 గం?ల లోగా జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని, కమిటీ నందు ఎన్నికైన సభ్యులకు ఎలాంటి పారితోషికం / టి.ఎ. / డి.ఎ.లు ఉండవని తెలిపారు.

# తూటాల్లా మాటలు ..!!
# రాజకీయ మంటలు...!?

- యాదగిరిగుట్టలో హీటెక్కిన పాలిటిక్స్
- కాంగ్రెస్ నాయకుల పై బిజెపి , బిఆర్ఎస్ నాయకుల తీవ్ర ఆరోపణలు
- ఆరోపణలను గట్టిగా తిప్పి కొట్టిన కాంగ్రెస్ నేతలు
- స్థానిక , స్థానికేతర నాయకులు అనే అంశంపై రాజుకున్న వివాదం
- పోలీస్ స్టేషన్ లో ఆయా పార్టీల నేతల పరస్పర ఫిర్యాదులు
- ధర్నాలు, రాస్తారోకోలతో అట్టుడుకుతున్న యాదగిరిగుట్ట రాజకీయాలు




( పుట్ట హనుమంత్)

**వెలుతురు, యాదగిరిగుట్ట, మార్చి 26**

యాదగిరిగుట్టలో కాంగ్రెస్ నాయకులపై బిజెపి ,బీఆర్ఎస్ నాయకుల తీవ్ర ఆరోపణలతో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. తిరిగి కాంగ్రెస్ నాయకులు కూడా అంతే ఘాటుగా బిజెపి , బీఆర్ఎస్ నాయకుల పై విరుచుకు పడడంతో పాటు బిజెపి బిఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ నేతలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీనికి ప్రతిగా కాంగ్రెస్ నేతలపై కూడా బిజెపి బిఆర్ఎస్ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు అందజేశారు. ఇలా వరుసగా ఆరోపణలు, ప్రత్యారోపణల తో పాటు , వ్యవహారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదుల వరకు వెళ్లడంతో యాదగిరిగుట్టలో రాజకీయ మంటలు ఎగసిపడుతున్నాయి.

ఇటీవల యాదగిరిగుట్టలో బిజెపి పట్టణ అధ్యక్షుడు కర్రే ప్రవీణ్ కుమార్ సహచర బిజెపి నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆ సమావేశంలో ఆయన ఇద్దరు కాంగ్రెస్ నాయకుల పై తీవ్రమైన ఆరోపణలు చేశారు. నూతనంగా నిర్మాణం అవుతున్న ఓ పెట్రోల్ బంక్ యజమాని నుండి కాంగ్రెస్ నాయకులు డబ్బులు డిమాండ్ చేశారని ఆయన తీవ్రమైన ఆరోపణలు చేశారు. దీంతో కాంగ్రెస్ నాయకులు యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ లో బిజెపి పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ పై ఫిర్యాదు చేశారు. కర్రె ప్రవీణ్ ఎలాంటి ఆధారాలు లేకుండా తమపై తీవ్రమైన ఆరోపణలు చేశారని ఆయన పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు అందజేశారు. మరునాడు బిఆర్ఎస్ నాయకులు కూడా విలేకరుల సమావేశం నిర్వహించి కాంగ్రెస్ నాయకులపై తీవ్రమైన ఆరోపణలు చేశారు. పెట్రోల్ బంక్ యజమాని నుండి డబ్బులు డిమాండ్ చేయడంతో పాటు తోపుడు బండ్ల వ్యాపారుల నుండి కూడా వారు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని రకరకాల తీవ్రమైన ఆరోపణలు చేశారు. దీంతో ఒక్కసారిగా రాజకీయ వాతావరణం వేడెక్కింది. దీనికి ప్రతిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సమావేశం ఏర్పాటు చేసి బిజెపి, బిఆర్ఎస్ నాయకులపై విరుచుకుపడ్డారు . స్థానికేతరులైన కొందరు నాయకులు స్థానికులమైన తమపై ఎలాంటి ఆధారాలు లేకుండా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు . స్థానిక సమస్యలు స్థానిక నాయకులకే తెలుస్తాయని స్థానికేతర నాయకులకు ఎలా తెలుస్తాయంటూ కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. దీంతో స్థానిక స్థానికేతర నాయకులు అనే అంశం వివాదంగా మారుతోంది. దీనికి స్పందించిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్రే వెంకటయ్య మాట్లాడుతూ యాదగిరిగుట్టలో 70 శాతం మంది స్థానికేతరులే ఉన్నారని, కాంగ్రెస్ నాయకులపై వచ్చిన ఆరోపణల గురించి తమ ప్రశ్నిస్తే తమను స్థానికేతరులు అంటూ వ్యవహారాన్ని పక్కదోవ పట్టిస్తున్నారనీ కర్రె వెంకటయ్య విమర్శించారు. తమను బెదిరిస్తే బెదరబోమని, కేసులు పెడితే భయపడబోమని అన్నారు. మరోవైపున తమపై చేసిన ఆరోపణలకు బిజెపి, బీఆర్ఎస్ నాయకుల దగ్గర ఆధారాలు ఉంటే బయటపెట్టాలని స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్, ముక్కెర్ల మల్లేష్ యాదవ్ లు డిమాండ్ చేశారు. గుండ్లపల్లి భరత్ గౌడ్ మాట్లాడుతూ తనకు విలువైన రెండు ప్లాట్లకు వెళ్లాల్సిన దారికి అడ్డంగా పెట్రోల్ బంకు యజమాని గోడ అడ్డుగా కట్టడం వల్ల ఆ గోడను తొలగించాలని కోరామని అన్నారు. అక్కడ ఉండాల్సిన రోడ్డు గురించి మాత్రమే మాట్లాడామని మున్సిపాలిటీ నుంచి ఆయనకు ఎలాంటి అనుమతులు ఉన్నాయో ఆరా తీశామని అన్నారు . అంతేకానీ ఆయన వద్ద నుండి ఎలాంటి డబ్బులు డిమాండ్ చేయలేదని వారు స్పష్టం చేశారు. బిజెపి , బిఆర్ఎస్ నాయకుల దగ్గర ఆధారాలు ఉంటే బయట పెట్టాలని, ఆధారాలు లేకుండా నిరాధారమైన ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని కాంగ్రెస్ నేతలు హెచ్చరించారు. అనవసరమైన విషయాల్లోకి , ప్రతి విషయంలోకి తమను అకారణంగా లాగడం వారికి సరైంది కాదని హితవు పలికారు. బిజెపి, బీఆర్ఎస్ నాయకులపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు ప్రకటించారు .

కాంగ్రెస్ నాయకులు తమను ఇష్టం వచ్చినట్లు విమర్శించడాన్ని నిరసిస్తూ, తమపై పోలీస్ స్టేషన్ లో కేసులు పెట్టడానికి నిరసనగా బిజెపి, బిఆర్ఎస్ నాయకులు వేరువేరుగా యాదగిరిగుట్టలో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన లు నిర్వహించారు. బిజెపి బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున కార్యకర్తలతో కలిసి బస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. మొదటగా బిజెపి నాయకులు రాస్తారోకో కి దిగారు. కొద్దిసేపటికి బిఆర్ఎస్ నాయకులు కూడా ర్యాలీగా అక్కడికి చేరుకొని వారితోపాటు రాస్తారోకో నిర్వహించారు. దీంతో పోలీసులు అక్కడికి చేరుకొని ఇరువర్గాల వారిని అక్కడ నుంచి పంపించి వేశారు. అనంతరం బిఆర్ఎస్, బిజెపి నాయకులు వేరువేరుగా యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ కు చేరుకొని కాంగ్రెస్ నేతలపై వారు కూడా ఫిర్యాదు చేశారు. దీంతో కాంగ్రెస్ పార్టీ నాయకులకు, బిజెపి బీఆర్ఎస్ నాయకుల మధ్య రాజకీయ వేడి రాజుకుంది. ఇలా ఒకరిపై ఒకరు ఆరోపణలు, ప్రతి ఆరోపణలు చేసుకుంటూ తీవ్రమైన విమర్శలకు దిగడంతో రాజకీయంగా కలకలం రేకెత్తుతోంది. స్థానిక ఎన్నికలు మరికొద్ది నెలల్లో జరగనున్నాయి అనగా యాదగిరిగుట్టలో రాజకీయ వేడి అప్పుడే రాజుకోవడంతో అంతా ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. కాగా బిజెపి నాయకులు తమపై కాంగ్రెస్ నేతలు పోలీస్ స్టేషన్లో కేసులు పెట్టిన విషయమై తమ రాష్ట్ర నాయకత్వం దృష్టికి, ముఖ్యంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకెళ్లేందుకు బిజెపి నేతలు ముమ్మరంగా ప్రయత్నం చేస్తున్నారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ గురువారం యాదగిరిగుట్ట కు చేరుకొని స్థానిక బిజెపి నాయకులతో కలిసి బస్టాండ్ వద్ద రాస్తారోకో లో పాల్గొన్నారు . బిజెపి యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షుడు కర్రే ప్రవీణ్ పై కాంగ్రెస్ నాయకులు కేసు పెట్టడంపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. కేసులకు తాము భయపడేది లేదని అంతే దీటుగా కాంగ్రెస్ నాయకులను ఎదుర్కొంటామని బిజెపి జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ ప్రకటించారు. మరోవైపున బిఆర్ఎస్ నాయకులు కూడా తమ రాష్ట్ర నాయకుల దృష్టికి , ప్రధానంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లేందుకు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్రే వెంకటయ్య తదితరులు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. దీంతో యాదగిరిగుట్టలో రాజుకున్న రాజకీయ వేడి రాష్ట్రస్థాయిలో ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందో అనే చర్చ సర్వత్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది. స్థానికంగా రగులుతున్న రాజకీయ పోరులోకి రాష్ట్రస్థాయి నేతలు కూడా దిగుతారా ? వారు ఇక్కడి రాజకీయాలపై స్పందిస్తే పరిణామాలు ఎలా ఉంటాయి ? అనే చర్చ ముమ్మరంగా జరుగుతోంది. ఇక ఇక్కడి రాజకీయ పరిణామాలు ఎప్పుడు ఈ మలుపు తిరుగుతాయో అనే చర్చ జోరుగా సాగుతోంది. స్థానిక రాజకీయ పరిణామాలు ఆయా పార్టీల్లో నే కాకుండా స్థానికంగా అంతటా తీవ్రమైన ఉత్కంఠత ను రేకెత్తిస్తోంది.



బుధవారం హైదరాబాదులోని మగ్దుం భవన్ లో నూతన ఎమ్మెల్సీగా ఎన్నికైన నెల్లికంటి సత్యం గారిని సన్మానిస్తున్న వెలగల గూడెం గ్రామవాసి ప్రముఖ వ్యాపారవేత్త సురిగి వెంకటేశం గౌడ్, తీర్పార్ వెంకటేశ్వర్లు యాదవ్, ఈదులకంటి కైలాసం గౌడ్ **మునుగోడు వెలుతురు మార్చి 26:**

# మహిళలు సమాజంలో వారికి ఉన్న హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి అర్పిత మారంరెడ్డి




**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 26** నేటి సమాజంలో మహిళలు వారికి ఉన్న హక్కుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి అర్పిత మారంరెడ్డి అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో భేటి బచావో- భేటి పడావో, జిల్లా మహిళా సాధికారత కేంద్రం, జిల్లా మహిళ, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి మెంటల్ హెల్త్ అండ్ లీగల్ రైట్స్ అవగాహన కార్యక్రమనికి జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ ఉప వైద్యాధికారి డా. అనిత లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు తమకు ఉన్న హక్కుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. నేటి సమాజంలో స్మార్ట్ ఫోన్ వాడకం పెరగడం వలన మానవ సంబంధాలు బలహీనపడుతున్నాయని, ఎక్కువ సమయాన్ని వృధా చేస్తూ సమస్య ఎదురైనప్పుడు ఎవరికి చెప్పుకోకుండా మానసిక ఒత్తిడి గురవడం, తొందరపాటు నిర్ణయాలు తీసుకొని చాలా మంది జీవితాలు కోల్పోతున్నారని అన్నారు. స్మార్ట్ ఫోన్ వాడకం తగ్గించి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, యోగ, వ్యాయామం వంటివి అలవాటు చేసుకోవాలని తెలిపారు. మానసిక ఒత్తిడికి గురైనప్పుడు సహాయం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన హెల్ప్ నంబర్.14416ను సంప్రదించాలని తెలిపారు. పని ప్రదేశాలలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఇంటర్నల్ కంప్లయింట్ కమిటీలు, లోకల్ కంప్లయింట్ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎలాంటి ఇబ్బంది ఎదురైనా ఫిర్యాదు చేయాలని తెలిపారు. మహిళా ఉద్యోగులు భద్రత కలిగిన వాతావరణంలో పని చేసే విధంగా చట్టాలు తోడ్పడతాయని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహిళల కోసం మానసిక సమస్యలు, న్యాయ హక్కులకు సంబంధించి మెంటల్ హెల్త్ అండ్ లీగల్ రైట్స్ వంటి కార్యక్రమం నిర్వహించడం చాలా మంచి విషయమని అన్నారు. మానసిక ఒత్తిడి, ఉపశమనాలకు సంబంధించి ఈ కార్యక్రమంలో తెలుసుకున్న విషయాలను సద్వినియోగం చేసుకోవాలని, చట్టాలపై పెంపొందించుకున్న అవగాహనను మరింత మందికి తెలియజేయాలని, సురక్షితమైన సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు. మార్పు ప్రతి ఒక్కరి నుండి మొదలవ్వాలని తెలిపారు. మానసిక వైద్య నిపుణులు డా. సునీల్ మహిళలు ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడి, తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పి.ఓ.ఎన్.సి.డి. డా. ప్రసాద్, మోటివేషనల్ స్పీకర్ మధుకర్, ఐ.సి.డి.ఎస్.



సి.డి.పి.ఓ.లు, సూపర్వైజర్లు, వైద్యాధికారులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఆర్.పి.లు, సంబంధిత శాఖల అధికారులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.




## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

- 5 సిసి కెమెరాలను ప్రారంభించిన జైపూర్ ఏసిపి





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 26**

నేరాల నియంత్రణ, కేసులు ఛేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు అన్నారు. జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పొన్నూరు క్రాస్ వద్ద కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ఏర్పాటు చేసిన సోలార్ ఆటోమేటిక్ 5 సీసీ కెమెరాలను జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. . ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా వంద మంది పోలీస్ సిబ్బందితో సమానమని, సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు నియంత్రణ చేయవచ్చని అన్నారు . పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని, గ్రామాల్లో విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. యువత అసాంఘీక కార్యాకలాపాలకు దూరంగా ఉండాలని, గంజాయికి అలవాటు పడి బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దని అన్నారు. పోలీస్ వారు నిరంతరం పెట్రోలింగ్, విషబుల్ పోలీసింగ్ నిర్వహించడం జరుగుతుంది అన్నారు. మహిళలకు, బాలికలకు ఏమైనా ఇబ్బందులు తలేత్తితే డయల్ 100, స్థానిక పోలీస్ వారిని సంప్రదించాలని సూచించారు. సిసి కెమెరాలు ఏర్పాటుకు సహకరించిన వారిని ఏసిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో జైపూర్ ఎస్ఐ శ్రీధర్, యువకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఒకే దేశం- ఒకే ఎన్నిక"తో దేశాభివృద్ధి

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 26**



దేశమంతా ఒకే సారి ఎన్నికలు జరిగితే ఎన్నికల వ్యయం తగ్గి దేశం అభివృద్ధి చెందుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ జడ్పీటిసి సభ్యులు కొయ్యల ఏమాజి అన్నారు. ఈ రోజు ఒకే దేశం ఒకే ఎన్నిక కార్యక్రమం కన్నెపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు రామయ్య యాదవ్, భీమిని మండలంలోని మల్లిడి గ్రామంలో కొంక సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ఏమాజి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఏమాజి మాట్లాడుతూ దేశంలో ఎన్నికల వ్యయం 4.30 లక్షల కోట్లు అవుతున్నదని, ప్రతి సారి ఎన్నికలు జరిగితే ప్రజా ధనం వృధా అవుతున్నదని తెలిపారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందకుండా నష్టపోతున్నారని తెలిపారు. ప్రతిపక్షాలు తమ ఉనికి పోతుందని ఒకే దేశం ఒకే ఎన్నికలను వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. ప్రజలు ఈ అంశాలన్నింటినీ గమనించి వారికి బుద్ధి చెప్పి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు రామయ్య యాదవ్, కొంకా సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి గోవర్ధన్, సీనియర్ నాయకులు కేశవరెడ్డి, అజ్మీర శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రావణ్ కుమార్, కాన్నేపల్లి మాజీ సర్పంచ్ పుల్లూరి రాజయ్య, బతిని రమేష్ , వెంకటేష్, శేఖర్, కంక శ్రీనివాస్ , విజయ్, శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి లో కూతురితో తండ్రి అసభ్య ప్రవర్తన




**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 26**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో కన్న తండ్రి కషాయిగా మారాడు కన్న కూతురుతో అసభ్యకరంగా ప్రవర్తించి కూతుర్ని లైంగికంగా దీనిపై మందమరి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా స్థానిక ఎస్సై ఫిర్యాదు స్వీకరించి దర్యాప్తులో భాగంగా కూతురి పట్ల అసభ్యంగా ప్రవర్తించిన తండ్రిపై పోక్సో కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు మందమర్రి SI రాజశేఖర్ తెలిపారు. యాపల్ ఏరియాకు చెందిన సతీశ్ తన 15 ఏళ్ల కూతురు పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. అడ్డుకోబోయిన భార్యను చేతులు, కర్రతో బాదాడు. దీంతో ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చినట్లు SI వెల్లడించారు.

## రంజాన్ తోఫాలను అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 26**

బెల్లంపల్లి పట్టణంలోని జామా మసీదులో, ముస్లిం సోదర సోదరీమణులకు, ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఎం ఏ నయీమ్, మాజీ కోఆప్షన్ సభ్యులు నిజాముద్దీన్, కాంగ్రెస్ సేవాదళ్ మాజీ జిల్లా అధ్యక్షుడు బండి రాము, మైనారిటీ నాయకులు ఎండి కాజా పాషా, ఆధ్వర్యంలో రంజాన్ తోఫాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఈక్రముద్దీన్, ఎండి జావేద్, ఇమ్ము, ఇలియాస్, తదితర ముస్లింలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులు, ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.

# నకిలీ పత్తి విత్తనాలపై పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 26**



జిల్లాలో నకిలీ పత్తి విత్తనాల విక్రయం, కొనుగోలుపై పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో వ్యవసాయ, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులతో నకిలీ పత్తి విత్తనాలను అరికట్టడంపై ఏర్పాటు చేసిన సమావేశానికి డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా వ్యవసాయ అధికారి కల్పన లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నకిలీ పత్తి విత్తనాలను అరికట్టడంపై పటిష్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో నకిలీ పత్తి విత్తనాల వినియోగం వలన కలిగే నష్టాలను రైతులకు అవగాహన కల్పించడంతో పాటు నకిలీ పత్తి విత్తనాలను సరఫరా చేసే దళారులు, విక్రయదారులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలాలలో, గ్రామాలలో పోలీసు, రెవెన్యూ, వ్యవసాయ శాఖల సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, లైసెన్స్ కలిగిన విత్తన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనేలా రైతులకు వివరించాలని తెలిపారు. నకిలీ పత్తి విత్తనాలతో పట్టాదారు, కౌలు రైతులు పంట సాగు చేసినట్లయితే ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు నిలిపివేయడం జరుగుతుందని, దళారులపై పి.డి. యాక్టు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో దళారులు ఎవరైనా విడిగా పత్తి విత్తనాలు విక్రయించినట్లయితే పోలీసు సిబ్బందికి సమాచారం అందించాలని తెలిపారు. హెచ్.టి. కాటన్ సాగు చేసిన రైతులు గ్లైఫోసేట్ కలుపు మందు పిచికారీ చేయడం ద్వారా భూసారం తగ్గుతుందని, క్యాన్సర్ వ్యాధి వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. పోలీసు, రెవెన్యూ, వ్యవసాయ శాఖల సిబ్బందితో బృందాలు ఏర్పాటు చేసి విస్తృత స్థాయి తనిఖీలు నిర్వహించాలని, బస్టాండ్, రైల్వేస్టేషన్, జిల్లా సరిహద్దు ప్రాంతాలలో చెక్పోస్టుల వద్ద తనిఖీలు చేపట్టాలని తెలిపారు. దళారులు ఇతర రాష్ట్రాల నుండి నకిలీ విత్తనాలను తీసుకువచ్చి మోసానికి పాల్పడుతున్నారని, రైతులు లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద మాత్రమే నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసి పంట సాగు చేసి అధిక లాభాలు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశిల్దార్లు, ఎ.డి.ఎ.లు, ఎస్.ఐ.లు, మండల వ్యవసాయ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక చర్యలు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 26**



జిల్లాలో భూ సంబంధిత సమస్యల పరిష్కారం కొరకు జిల్లా, సబ్-డివిజన్, మండల స్థాయిలలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ. భాస్కర్తో కలిసి మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు, బెల్లంపల్లి, జైపూర్ ఎ.సి.పి.లు, తహశిల్దార్లు, పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సంబంధిత సమస్యల పరిష్కారం కొరకు సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయి కమిటీలో తహశిల్దార్, ఎస్.హెచ్.ఓ.ల పరిధిలో నివాస ప్రాంతాలు, నిర్మాణ అనుమతులు, సరైన అనుమతులు లేని అక్రమ కట్టడాలపై ప్రత్యేక అధికారులైన మండల పంచాయతీ అధికారి, మున్సిపల్ కమీషనర్ల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించి రిజిస్టర్ వివరాలు నమోదు చేసి గ్రీవెన్స్ నంబర్ కేటాయించాలని, దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారించాలని, కనీసం 15 రోజులు, గరిష్టంగా 21 రోజులలోగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. కోర్టులో పరిష్కారమయ్యే సమస్యలపై సంబంధిత అర్జీదారులకు అవగాహన కల్పించి తగు సూచనలు చేయాలని తెలిపారు. సబ్-డివిజన్ స్థాయిలో రాజస్వ మండల అధికారి, ఎ.సి.పి.ల పరిధిలో మండల స్థాయి కమిటీ పనితీరును 15 రోజులకు ఒకసారి పరిశీలించి సమస్యల పరిష్కారంలో మండల కమిటీకి తగు సూచనలు చేయాలని, డివిజన్ స్థాయిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత మండల స్థాయి కమిటీకి సిఫారసు చేసి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా స్థాయి కమిటీలో జిల్లా కలెక్టర్, డి.సి.పి.ల పరిధిలో మండల, సబ్-డివిజన్ స్థాయి దరఖాస్తుల ప్రక్రియపై సమీక్షించి దరఖాస్తుల పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను కమిటీల ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. అనంతరం మండల, సబ్-డివిజన్ కమిటీల వారిగా వచ్చిన దరఖాస్తులు, తీసుకున్న చర్యలపై సమీక్షించారు. 20-30 సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కారం అవుతున్నాయని, వయోవృద్ధుల సంబంధిత దరఖాస్తులు అధికంగా వస్తున్నాయని, ఒంటరి మహిళ, దివ్యాంగుల సంబంధిత దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. డి.సి.పి మాట్లాడుతూ బెల్లంపల్లి ఏరియాలో సింగరేణి, రెవెన్యూ సంబంధించిన భూసమస్యలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, సింగరేణి అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరగా పరిష్కరించేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కల్వారి చర్చ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.








**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 26**

రక్తదానం చేసేందుకు మంచిర్యాల జిల్లాలో మరింత మంది రక్తదాతలు ముందుకు రావాలని, జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ గౌరవ అధ్యక్షులు, కుమార్ దీపక్ అన్నారు. బుధవారం సోమగూడెం సమీపంలోని, కల్వరి చర్చ్ ఆవరణలో ప్రవీణ్- షారోన్, ఫౌండేషన్ ఆధ్వర్యంలో, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వారి సహాయంతో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి, ముఖ్య అతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, జిల్లాలో తల సేమియా, సికిల్ సెల్, రోడ్డు ప్రమాద బాధితులకు, గర్భిణీ స్త్రీలకు, గ్రామీణ ప్రాంతాలలో రక్తహీనతతో బాధపడే వారు, మన జిల్లాలోనే అధికమని, అందుకే రక్తమనేది, మనం తయారు చేస్తే అయ్యేది కాదని, అందుకే, పై వారందరికీ రక్తం అందించడానికి, ప్రస్తుతం అందిస్తున్న వారే కాకుండా, మరింతమంది రక్తదాతలు ముందుకు వచ్చి, రక్త దానం చేసి ఆపదలో, ప్రమాదంలో ఉన్న వారిని, ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో రెడ్ క్రాస్ సొసైటీ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న బ్లడ్ బ్యాంకు తోపాటు, మెడికల్ కళాశాలలో మరో బ్లడ్ బ్యాంకు ప్రారంభించబోతున్నామని, జిల్లాలో బ్లడ్ బ్యాంక్ కు సంబంధించిన అన్ని పరికరాలు అందుబాటులో ఉన్నాయని, ముఖ్యంగా యువకులు ముందుకు వచ్చి తలసేమియా, సికిల్ సెల్, బాధితులకు రక్తం అందించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం అధ్యక్షులు, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు, మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, మన జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న బ్లడ్ బ్యాంకు రాష్ట్రంలో మూడో స్థానంలో ఉందని, ఇప్పటివరకు రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే బ్లడ్ బ్యాంకు ద్వారా, తల సేమియా, సికిల్ సెల్, మరియు ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న గర్భిణీ స్త్రీలకు, రక్తహీనతతో ఇబ్బంది పడుతున్న వారికి లేదనకుండా అందిస్తున్నామని అన్నారు. కార్యక్రమనిర్వాహకులు, ప్రవీణ్-ఫౌండేషన్ అధ్యక్షురాలు, శ్రీమతి షారోన్ మాట్లాడుతూ, జిల్లాలో కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ వారి, విజ్ఞప్తి మేరకు సంవత్సరంలో రెండుసార్లు, రక్తదాన శిబిరాలు నిర్వహించి మొత్తాన్ని అందిస్తున్నామని, ఈస్టర్ పండుగను పురస్కరించుకొని ఒకసారి, మరోసారి రెండుసార్లు రక్తదాన శిబిరాలను నిర్వహించి దాదాపు సంవత్సరంలో 500 పైగా యూనిట్లను అందిస్తున్నామని, ఇవే కాకుండా గిరిజన గ్రామాల్లో తండాల్లో, నివసిస్తున్న వారికి, చలికాలంలో దుప్పట్లు, బ్లాంకెట్లు, నిత్యవసర వస్తువులు, విద్యార్థులకు పాఠశాల తరగతి గదుల్లో, ఫ్యాన్లు, ప్లేట్స్, గ్లాసులు, అందించి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, రాబోయే రోజుల్లో, పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడానికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్పోరేట్ స్థాయిలో ఆసుపత్రినీ నిర్మించి, వైద్య సహాయం అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని, నిత్య అన్నదానం, చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నామని, తగిన సహాయ సహకారాలు అందించాలని జిల్లా కలెక్టర్కు ఆమె విజ్ఞప్తి చేశారు. అనంతరం కలెక్టర్, రక్తదాతలకు, రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో, ఆర్డీవో హరికృష్ణ, ఏసిపి రవికుమార్, మందమర్రి సిఐ, కాసిపేట ఎస్సై ప్రవీణ్ కుమార్. మాజీ జెడ్పిటిసి కారుకూరి రామచందర్, కల్వరి చర్చి ముఖ్య నిర్వాహకులు ముత్తినేని రవికుమార్, శ్రీనివాస్, రెడ్ క్రాస్ సొసైటీ కాసర్ల శ్రీనివాస్, కాసర్ల రంజిత్, సింగరేణి, ప్రభుత్వ ఆస్పత్రుల సిబ్బంది, రెడ్ క్రాస్ సొసైటీ వైద్య సిబ్బంది, కల్వరి చర్చ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ

- ఆనాడు మాకు మాట్లాడే అవకాశమే ఇవ్వలేదు
- రేవంత్ మంచోడు కాబట్టే..మీరు మాట్లాడుతున్నారు
- అసెంబ్లీలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఘాటు విమర్శలు

**హైదరాబాద్,మార్చి26( వెలుతురు):**



అధికారంలో ఉన్న పదేళ్లు బీఆర్ఎస్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. ఆనాడు విపక్ష సభ్యులను కనీసం మాట్లాడడానికి కూడా అవకాశం ఇవ్వలేదన్నారు. అంతేగాకుండా విపక్షమే లేకుండా చేయాలని కుట్ర చేశారని మండిపడ్డారు. తెలంగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా బడ్జెట్ పద్దులపై చర్చ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మంచోడు కాబట్టే బీఆర్ఎస్ నేతలు ఇంకా ప్రశాంతంగా ఫామ్ హౌజ్లో ఉన్నారని లేదంటే.. నిన్నటి దాకా ఒక లెక్క ఇప్పటి నుంచి ఒక లెక్క అనేలా పరిస్థితి ఉండేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో 8 వేల హత్యలు.. లక్ష దొంగతనాలు జరిగాయని.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన అహంకారంతో సాగిందని.. తప్పుడు నిర్ణయాలు తీసుకుని రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలన అధికార దుర్వినియోగానికి ఉదాహరణ అని అన్నారు.పోలీస్ అధికారులు కూడా బీఆర్ఎస్ అధికార దాహానికి బలయ్యారని.. బీఆర్ఎస్ పెద్దలు చెప్పిన అందరి ఫోన్లు ట్యాప్ చేసి ఇప్పుడు ఇబ్బందుల్లో చిక్కుకున్నారని అన్నారు. బీఆర్ఎస్ చేయించిన పాపాలతో పోలీసులు విదేశాలకు పారిపోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. బీఆర్ఎస్ పోలీసు వ్యవస్థను దారుణంగా వాడుకుందని ధ్వజమెత్తారు. మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలపైనా తీవ్రంగా స్పందించారు. సీఎం రేవంత్ పీసీసీ పదవిని రూ. 50 కోట్లకు కొన్నడని కోమటి రెడ్డి అన్నాడని కెటిఆర్ చేసిన ఈ వ్యాఖ్యలపై కోమటి రెడ్డ రాజగోపాల్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ప్రతిపక్షం లేకుండా చేసిన బీఆర్ఎస్.. ఇప్పుడు మాకు నీతులు చెప్తున్నారని ఎద్దేవ చేశారు. ఎన్నో తప్పుడు నిర్ణయాలు తీసుకుని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని మండిపడ్డారు. మీకు నాయకుడే లేడు.. సభకు రావడమే మానేశారని తెలిపారు. ప్రజల సమస్యలు చెప్పడానికి సభకే రావడం లేదు. రేవంత్ రెడ్డి మంచోడు కాబట్టి మీరు ఇంకా ఫామ్ హౌస్ లో ప్రశాంతంగా ఉన్నారు. లేకుంటే నిన్నటి నుంచి ఒకలెక్కా.. ఇవాళ్టి నుంచి ఇంకో లెక్క అన్నట్టు ఉండేది. సైరన్ సప్పుడు లెకుండా తిరుగుతున్నారు కాబట్టి వాళ్ళు అంత పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ లీడర్లు అందరి ఫోన్లు ట్యాప్ చేసి అధికార దాహానికి బలై పోయారు. అహంకారంతో సాగింది బీఆర్ఎస్ పాలన.. మేము ఆరుగురం ఉన్నప్పుడు మా గొంతు నొక్కారు. సభ మీ సొంతమా అని అడిగారు. ఇప్పుడు నేను అడుగుతున్న.. సభ మీ సొంతమా మరి.. వచ్చినప్పటి నుండి ఒకటే గొడవ.. మీ గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది.. ఆ టైమ్ ప్రజల కోసం కేటాయిస్తే చాలు అని రాజగోపాల్ రెడ్డి వెల్లడించారు.

## రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించడానికి ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలి.


- జిఎం సేఫ్టీ, చింతల శ్రీనివాస్




**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 26**

సింగరేణి గనుల్లో పనిచేస్తున్న కార్మికులు, అధికారులు, ప్రతి ఒక్కరూ, ఎల్లప్పుడు రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించడానికి, సమిష్టిగా కృషి చేయాలని, సేఫ్టీ జిఎం, చింతల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మందమర్రి ఏరియాలోని కేకే ఓసి ని, ఆయన సందర్శించారు, అనంతరం స్థానిక జీఎం జి, దేవేందర్ అధ్యక్షతన జిఎం కార్యాలయంలోనీ కాన్ఫరెన్స్ హాల్లో, అన్ని డిపార్ట్మెంట్ల, ఎలక్ట్రికల్, మెకానికల్, డిపార్ట్మెంట్లలో, గనుల్లో, తీసుకోవలసిన రక్షణ చర్యలపై, ఏర్పాటు చేసిన రివ్యూ మీటింగ్ కు, ముఖ్య అతిథిగా హాజరై అధికారులకు సలహాలు, సూచనలు, ఇస్తూ, రక్షణ చర్యలపై దిశా నిర్దేశం చేశారు. రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించడానికి ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజినల్ సేఫ్టీ జి.ఎం రఘు కుమార్, కే.కే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఎస్ ఓ టు జి ఎం విజయ ప్రసాద్, సేఫ్టీ ఆఫీసర్ రవీందర్, అన్ని గనుల సేఫ్టీ ఆఫీసర్లు, అన్ని గనుల, డిపార్ట్మెంట్ ల ఇంజనీర్లు పాల్గొన్నారు.

## కేటీఆర్‌పై నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు



**హైదరాబాద్, మార్చి26( వెలుతురు):**
పది పరీక్షలో మాస్ కాపీయింగ్ నిందితులతో మున్సిపల్ చైర్మన్‌కు సంబంధాలు ఉన్నాయంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. దీంతో కేటీఆర్ ట్వీట్‌పై నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రజిత, శ్రీనివాస్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కేటీఆర్‌పై నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమపై తప్పుడు ఆరోపణలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో కేటీఆర్‌పై నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో రెండు కేసులు నమోదు అయ్యాయి. కాంగ్రెస్ నాయకుడు ఉగ్గడి శ్రీనివాస్ కూడా సోషల్ మీడియాపై ఫిర్యాదు చేశారు. కాగా.. ఈనెల 21న నకిరేకల్‌లో టెన్త్ ఎగ్జామ్ పేపర్ లీకేజ్ ఘటన తీవ్ర కలకలం రేపింది. పరీక్ష ప్రారంభమైన కొద్దిసేపటికే తెలుగు ప్రశ్నాపత్రం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది. నల్గొండ జిల్లా నకిరేకల్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పరీక్ష కేంద్రంలోని 8వ నెంబర్ గది నుంచి తెలుగు ప్రశ్నాపత్రం లీకైనట్లు అధికారులు గుర్తించారు. ఈ ఘటనపై వేగంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పేపర్ లీకేజీకి బాధ్యులైన చీఫ్ సూపరింటెండెంట్‌తో పాటు డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్‌ను విధుల నుంచి తొలగించగా.. విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఇన్విజిలేటర్‌ను కూడా సస్పెండ్ చేశారు. అంతే కాకుండా ప్రశ్నపత్రం లీకేజ్ అవడానికి ఓ విద్యార్థిని కారణం అంటూ ఆమెను డిబార్ చేశారు.

## భట్టి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన



**హైదరాబాద్, మార్చి26( వెలుతురు):**
కమీషన్లతోనే కాంగ్రెస్ పాలన సాగుతుందని బీఆర్ఎస్ సభ్యులు అన్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బుధవారం కేటీఆర్ మాట్లాడిన తరువాత భట్టి కేటీఆర్‌ను ఉద్దేశించి ఘాటుగా స్పందించారు. దీనిపై బీఆర్ఎస్ శ్రేణులు వద్దురా నాయనా 20 పర్సంట్ పాలన అంటూ.. అసెంబ్లీ ఎమ్మెల్యేల ప్రవేశ ద్వారం వద్ద నిరసన తెలిపారు. ఇది పర్సంటేజ్‌ల పాలన అంటూ బీఆర్ఎస్ నినాదాలు నినాదాలు చేశారు. ఇదేమి ప్రభుత్వం.. 20 శాతం, 30 శాతం పర్సంటేజీల ప్రభుత్వం అని కాంగ్రెస్ సర్కారుపై ధ్వజమెత్తారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా బుధవారం ఉదయం శాసనసభలో కేటీఆర్ మాట్లాడారు. ఈ సందర్భంగా సచివాలయంలో కమీషన్లపై, కాంట్రాక్టర్ల ధర్నా గురించి కేటీఆర్ ప్రస్తావించారు. కేటీఆర్ వ్యాఖ్యలపై భట్టి విక్రమార్క స్పందిస్తూ.. ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని అన్నారు. భట్టి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. అనుచిత వ్యాఖ్యలపై భట్టి విక్రమార్క క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ సభ్యులు పట్టుబట్టారు.

## నీటి, కరెంట్ కష్టాల్లో అల్లాడుతున్న తెలంగాణ : కేటీఆర్



**హైదరాబాద్,మార్చి26( వెలుతురు):**
ఒకవైపు నీటి కష్టాలు.. మరోవైపు కరెంట్ కోతలతో రాష్ట్రంలో ఆందోళనకర పరిస్థితులు ఉన్నాయని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ప్రజాపాలనలో ప్రగతి అధోగతిగా మారిందని తెలిపారు. సాగునీళ్లు ఆగిపోయాయని.. వ్యవసాయం ఆగమైందని పేర్కొన్నారు. 15 నెలల కాంగ్రెస్ పాలనలో పచ్చని పొలాలు మాయమైపోయాయని కేటీఆర్ అన్నారు. పంట చేలు పశువులకు మేతగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో మాయమైన బోరు బం డ్లు.. 15 నెలల కాంగ్రెస్ నిర్లక్ష్య పాలన మూలంగా గ్రామాల్లో సాగునీటి కోసం మళ్లీ బోరు బండ్లు ప్రత్యక్షమయ్యాయని అన్నారు. కేసీఆర్ పాలనలో మిషన్ భగీరథతో ఇంటింటికి అందిన తాగునీళ్లు.. నేడు మళ్లీ తాగునీటి కోసం బోర్లు, బావులు, ట్యాంకర్లను ఆడబిడ్డలు ఆశ్రయిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. నాడు ఎండాకాలంలో మత్తళ్లు దుంకిన చెరువులు, కుంటలు, చెక్ డ్యాంలు.. నేడు రైతన్నలపై కక్షగట్టిన కాంగ్రెస్ పాలనలో చెరువులు, కుంటలు, చెక్‌డ్యాంలు వట్టిపోయాయని, పంటచేలు ఎండుతున్నాయని అన్నారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ పాలన తెచ్చిన కరువు అని మండిపడ్డారు.

## అసెంబ్లీలో ఆసక్తిగా మారిన కూనంనేని వ్యాఖ్యలు

- టూరిజంను అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి సూచన


**హైదరాబాద్, మార్చి26( వెలుతురు):**
తెలంగాణ అసెంబ్లీలో సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాలలో చర్చకు దారితీశాయి. ఆయన ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గురించి చేసిన వ్యాఖ్యలు విపరీతంగా ఆకర్షించాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు.. 'ఏ ఇజం లేదు.. టూరిజమే ముఖ్యం' అని ఆయన వ్యాఖ్యానించారు. ఆ వ్యాఖ్యలు అప్పట్లో కోపాన్ని కలిగించినప్పటికీ.. పరిస్థితులను దృష్టిలో పెట్టుకుంటే.. ఖర్చు లేనిది ఏదైనా ఉంది అంటే అది టూరిజమే అని అన్నారు. తెలంగాణలో పర్యాటక ప్రాంతాలు అనేకం ఉన్నాయని.. వాటిని అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి కూనంనేని సూచించారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడానికి కూనంనేని మరిన్ని సూచనలు చేశారు. ఆయన ప్రతిపాదించిన వాటిలో నేలకొండపల్లి, పాపికొండలు, నాగార్జునసాగర్ వంటి ప్రాంతాలను ప్రాధాన్యతతో అభివృద్ధి చేయాలని.. ఈ ప్రాంతాలను పర్యాటక హబ్‌లుగా మార్చాలని కోరారు. తెలంగాణలో పర్యా టక రంగం పెరిగితే.. ఆర్థిక వృద్ధి కూడా పెరిగిపోతుందని ఆయన వివరించారు.

# అప్సర హత్యకేసులో పూజారి సాయికృష్ణకు జీవితఖైదు



**హైదరాబాద్, మార్చి26( వెలుతురు):**
సరూర్‌నగర్ అప్సర హత్య కేసులో పూజారి సాయికృష్ణకు జీవత ఖైదు విధించింది రంగారెడ్డి కోర్టు. అప్సరను ప్రేమంచి.. పెళ్లి చేసుకుంటానని నమ్మించి.. మోసం చేశాడు పూజారి. అప్సరతో నాలుగేళ్లపాటు ప్రేమయాణం సాగించాడు. పెళ్లి చేసుకోమని వెంటపడటంతో.. శంషాబాద్ ప్రాంతంలో హత్య చేసి.. మ్యాన్‌హోల్‌లో మృతదేహాన్ని పడేశాడు. ఈ కేసులో రంగారెడ్డి కోర్టు నేడు తీర్పు వెల్లడించింది. అతడికి జీవిత ఖైదుతో పాటు.. సాక్ష్యాలను తారుమారు చేసినందుకు అదనంగా మరో ఏడేళ్ల జైలు శిక్షను కూడా విధించింది. వీటితో పాటు.. అప్సర కుటుంబానికి రూ.10 లక్షలు చెల్లించాలని కోర్టు ఆదేశించింది. తమిళనాడుకు చెందిన అప్సర డిగ్రీ పూర్తి చేసింది. నటన, మోడలింగ్‌పై ఆసక్తితో ఆమె పలు తమిళ చిత్రాల్లో నటించింది. సినిమా అవకాశాల కోసం ఆమె 2022 ఏప్రిల్‌లో హైదరాబాద్‌కు వచ్చింది. కాశీలోని తన తండ్రి ఒక ఆశ్రమంలో పనిచేస్తున్నారు. తల్లితో కలిసి ఆమె సూరూర్‌నగర్‌లోని ఒక ఇంట్లో అద్దెకు ఉంటున్నారు. ఆమె తల్లి ఒక ప్రైవేట్ ఉద్యోగం చేస్తుండగా.. అప్సర దేవాలయాలకు తరచూ వెళ్తూ ఉండేది. ఆ సమయంలోనే అక్కడ పూజారి సాయికృష్ణతో పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో వారిద్దరి మధ్య సాన్నిహిత్యం పెరిగింది. అది కాస్త వివాహేతర సంబంధానికి దారి తీసింది. తనను పెళ్లి చేసుకోవాలని సాయిపై అప్సర ఒత్తిడి తెచ్చింది. పెళ్లి చేసుకుంటే సరి.. లేదంటే ఇద్దరి మధ్య సంబంధాన్ని భయటపెడతానంటూ ఆమె బెదిరింపులకు పాల్పడినట్లు పోలీసులు చెప్పారు. ఈ విషయం భయటపడితే పరువు పోతుందని భావించిన సాయి.. హత్యకు ప్లాన్ చేశాడు. నాలుగు సార్లు హత్యకు ప్లాన్ చేసినా.. వర్కౌట్ కాలేదు. ఐదోసారి 2023 జూన్ 3వ తేదీన .. కోయంబత్తూరు వెళు తున్నట్లు.. విమాన టికెట్లు కూడా తీసుకున్నానని నమ్మించాడు. దీంతో ఆమె తమ లగేజీతో సహా ప్రయాణానికి సిద్ధం అయింది. ఆమె తల్లికి శంషాబాద్‌లో దించి వస్తానని చెప్పి తన కారులో తీసుకెళ్లాడు. అక్కడ రాత్రి 11 గంటల సమయంలో.. సుల్తాన్‌పల్లిలోని గోశాల వద్దకు వెళ్లారు. అక్కడ కొంతసేపు గడిపారు. అక్కడే అతడు ఆమెకు కంటపడకుండా.. బెల్లం దంచే రాయిని తన కారులో వేశాడు. జూన్ 4 తెల్లవారు జామున.. గోశాల సమీపంలోని నర్కుడలోని ఓ వెంచర్ వద్దకు చేరారు. ఆమె నిద్రలోకి వెళ్లగానే.. కారు సీటు కవర్‌ను ఆమె ముఖంపై వేసి ఊపిరాడకుండా చేశాడు. అప్పటికే తన కారులో ఉంచిన బెల్లం దంచే రాయిని తీసుకొని.. ఆమె తలపై పదిసార్లు బలంగా కొట్టాడు. దీంతో ఆమె అక్కడికక్కడే ఊపిరి వదిలింది. మృతదేహంపై కారు కవర్ కప్పి.. అక్కడే కారును పార్కు చేసి.. ఏమి తెలియకుండా.. ఇంటికి వచ్చేసి రోజూవారీ కార్యకలాపాల్లో నిమగ్నం అయ్యాడు. రెండు రోజుల తర్వాత ఆమె మృతదేహాన్ని కవర్‌లో చుట్టి.. సరూర్‌నగరలోని మైసమ్మ ఆలయ సమీపంలోని మ్యాన్‌హోల్‌లో పడేశాడు. అక్కడ వాసన వస్తున్నట్లు గమనించిన అతడు రెండు ట్రక్కుల ఎర్రమట్టి తెప్పించి.. మ్యాన్‌హోల్‌లో వేయించాడు. అంతేకాదు.. దానిపై కాంక్రీట్ వేసి పకడ్బందీగా మూసేశాడు.

# దేవాదుల... ఇలా అయితే ఎలా...




**వరంగల్, మార్చి26( వెలుతురు):**
దేవాదుల ప్రాజెక్ట్ పనులు ప్రభుత్వానికి సవాల్ గా మారాయి. దేవన్నపేట పంప్ హౌజ్ లోని మోటార్లలో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. వీటిని ఆన్ చేసేందుకు టెక్నికల్ సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు. మరోవైపు జనగామ జిల్లాలో చాలావరకు పంటలు ఎండిపోతుండటంతో రైతుల నుంచి ఒత్తిడి పెరుగుతోంది.దేవాదుల ప్రాజెక్టు థర్డ్ ఫేజ్ లో భాగంగా హనుమకొండ జిల్లా దేవన్నపేట వద్ద నిర్మించిన పంప్ హౌజ్ ఓపెనింగ్ పనులు రాష్ట్ర ప్రభుత్వానికి సవాల్ గా మారాయి. ఓ వైపు కరువు పరిస్థితుల నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో పంటలు ఎండిపోతుండగా.. దేవన్నపేట పంప్ హౌజ్ లోని మూడు మోటార్లలో ఒకదానిని ప్రారంభించి, అత్యవసరంగా సాగునీటిని విడుదల చేసేందుకు ప్రభుత్వం ప్లాన్ చేసింది మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇతర నేతలు ఒక మోటార్ ను ప్రారంభించేందుకు అక్కడికి వెళ్లారు. కానీ మోటార్లు, పంపింగ్ వ్యవస్థలో తలెత్తిన సాంకేతిక లోపం కారణంగా మోటార్ ను ఆన్ చేయలేకపోయారు. దీంతోనే సాంకేతిక లోపాన్ని సవరించేందుకు ఆస్ట్రియా దేశం నుంచి ప్రత్యేక టీమ్ ను సంబంధిత కాంట్రాక్ట్ సంస్థ రప్పించింది. దాదాపు ఐదు రోజులుగా టెక్నికల్ టీమ్ తలపడుతున్నా.. ఇంతవరకు మోటార్ ఆన్ కాకపోవడంతో ప్రభుత్వ పెద్దలు కూడా తలలు పట్టుకోవాల్సి వస్తోంది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అప్పటి టీడీపీ ప్రభుత్వం 2004లో రూ.6016 కోట్ల అంచనా వ్యయంతో జువ్వాడి చొక్కారావు దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం పనులు ప్రారంభించింది. కానీ ఆ తరువాత ప్రభుత్వం మారిపోగా.. కాంగ్రెస్ ప్రభుత్వంలో అప్పటి సీఎం వైఎస్సార్ పీరియడ్ లో దేవాదుల ప్రాజెక్టు పనులు ఊపందుకున్నాయి. ఈ మేరకు వైఎస్సార్ హయాంలోనే దేవాదుల ప్రాజెక్ట్ ఫస్ట్, సెకండ్ ఫేజ్ పనులు పూర్తయ్యాయి. కాగా ఉమ్మడి వరంగల్, నల్గొండ, కరీంనగర్ జిల్లాల్లో 6.21 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించేందుకు చేపట్టిన థర్డ్ ఫేజ్ పనులు మాత్రం నత్తనడకన సాగుతున్నాయి.తెలంగాణ ఏర్పడిన తరువాత గత బీఆర్ఎస్ ప్రభుత్వం దాదాపు పదేళ్ల కాలం పాటు దేవాదుల థర్డ్ ఫేజ్ పనులు నత్తనడకన సాగగా.. ఇప్పుడిప్పుడే చివరి దశకు చేరుతున్నాయి. కాగా థర్డ్ ఫేజ్ కింద ములుగు జిల్లా రామప్ప చెరువు నుంచి హనుమకొండ జిల్లా ధర్మసాగర్ వరకు రూ.1410 కోట్లతో టన్నెల నిర్మాణం చేపట్టారు. మొదట 54.88 కిలోమీటర్ల మేర దీనిని తవ్వాలని నిర్ణయించగా.. ఈ మేరకు హెచ్సీ, మెయిల్ కంపెనీలు జాయింట్ వెంచర్ లో పనులు దక్కించుకున్నాయి. అనంతరం సబ్ లీజ్ పై కోస్టల్ ప్రాజెక్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థకు పనుల బాధ్యతను అప్పగించారు.వాస్తవానికి ఈ టన్నెల్ పనులు కూడా 2011 డిసెంబర్ నాటికే పూర్తి కావాల్సి ఉంది. కానీ హనుమకొండ జిల్లా శాయంపేట మండలం చలివాగు ప్రాజెక్టు వద్ద టన్నెల్ కు బుంగపడి లోపలికి నీళ్లు చేరడంతో ముగ్గురు కార్మికులు దుర్మరణం చెందారు. ఆ తరువాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడటం, బీఆర్ఎస్ సర్కార్ పనులను కోస్టల్ ప్రాజెక్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ నుంచి మేఘా సంస్థకు అప్పగించడంతో అప్పటి నుంచి పనులు ఆగుతూ సాగుతూ నడుస్తున్నాయి.దేవాదుల ఎత్తిపోతల ఎత్తిపోతల పథకం థర్డ్ ఫేజ్ లో భాగంగా హసన్ పర్తి మండలం దేవన్నపేట వద్ద పంప్ హౌజ్ నిర్మాణ పనులు చేపట్టారు. ఏళ్ల తరబడి ఆగుతూ సాగుతూ వచ్చిన పనులు ఎట్టకేలకు చివరి దశకు ఉన్నాయి. ఈ పంప్ హౌజ్ వద్ద రెండు షాఫ్ట్ లు నిర్మించారు. అందులో ఒక దాంట్లో వాటర్ స్టోరేజీ చేసి, రెండో దాని నుంచి మూడు మోటార్ల ద్వారా నీటిని పంపింగ్ చేయాల్సి ఉంటుంది. ఈ మేరకు పంప్ హౌజ్, సర్జ్ పూల్ వర్క్స్ కంప్లీట్ అయ్యాయి.భూగర్భ జలాలు ఎండుతుండటం, వేసవి ప్రభావం వల్ల జనగామ జిల్లాలో చాలావరకు పంటలు ఎండిపోతున్నాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్ట్ థర్డ్ ఫేజ్ లోని దేవన్నపేట పంప్ హౌజ్ వద్ద పనులు పూర్తయిన ఒక మోటార్ నైనా ప్రారంభించాలని నిర్ణయించుకుంది రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక హెలీక్యాప్టర్ లో వచ్చి, స్థానిక స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇతర నేతలతో కలిసి పంప్ హౌజ్ లో మోటార్ ను ప్రారంభించేందుకు ప్రయత్నం చేశారు. కానీ సాంకేతిక లోపం కారణంగా మోటార్ ఆన్ కాలేదు. దీంతో మంగళవారం సాయంత్రం ఐదు గంటల సుమారులో దేవన్నపేట పంప్ హౌజ్ వద్దకు చేరుకున్న మంత్రులు.. అక్కడే చాలాసేపు చూశారు. ఎంతకూ మోటార్లు ఆన్ కాకపోవడంతో ఎలాగైనా మోటార్లు ఆన్ చేశాకే వరంగల్ నుంచి వెళ్తామంటూ మంత్రులు హనుమకొండలోని నిట్ గెస్ట్ హౌజ్ కు చేరుకున్నారు. అర్ధరాత్రి వరకు వేచి చూసి, మరోసారి పంప్ హౌజ్ ను విజిట్ చేశారు. కానీ ఫలితం లేకపోవడంతో అర్ధరాత్రి అక్కడి నుంచి వెనుదిరిగి హైదరాబాద్ కు ప్రయాణమయ్యారు.దేవాదుల పంప్ హౌజ్ ను స్కాడా సిస్టంలో ఏర్పాటు చేస్తున్నారు. మోటార్లు, పంపింగ్ వ్యవస్థకు లింకప్ గా ఉండే ఈ స్కాడా సిస్టం ఎప్పటికప్పుడు నీటి ప్రవాహం, మోటార్ల పనితీరును అబ్జర్వ్ చేస్తుంది. అందులో ఏమైనా లోపాలు తలెత్తితే వెంటనే ఈ స్కాడా సిస్టం సంకేతాలు ఇస్తుంది. ఫలితంగా రూ.కోట్లు విలువ చేసే మోటార్లకు నష్టం వాటిల్లే అవకాశం చాలా తక్కువగా ఉంటుంది.కాగా ఈ స్కాడా సిస్టంలో సాంకేతిక లోపాలు తలెత్తడం వల్లే దేవాదుల మోటార్లు ఆన్ కావడం లేదు. దీంతో కాంట్రాక్ట్ సంస్థ మోటార్లను తెప్పించి, ఆస్ట్రియా దేశం నుంచి ప్రత్యేకంగా టెక్నికల్ టీమ్ ను కూడా రప్పించింది. దీంతో దాదాపు 14 మందితో కూడిన ఆ టెక్నికల్ టీమ్ సాంకేతిక లోపాన్ని సవరించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే దాదాపు ఐదు రోజులుగా శ్రమిస్తుండగా.. ఒకట్రెండు రోజుల్లో సమస్య పరిష్కారమవుతుందని అక్కడి సిబ్బంది చెబుతున్నారు.ఓ వైపు పంటలు ఎండుతుండగా, దేవాదుల పంపులను ఆన్ కాకపోవడం వల్ల రాష్ట్ర సర్కారు చిక్కుల్లో పడినట్లయ్యింది. ఈ మేరకు దేవన్నపేట పంప్ హౌజ్ పై స్పెషల్ ఫోకస్ పెట్టి, సమస్యను పరిష్కరించేందుకు ఎప్పటికప్పుడు మంత్రులు కూడా వాకబు చేస్తున్నారు. ఈ మేరకు ఒకట్రెండు రోజుల్లో దేవాదుల నీటిని విడుదల చేస్తామని చెబుతున్నారు. మరి ఈసారైనా పంపులు ఆన్ అవుతాయో లేదా మొన్నటిలాగే మొరాయిస్తాయో చూడాలి.

# ఆన్ లైన్ బెట్టింగ్ షురూ...



**హైదరాబాద్, మార్చి26( వెలుతురు):**
ఐపీఎల్ 2025 కొత్త లీగ్ సీజన్ మొదలైంది. మార్చి 22 నుంచి క్యాష్ రిచ్ లీగ్ దాదాపు 2 నెలలపాటు క్రికెట్ ప్రేమికులకు వినోదాన్ని పంచనుంది. దీంతో క్రికెట్ ప్రియులు ఆసక్తి మొత్తం అటు వైపు మళ్లుతోంది. తమ ఫేవరెట్ టీమ్స్ మ్యాచులు చూసేందుకు ఆడియెన్స్ రెడీ అవుతున్నారు. ఈసారి సన్‌రైజర్స్ ఫ్యాన్స్ తెగ ఎంజాయ్ చేయనున్నారు. దీనికి కారణం ఉప్పల్ స్టేడియంలో ఎస్ఆర్‌హెచ్ మ్యాచులతో పాటు ఓ క్వాలిఫయర్, ఒక ఎలిమినేటర్ మ్యాచ్ కూడా జరగనుంది. హైదరాబాద్‌లో ఐపీఎల్ సీజన్ ప్రారంభం కావడంతో బ్లాక్ టికెట్ దందా జోరుగా సాగుతోంది. ఎల్బీనగర్ ఎస్ఓటీ పోలీసులు ఒకే రోజు ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. రేపు జరగబోయే సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ మ్యాచ్‌కు బ్లాక్ టికెట్ల అమ్మకాలు జరుగుతున్నాయని పోలీసులు తెలిపారు. భరద్వాజ్ అనే వ్యక్తిని బ్లాక్ టికెట్లు అమ్ముతుండగా పోలీసులు అరెస్టు చేశారు. సంపత్, హరి అనే ఇద్దరు వ్యక్తులు ఐదు బ్లాక్ టికెట్లతో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. నిందితుల నుంచి ఐదు టికెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సంపత్, హరిలపై ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఉప్పల్ స్టేడియంలో నేడు జరగబోయే సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ మ్యాచ్‌కు టికెట్ల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో బ్లాక్ టికెట్ల అమ్మకాలు కూడా పెరిగాయి. పోలీసులు బ్లాక్ టికెట్ల అమ్మకాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇలాంటి కార్యకలాపాలను అరికట్టడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఐపీఎల్ మ్యాచ్‌ల సందర్భంగా బ్లాక్ టికెట్ల అమ్మకాలను అరికట్టడానికి పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.ఐపీఎల్ మ్యాచ్‌ల సందర్భంగా బ్లాక్ టికెట్ల అమ్మకాలను అరికట్టడానికి పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.స్టేడియం పరిసరాల్లో.. ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లపై పోలీసులు నిఘా ఉంచారు. బ్లాక్ టికెట్లు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.ఉప్పల్ మెట్రో స్టేషన్ వద్ద టికెట్లు అమ్ముతుండగా.... భరద్వాజ్ అనే వ్యక్తిని ఎల్బీనగర్ SOT పోలీసులు పట్టుకున్నారు. నాలుగు టికెట్లు స్వాధీనం చేసుకున్నారు.బ్లాక్ టికెట్లు కొనుగోలు చేయవద్దని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. బ్లాక్ టికెట్లు కొనుగోలు చేయడం చట్టవిరుద్ధం.. దీనికి జరిమానా, జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుంది.సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్ లకు సంబంధించిన టికెట్లు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్లలో అందుబాటులో ఉంటాయి. జొమాటోకు చెందిన డిస్ట్రిక్ట్ యాప్ లేదా వెబ్‌సైట్ లో టికెట్లను కొనుగోలు చేయవచ్చు.ఒకవేళ టికెట్ల కోసం ఎస్ఆర్‌హెచ్ అధికారిక వెబ్‌సైట్లకు వెళ్లినా తిరిగి డిస్ట్రిక్ట్.ఇన్ వెళ్లినా సైట్‌కే లింక్ రీడైరెక్ట్ అవుతుంది. ఇప్పటికే ఈ సీజన్‌లోని తొలి రెండు మ్యాచులకు సంబంధించిన టికెట్లను మార్చి 7న అందుబాటులో ఉంచారు. అవి హాట్ కేకుల్లా అమ్ముడ అయిపోయాయి.



# పెరుగుతున్న ఎండలతో ప్రజలు అప్రమత్తం కావాలి




**కొత్తగూడెం,మార్చి26( వెలుతురు):**
జిల్లా అధికారులంతా వేసవిలో వడదెబ్బ తగలకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా అధికారులు హెచ్చరించారు. జిల్లాలో రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలపై దృష్టి పెట్టాలని, ఇప్పటికే 40 డిగ్రీల ఉష్ణోగ్రతలకు చేరువయ్యారని తెలిపారు. ప్రధానంగా కొత్తగూడెంలో ఎండలు ఎక్కువ కాబట్టి వడదెబ్బ మృతులను నివారించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పశుసంవర్ధక, వైద్య శాఖ అధికారులు ప్రజలకు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రతి ఒక్కరికీ వివరించాలన్నారు. వేసవిలో అధక ఉష్ణోగ్రతలను తట్టుకునేందుకు ప్రజలు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలనికోరారు. వేసవి ఉష్ణోగ్రతలపై అధికారులకు సూచనలను చేశారు. ప్రయాణం చేసేటప్పుడు గొడుగులు లేదా, తలకు వస్త్రాన్ని చుట్టుకొని వెళ్లాలని, ధరించే దుస్తులలో తెలుపురంగు దుస్తులను వాడాలన్నారు. వీలైనంత వరకు అందుబాటులో ఉన్న నిమ్మరసం, లేదా మజ్జిగను తీసుకోవాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లను ప్రాథమిక అరోగ్య కేంద్రాలలో, వైద్య శిబిరాలలో తప్పక ఉంచాలని స్పష్టం చేశారు. పిల్లలు గర్భిణులు, వృద్ధులు వేసవిలో ఎక్కువగా తిరగకుండా చూడాలన్నారు. కార్‌పార్కింగ్‌లు చేసేటప్పుడు కారులో ఎవ్వరినీ ఉంచరాదని, చెట్ల నీడలోనే పార్కింగ్ చేసుకోవాలని సూచించారు.

# ఇసుక అక్రమ రవాణాకు చెక్



**కరీంనగర్,మార్చి26( వెలుతురు):**
ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారిపై దొంగతనం కేసులు నమోదు చేస్తామని మైనింగ్ అధికారులు స్పష్టం చేశారు. పట్టుబడిన వాహనాల డ్రైవర్లు, యజమానులపై కూడా కేసులు నమోదు చేసి, వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఇసుకను అక్రమంగా నిల్వ చేయొద్దనీ, అలా చేస్తే సంబంధిత భూ యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ఇసుక రవాణా జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఎప్పటికప్పుడు దాడులు నిర్వహించి, ఇసుక నిల్వలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గతంలో ఇసుక నిల్వలపై గడ్డి కప్పి ఉంచేవారని, ప్రస్తుతం ఎవరికీ అనుమానం రాకుండా ఇసుకపై ఎర్రమట్టి నింపుతున్నారని చెప్పారు. స్పెషల్ బ్రాంచ్, టాస్క్‌ఫోర్స్, క్యూఆర్‌టీ విభాగాలతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఇసుక అక్రమ రవాణాపై పోలీసులకు సమాచారం అందించాలని కోరారు

# మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు

**ఏలూరు,మార్చి26( వెలుతురు):**
జిల్లాల్లో ఈ వేసవిలో ఎక్కడా కూడా తాగునీటి ఇబ్బంది అనే మాట లేకుండా చర్యలకు ఉపక్రమించారు. అవసరమైతే ప్రత్యేక మోటర్లు ద్వారా నీటిని చెరువుల్లోకి మళ్లించాలని ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో తహశీల్దార్లు ప్రజల దాహార్తి తీర్చడానికి ప్రత్యేక చలివేంద్రాలు నెలకొల్పాలని కలెక్టర్ ఆదేశించారు. వేసవిలో సాధ్యమైనంత వరకు ప్రజలు సుదూర ప్రయాణాలను ఉదయం వేళల్లో, లేదా సాయంత్రం వేళల్లో మాత్రమే చేయాలి తప్ప మండు వేసవిలో ప్రయాణాలు చేయవద్దని సూచించారు. జిల్లాలో రబీ పంట చేతికొచ్చిన దృష్ట్యా రైతులకు పూర్తిస్థాయిలో గిట్టుబాటు ధర కల్పించడానికి కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. అగ్నిమాపక యంత్రాలు పూర్తి కండీషన్‌తో ఉంచాలన్నారు.

# ఏప్రిల్ నెలాఖరులో ఇంటర్ పరీక్షా ఫలితాలు

**హైదరాబాద్, మార్చి26( వెలుతురు):**




తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు అన్ని సబ్జెక్టుల పరీక్షలు మంగళవారం (మార్చి 25)తో ముగిశాయి. ప్రధాన సబ్జెక్టు పరీక్షలు మార్చి 20వ తేదీతో ముగిసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే జవాబుపత్రాల మూల్యాంకనం కూడా ప్రారంభమైంది. ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 5 నుంచి ప్రారంభమవగా మార్చి 25తో అన్ని పరీక్షలు ముగిశాయి. తొలుత కొన్ని ప్రశ్నపత్రాల్లో తప్పులు దొర్లడంతో హల్‌చల్ చేసినా ఆ తర్వాత సజావుగానే పరీక్షలు జరిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 9,96,971 విద్యార్థులు పరీక్షలు ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పరీక్షలు రాశారు. వీరిలో ఫస్టియర్‌లో విద్యార్థులు 4,88,448 మంది, సెకండియర్ విద్యార్థులు 5,08,523 మంది ఉన్నారు. ఇక గతంలో ఫెయిలైన విద్యార్థులు 67,735 మంది కూడా ఈసారి పరీక్షలకు హాజరయ్యారు. మొత్తం 1,532 పరీక్ష కేంద్రాల్లో అక్కడక్కడా కొందరు విద్యార్థులు కాపీ కొడుతూ డీబార్ అయినప్పటికీ సింహభాగం పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఇక ఇంటర్ జవాబుపత్రాల మూల్యాంకనాన్ని రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 19 సెంటర్లల్లో నిర్వహిస్తున్నారు. మార్చి 19 నుంచి ఏప్రిల్ 10వ తేదీ వరకు మూల్యాంకన ప్రక్రియ కొనసాగనుంది. మూల్యాంకనం అనంతరం ఇంటర్ పరీక్షల ఫలితాలను ఏప్రిల్ నెలాఖరులోపు విడుదల చేసే లక్ష్యంతో అధికారులున్నారు. ఏప్రిల్ 29వ తేదీ నుంచి ఈఏపీసెట్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. అందువల్ల ఆ పరీక్ష ప్రారంభానికి కనీసం రెండు మూడు రోజుల ముందుగానే ఫలితాలు వెల్లడించాలని ఇంటర్ బోర్డు భావిస్తుంది. అంటే ఏప్రిల్ నాలుగో వారంలో ఫలితాలు విడుదల చేసే అవకాశం ఉంది. గతేడాది మార్చి 19వ తేదీకి పరీక్షలన్నీ పూర్తికాగా, ఏప్రిల్ 24న ఫలితాలు విడుదల చేశారు. ఈసారి కూడా ఏప్రిల్ చివరి వారంలో ఫలితాలు వెల్లడించాలని అధికారులు కసరత్తు చేస్తున్నారు.

# బీఆర్ఎస్ పార్టీపై ఉన్న కోపాన్ని రైతులపై...

- ఎండిపోయిన పంటలను పరిశీలించిన మాజీమంత్రి నీరంజన్‌రెడ్డి
- నీరుఅందక అష్టకష్టాల్లో రైతులు : మాజీ మంత్రి నీరంజన్‌రెడ్డి

**జోగులాంబ గద్వాల, మార్చి26( వెలుతురు):**



కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్‌పై ఉన్న కోపాన్ని రైతులపై చూపిస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. నెట్టెంపాడు ప్రాజెక్టు పరిధిలో ఎండిన పంట పొలాలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. యాసంగిలో రాష్ట్రంతోపాటు జోగులాంబ గద్వాల జిల్లాలోని నెట్టెంపాడు ప్రాజెక్టు పరిధిలో పంటలు ఎండుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టింపు లేదని నిరంజన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం సమావేశం నిర్వహించకుండా యాసంగి పంటల ప్రణాళిక రూపొందించిందని చెప్పారు. వరంగల్ డిక్లేషన్‌లో రైతులకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసాను మూడు ఎకరాలతోనే బంద చేసిందని అన్నారు. రుణమాఫీపై ముఖ్యమంత్రి ఒట్లు వేసి అటు దేవుళ్లను, ఇటు రైతులను నిండా మోసం చేశాడని ఆరోపించారు. ఏడాదిన్నర కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల నుంచి వ్యతిరేకతను మూటగట్టుకుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రేలంపాడు రిజర్వాయర్‌లో నాలుగు టీఎంసీల నీటిని నిలువ చేసుకోలేని పరిస్థితి నెలకొందని అన్నారు. ఈ యాసంగిలో రైతులు ప్రభుత్వం, అధికారుల మాటలు విని పంటలు సాగు చేస్తే.. ఆ పంటలకు ప్రస్తుతం నీరులేక ఎండిపోయి ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం వెంటనే వారికి నష్టపరిహారం చెల్లించాలని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆర్డీఎస్ పరిధిలో గత 50 ఏళ్ల కాలంలో ఏనాడు కూడా ఇలాంటి పరిస్థితి కనిపించ లేదని మాజీ మంత్రి అన్నారు. ప్రస్తుతం ఆర్డీఎస్ కింద 47,000 ఎకరాలలో రైతులు వివిధ పంటలు సాగుచేశారని, ప్రస్తుతం పది రోజులుగా నీరు నిలిచిపోవడంతో పంటలు ఎండిపోయే దశకు చేరుకున్నాయని చెప్పారు. ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ ఇక్కడి రైతుల పొలాలకు నీరు ఇచ్చి పంటలను కాపాడలేక పోయారని వాపోయారు. ముఖ్యమంత్రి తన సీటును కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుంటే నీటిపారుదల మంత్రి రైతుల బాగోగులు పట్టించుకోకుండా ఆ సీటుపై కన్నేశాడని అన్నారు. పాలమూరు జిల్లా మంత్రికి కక్షలు కార్పణ్యాలపై ఉన్న శ్రద్ధ రైతుల పంటలను కాపాడడంలో లేదని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీయే కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉందని, అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్కడి ప్రభుత్వంతో మాట్లాడి నాలుగు టీఎంసీల నీటిని విడుదల చేయించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. ఓవైపు పంటలు ఎండిపోయి రైతులు ఇబ్బందులు పడుతుంటే వారిని పరామర్శించడానికి కూడా ఈ నాయకులకు తీరిక లేదని విమర్శించారు. పదేళ్లలో ఎప్పుడు కూడా రైతుల పంటలు ఎండకుండా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాపాడితే.. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంటలు ఎండడానికి కారణమయ్యాడని ఆరోపించారు. ప్రస్తుతం రైతులకు జరిగిన నష్టానికి ఎవరు బాధ్యత వహిస్తారని మాజీ మంత్రి ప్రశ్నించారు. కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి నాలుగు టీఎంసీల నీటిని విడుదల చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొని రైతుల పంటలు కాపాడాలని మాజీ మంత్రి కోరారు.

# గిరిజనుల సంస్కృతీ వారసత్వాలకు వేదికగా ట్రైబల్ మ్యూజియం

*గిరి ఉత్పత్తులకు మ్యూజియం ద్వారా మార్కెటింగ్ : మంత్రి పొంగులేటి*

( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు,హైదరాబాద్ బ్యూరో , మార్చి 26:**



భద్రాచలంలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటుతో గిరిజనుల గొప్ప సంస్కృతి, వారసత్వాన్ని ప్రపంచానికి తెలియజేయడానికి మరింత అవకాశం ఏర్పడిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. భద్రాచలం ట్రైబల్ మ్యూజియం బ్రోచర్‌ను మంగళవారం నాడు శాసనసభ ఆవరణలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఈ మ్యూజియం గిరిజన సంప్రదాయాలను, వేషభాషలను, జీవన విధానాన్ని, హస్తకళలను, ప్రజా గీతాలను, ఆచార వ్యవహారాలను ప్రత్యేకంగా ప్రదర్శించేందుకు ఉపయోగ పడుతుందన్నారు. భద్రాచలంలో శ్రీరామనవమి వేడుకల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మ్యూజియంను ప్రారంభిస్తామని వెల్లడించారు. భద్రాచలం రామాలయం ఒక పవిత్ర క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది. దేశం నలుమూలల నుంచి భక్తులు ఇక్కడికి వచ్చి దర్శనం చేసుకుంటున్నారు. ట్రైబల్ మ్యూజియం ఏర్పాటుతో భద్రాచలం పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చెందుతుంది. ఇది స్థానిక గిరిజనులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని మంత్రి తెలిపారు. గిరిజన సంస్కృతి పరిరక్షణ ప్రభుత్వ బాధ్యత అని పేర్కొంటూ, “గిరిజనుల జీవన విధానం,వారిసంప్రదాయాలు క్రమంగా మాయమవుతున్నాయి. మన వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించడానికి ఇలాంటి మ్యూజియం ఎంతో అవసరం” అని మంత్రి అన్నారు. గిరిజన కళాకారుల ప్రతిభను ప్రపంచానికి చాటేందుకు, వారి చేతిపనులకు విస్తృత మార్కెట్‌ను అందించేందుకు ఈ మ్యూజియం దోహదపడుతుంది. భద్రాచలం చుట్టుపక్కల ఉన్న గిరిజన గ్రామాల అభివృద్ధికి ఇది ఒక కీలకమైన అడుగు అని ఆయన పేర్కొన్నారు.

# హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్ష పోటీలో సురేందర్ రెడ్డి దూకుడు

- అందరి తలలో నాలుకలా... సమస్యపై సమరం చేస్తానని హామీలు
- హైకోర్టు న్యాయవాదులందరి చూపు సురేందర్ రెడ్డి వైపే

**హైదరాబాద్ వెలుతురు మార్చి 26:**



తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి రేసు ఉన్న అడ్వకేట్ సురేందర్ రెడ్డి దూసుకెళ్తున్నారు. 2025 మార్చి 28న జరగనున్న ఎన్నికల్లో న్యాయవాదవర్గాలన్నింటిల్లో ఆయన పేరే ప్రముఖంగా వినిపిస్తోంది. వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లా నుండి వచ్చిన ఆయన... తన గురువులు, సీనియర్ కౌన్సెల్ వి. రవి కిరణ్ రావు, ఏపీ హైకోర్టు అదనపు అడ్వకేట్ జనరల్ ఇ. సాంబశివ ప్రతాప్ మద్దతుతో... అంకితభావంతో న్యాయవాద వృత్తిలోకి ప్రవేశించారు. వృత్తి పట్ల నిలువెత్తు నిజాయితీ, అంకితభావం, సమగ్రత, నిబద్ధత అనే విలువలను తొలి నుంచి కాపాడుతూ న్యాయవాద వృత్తిలో కొనసాగుతున్నారు.



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ హైకోర్టుల్లో సుమారు 27 సంవత్సరాల సక్సెస్‌ఫుల్ అడ్వకేట్ గా సేవలు అందించిన చరిత్ర సురేందర్ రెడ్డికి ఉన్నది.ఇదే హైకోర్టులో ఆయన 7,000 కేసులను వాదించిన రికార్డు సైతం ఉన్నది. పార్కింగ్ సమస్యలు, కేసులు దాఖలు చేయడం, కేసు పోస్టింగ్‌లు, ఆర్డర్ కాపీలను స్వీకరించడంలో జాప్యం, రెగ్యులర్ ప్రాక్టీషనర్‌గా ఉండటం వల్ల యువ న్యాయవాదులు ఎదుర్కొంటున్న సవాళ్ళపై ఆయనకు పూర్తిగా అవగాహన ఉన్నది. హైకోర్టులో దీర్ఘకాలికంగా నెలకొన్న సమస్యలు, ఇబ్బందులను శాశ్వత ప్రాతిపదికన పరిష్కరించడానికి ఆయన చాలా ఆచరణాత్మకంగా ముందుకు కదులుతున్నారు. ఎన్నికైన వెంటనే అవసరమైన మార్పులను అమలు చేయడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తానని చెబుతూ సంచలనం సృష్టిస్తున్నారు. తెలంగాణ హైకోర్టులో విభిన్న నేపథ్యాల నుండి అంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళలు న్యాయవాద వృత్తిలోకి ప్రవేశిస్తున్నవారి సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. అందుచేత, వారికి కోర్టులో అందే సౌకర్యాలపై ప్రత్యేక కృషి అనివార్యమని అందరూ అభిప్రాయపడుతున్నారు. న్యాయవాదుల ఆరోగ్యం పరిరక్షించేందుకు కోర్టు ప్రాంగణంలో అవసరమైన వైద్య సౌకర్యాలను ఏర్పాటు చేయడానికి సురేందర్ రెడ్డి హామీలు ప్రకటించడం సర్వత్రా చర్చనీయాంశం అవుతుంది. అధ్యక్ష పోటీలో ఉన్న ప్రముఖ అడ్వకేట్ సురేందర్ రెడ్డి ఇదివరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘం ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడిగా (2006-07), కోశాధికారిగా (2008-09), కార్యదర్శిగా (2011-12)తెలంగాణ హైకోర్టు న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడిగా (2017-18) పనిచేసిన అనుభవం ఉన్నది. ఆయన



పదవీకాలంలో, గత అధ్యక్షుల సమర్థవంతమైన నాయకత్వంలో తెలంగాణ హైకోర్టు గౌరవం, మర్యాదను నిలబెట్టుకున్నది. ఇందులో ఆయన కృషి ఎంతగానో ఉన్నది. హైకోర్టులో లైబ్రరీని పునరుద్ధరించడం, ఖాతాలలో పారదర్శకతను ప్రవేశపెట్టడంలో సురేందర్ రెడ్డి సేవలు ఎంతో విశిష్టమైనవి. ప్రస్తుత ఎన్నికల్లో కూడా అంతే నిబద్ధతతో సభ్యుల సంక్షేమం కోసం పని చేస్తానని చెబుతూ ఎన్నికల్లో విస్తృతం ప్రచారం చేస్తున్నారు. ఆయన హామీలు, వ్యాఖ్యలు న్యాయవాదుల్లో కొత్త ఆలోచనలు రేకెత్తిస్తున్నాయి. 2025-26 సంవత్సరానికి తెలంగాణ హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తనను ఎన్నుకోవాలని అభ్యర్థిస్తున్నారు. హైకోర్టు న్యాయవాదుల ఫిర్యాదులను పరిష్కరిస్తానని బెంచ్ అండ్ బార్ మధ్య స్నేహపూర్వక సంబంధాన్ని కొనసాగించడం ద్వారా ముందుకు అడుగులు వేస్తున్నారు. అయితే, అపార అనుభవం ఉన్న సురేందర్ రెడ్డికే అన్నివర్గాల మద్ధతు లభిస్తుండటం గమనార్హం.

# ఆ ముగ్గురిలో ఎవరు..?

**హైదరాబాద్, మార్చి 26, ( వెలుతురు)**
తెలంగాణ బీజేపీకి రేపో, మాపో కొత్త చీఫ్ బాధ్యతలు చేపట్టనున్నారు. బీజేపీ స్టేట్ చీఫ్ ఎంపిక ఇప్పటికే తుది దశకు చేరుకుంది. పార్టీ చీఫ్ పేరును ప్రకటించడానికి బీజేపీ హైకమాండ్ సిద్ధమైంది. చీఫ్ పేరుపై జాతీయ నాయకత్వం ఓ అంచనాకు వచ్చినట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో రోజు రోజుకీ బీజేపీ బలపడుతుండడంతో ఆ పార్టీ హైమాండ్ తెలంగాణపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలోనే అధ్యక్షుడిని ఆచితూచి ఎంపికచేయాలనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.తెలంగాణలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వం ఏర్పాటుచేసేందకు కావల్సిన లక్షణాలు, అందరినీ కలుపుకుని ముందుకెళ్లడం, అన్ని ప్రాంతాలకు సుపరిచితుడై, స్థాయి, హోదా ఉన్న నాయకుడిని స్టేట్ చీఫ్ గా ఎంపిక చేయాలని పార్టీ హైకమాండ్ నిర్ణయించినట్టుగా తెలిసింది. ఈ నేపథ్యంలోనే అధ్యక్షుడి పేరు కోసం రాష్ట్రానికి చెందిన కీలక నేతలైన కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి, పార్లమెంటరీ బోర్డు సభ్యుడు లక్ష్మణ్‌లతో చర్చించి.. నామినేషనల్ వేయించాల్సిందిగా పార్టీ అధిష్టానం నిర్ణయించినట్టు సమాచారం.కేంద్ర మంత్రి శోభకారంద్లాజేను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు, సంస్థాగత ఎన్నికలకు ఇంఛార్జిగా నియమించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆమె తెలంగాణ రాష్ట్రంలో పర్యటించనున్నారు. హైదరాబాద్ కు చేరుకుని హైకమాండ్ సూచించిన నాయకుడి నుంచి నామినేషన్ స్వీకరించనున్నారు. ఒక్కటే నామినేషన్ దాఖలు చేసి అధ్యక్షుడిని ఏకగ్రీవంగా ఎంపిక చేసి మోదీ నాయకత్వం అధికారికంగా ప్రకటించనుంది. ఇప్పటికే ఇదంతా పార్టీ అధిష్టానం చూసుకుంటుందని రాష్ట్ర బీజేపీ కీలక నేతలు చెబుతున్నారు.అయితే బీజేపీ పార్టీ రాష్ట్రంలో రోజురోజుకీ బలపడుతుండడంతో పార్టీ కొత్త చీఫ్ గా ఎవరు ఎంపిక అయితారో అని సొంత పార్టీ నాయకులు, ఇతర పార్టీల నేతలు, కార్యకర్తలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలోనే అధ్యక్షుడి ఎంపిక ఉత్కంఠను రేపుతోంది. మామూలుగా చీఫ్ రేసులో ఎంపీలు ముందుంటారు. ఇద్దరు, ముగ్గురు మినహా మిగిలిన ఎంపీలు అందరూ తమకంటే తమకు పార్టీ చీఫ్ పోస్టు కావాలని ఆశతో ఉన్నట్టు తెలుస్తోంది. అయితే అధ్యక్ష ఎన్నిక తర్వాత కేంద్ర కేబినెట్ లోకి మరొకరికి ఛాన్స్ ఉందని సమాచారం.కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ వంటి నేతల పేర్లు టీబీజేపీ చీఫ్ రేసులో ఉన్నట్టు టాక్ వినిపిస్తోంది. అయితే తాను పార్టీ అధ్యక్ష రేసులో లేనని బండి సంజయ్ ఇప్పటికే పలు మార్లు క్లారిటీ ఇచ్చేశారు. టీబీజేపీ చీఫ్ కు సంబంధించి జాతీయ నాయకత్వం నిర్ణయం తీసుకుంటుందని ఈటల రాజేందర్ చెబుతున్నారు. ఇటీవల మూడు ఎమ్మెల్సీ స్థానాలకు పోటీ జరిగితే.. రెండు స్థానాలను బీజేపీ గెలుచుకుని మంచి రాజకీయ బలాన్ని పెంచుకుంటుంది. ఈ నేపథ్యంలోనే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాషాయ జెండా రెపరెపలాడాలని కసరత్తు చేస్తోంది. అయితే కొత్త చీఫ్ ఎవరు అయితారు.. పార్టీలో ఏమైనా మార్పులు చేర్పులు ఉంటాయా.. అనేది కూడా హాట్ టాపిక్ గా మారింది.టీబీజేపీ కొత్త చీఫ్ రేసులో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ పేరుతో పాటు మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు పేరు కూడా షార్ట్ లిస్ట్ అయినట్టు టాక్ వినిపిస్తోంది. మరి టీబీజేపీ చీఫ్ పదవి ఎవరిని వరిస్తుందో చూడాలి.




# ఒక్క ఏడాదిలో భాగ్యశ్రీ బోర్సే మూడు సినిమాలు

మాస్ మాహారాజా రవితేజ నటించిన మిస్టర్ బచ్చన్ సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అయ్యింది. కానీ ఈ బ్యూటీ మాత్రం స్పెషల్ అట్రాక్షన్ అయ్యింది. తెలుగులో చేసిన ఒక్క సినిమా నిరాశపరిచింది కానీ... ఈ అమ్మడు స్పీడ్ మాత్రం మాములుగా లేదు. చేసింది తక్కువ సినిమాలే అయినప్పటికీ చూస్తుండగానే స్టార్ బ్యూటీలను వెనక్కు నెట్టేస్తోంది. ప్రస్తుతం ఇండస్ట్రీలో టాక్ ఆఫ్ ది టాలీవుడ్ అవుతోంది ఈ బ్యూటీ. ఫస్ట్ సినిమాతోనే యాక్టింగ్, గ్లామర్ పరంగా మంచి మార్కులే కొట్టేసిన ఈ వయ్యారి.. ప్రస్తుతం దుల్కర్ సల్మాన్ సరసన కాంత సినిమాలో నటిస్తుంది. అలాగే విజయ్ దేవరకొండ జోడిగా కింగ్ డమ్ మూవీ చేస్తుంది. ఇవే కాకుండా తెలుగులో మరిన్ని ఆఫర్స్ కొట్టేసింది. ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేనితో కలిసి కొత్త ప్రాజెక్ట్ చేయనున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి ఈ ఏడాదిలోనే ఏకంగా మూడు సినిమాలో అడియన్స్ ముందుకు రానుంది ఈ వ్యయారి. కింగ్ డమ్ సినిమాలో మేలో రిలీజ్ కానుంది. రామ్ పోతినేనితో చేస్తోన్న సినిమా షూటింగ్ వేగంగా జరుగుతుంది. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే నటిస్తోన్న కాంత మూవీ ఈ ఏడాది చివర్లో విడుదల కానున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాదిలోనే మూడు సినిమాలతో బాక్సాఫీస్ వద్ద సందడి చేయనుంది.

# జపాన్‌లో దేవర సెలబ్రేషన్స్‌లో ఎన్టీఆర్ సందడి



జూనియర్ ఎన్టీఆర్ టైటిల్ రోల్‌లో నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం దేవర. కొరటాల శివ దర్శకత్వం వహించిన ఈ మూవీ రెండు పార్టులుగా తెరకెక్కుతుండగా.. దేవర పార్టు 1 గతేడాది సెప్టెంబర్ 27న థియేటర్లలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలై సూపర్ హిట్ టాక్ తెచ్చుకోవడమే కాకుండా దాదాపు రూ.500 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఇప్పుడు ఇదే సినిమాను జపాన్‌లో విడుదల చేస్తున్నారు మేకర్స్. ఎన్టీఆర్ గత చిత్రాలకు జపాన్‌లో మంచి క్రేజ్ ఉందన్న విషయం తెలిసిందే. ఇప్పటికే అక్కడ విడుదలైన బాద్‌షాతో పాటు ఆర్‌ఆర్‌ఆర్ చిత్రాలు మంచి కలెక్షన్లు సాధించాయి. ఈ నేపథ్యంలోనే దేవర సినిమాను జపాన్‌లో మార్చి 28న గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా జపాన్‌కి వెళ్లిన ఎన్టీఆర్ దర్శకుడు కొరటాల శివ.. జపాన్ అభిమానులను కలవడంతో పాటు అక్కడి స్థానిక మీడియాలలో దేవర ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నారు. అయితే జపాన్ ప్రజల ప్రేమకు ఫిదా అయిన తారక్ తాజాగా వారితో ఉన్న ఒక వీడియోను ఎక్స్ వేదికగా పంచుకున్నాడు. మీ ప్రేమతో నా మనసు నిండిపోయింది. జపనీస్ ప్రేక్షకులు మార్చి 28 నుండి సినిమా హాళ్లలో "దేవర"ని అనుభవించడానికి నేను వేచి ఉండలేను అంటూ రాసుకోచ్చాడు.



# ఆ అందానికి ఎవరైనా ఫిదా అవ్వాలిందే..!

యంగ్ బ్యూటీ శ్రీలీల గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ నటి తన అందంతో ఎంతో మంది మదిని దోచింది. పెళ్లిసందడి సినిమాతో తెలుగు వెండితెరపైకి అడుగు పెట్టి తన గ్లామర్‌తో ఆకట్టుకుంది. అంతే కాకుండా మొదటి సినిమాతోనే మంచి ఫ్యాన్ బేస్ సొంతం చేసుకుంది ఈ నటి. ఈ మూవీ తర్వాత శ్రీలీలకు వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి. ముఖ్యంగా రవితేజ ధమాక సినిమాతో మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ సినిమాలో ఈ అమ్మడు డ్యాన్స్‌కు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు. ఇక ఈ సినిమా తర్వాత శ్రీలీల గుంటూరు కారం, స్కంద, భగవంత్ కేసరి, ఎక్స్ టాఆర్డినరీ బ్యాన్ ఇలా వరస సినిమాలు చేసింది. కానీ ఈ ముద్దుగుమ్మకు అదృష్టం మాత్రం కలిసి రాలేదనే చెప్పాలి. వరసగా ఆఫర్స్ వచ్చినా అవి బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అవ్వడంతో ఒక్కసారిగా శ్రీలీల క్రేజ్ తగ్గిపోయింది. దీంతో అవకాశాలు కూడా అంతగా లేకపోవడంతో ఈ అమ్మడు కాస్త సైలెంట్ అయ్యింది. పుష్ప 2 సినిమాలో కిసక్కి అంటూ తన డ్యాన్స్ గ్లామర్‌తో తెలుగు అభిమానులను పలకరించిన శ్రీలీల మరోసారి రాబిన్ హుడ్ మూవీ ద్వారా థియేటర్లో సందడి చేయడానికి రెడీ అయిపోయింది. అయితే తాజాగా ఈ సినిమా ప్రమోషన్స్‌లో పాల్గొన్న శ్రీలీల స్కైబ్లూ కలర్ చీరలో కనిపించి స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. ఈ శారీలో ఈ ముద్దుగుమ్మ అందాలను చూస్తే ఎవ్వరైనా సరే ఫిదా అవ్వాల్సిందే. అంతలా తన గ్లామర్‌తో ఆకట్టుకుంది కిసక్కీ బ్యూటీ. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఇక ఈ ఫొటోస్ చూసిన నెటిజన్స్ నీలిరంగు చీరలో చందమామలా చాలా అందంగా ఉన్నావంటూ కామెంట్స్ చేస్తున్నారు.

# మురుగదాస్‌ను ఎత్తుకున్న సల్మాన్, అమీర్‌ఖాన్

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న టాప్ సెలబ్రిటీల్లో ముందు వరుసలో ఉంటారు బాలీవుడ్ స్టార్ యాక్టర్లు అమీర్ ఖాన్, సల్మాన్‌ఖాన్, కోలీవుడ్ డైరెక్టర్ ఏఆర్ మురుగదాస్. ఈ ముగ్గురూ ప్రస్తుతం తమ తమ ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్నారు. కాగా బిజీ షెడ్యూల్‌తో ఉన్న ఈ ముగ్గురూ ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తే ఎలా ఉంటుంది.. మూవీ లవర్స్, అభిమానులకు మాత్రం విజువల్ ఫీస్ట్ అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. కాగా ఓ వైపు అమీర్‌ఖాన్ మరోవైపు సల్మాన్ ఖాన్ ఏఆర్ మురుగదాస్‌ను ఎ త్తుకొని చిరునవ్వులు చిందిస్తున్న స్టిల్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. సల్మాన్‌ఖాన్– మురుగదాస్ కాంబోలో వస్తోన్న సికిందర్. ప్రపంచవ్యాప్తంగా 2025 ఈద్ కానుకగా మార్చి 30న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. సికిందర్ ప్రమోషన్స్‌లో భాగంగా ముగ్గురూ ఇలా సందడి చేశారు. ఇప్పుడీ ఫొటో నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. తమ అభిమాన నటీనటులు, దర్శకుడిని ఒకే ఫ్రేమ్‌లో చూసిన ఫాలోవర్లు ఆనందంలో మునిగితేలుతున్నారు. సికిందర్‌లో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. కాజల్ అగర్వాల్ మరో కీ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాద్వాలా నిర్మిస్తుండగా.. సత్యరాజ్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. సమాజంలోని అవినీతి, నేరాలకు వ్యతిరేకంగా పోరాడే వ్యక్తి కథ నేపథ్యంలో ఈ సినిమా రాబోతుందని ఇన్‌సైడ్ టాక్.





# ఓటీటీలో దుమ్మురేపుతున్న గేమ్ ఛేంజం




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, కియారా అద్వానీ జంటగా నటించిన చిత్రం గేమ్ ఛేంజర్. దిగ్గజ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్‌తో బాక్సాఫీస్ వద్ద భారీ డిజాస్టర్‌ను అందుకుంది. ఆర్‌ఆర్‌ఆర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత రామ్ చరణ్ సినిమా కావడంతో మెగా అభిమానులు భారీ నమ్మకం పెట్టుకున్నారు. అయితే శంకర్ అదే పాత స్టోరీతో ప్రేక్షకుల ముందు రావడంతో భారీ నష్టాన్ని చవి చూసింది. రూ.450 కోట్ల బడ్జెట్‌తో ఈ సినిమా రాగా దాదాపు రూ.150 కోట్ల నష్టం వచ్చినట్లు సమాచారం. అయితే ఈ సినిమా ప్రస్తుతం ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతున్న విషయం తెలిసిందే. తెలుగుతో పాటు తమిళ, కన్నడ భాషల్లో ఈ సినిమా ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతుంది. అయితే తాజాగా ఈ మూవీ హిందీ వెర్షన్‌ని జీ5 ఓటీటీ వేదిక మార్చి 07న విడుదల చేసింది. హిందీ వెర్షన్ ఓటీటీలోకి వచ్చిన తొలిరోజు నుంచే ఈ సినిమా టాప్ టెన్‌లో దూసుకుపోతుంది. ఈ చిత్రం హిందీలో ఇప్పటివరకూ 250 మిలియన్ మినిట్స్‌కు పైగా వ్యూస్ సాధించినట్లు జీ5 ఎక్స్ వేదికగా పంచుకుంది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. రామ్‌నందన్ (రామ్‌చరణ్) విశాఖ కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకుంటాడు. ఇదే సమయంలో అభ్యుదయ పార్టీ నాయకుడు, ముఖ్యమంత్రి సత్యమూర్తి (శ్రీకాంత్) పదవీకాలం మరో ఏడాదిలో ముగుస్తుంది. సత్యమూర్తి కొడుకు బొబ్బిలి మోపిదేవి (ఎస్.జె.సూర్య) ముఖ్యమంత్రి కుర్చీపై కన్నేస్తాడు. తండ్రిని అడ్డుతొలగించి పదవి కోసం ఓ పన్నాగం పన్నుతాడు. సరిగ్గా ఇదే సమయంలో రామ్‌నందన్‌కు సంబంధించిన ఓ రహస్యం బయటపడుతుంది. ఏమిటా రహస్యం..? రామ్‌నందన్‌కు సత్యమూర్తికి వున్న అనుబంధం ఏమిటి..? ఈ కథలో అప్పన్న (రామ్‌చరణ్) ఎవరు? ముఖ్యమంత్రి కుర్చీ కోసం మోపిదేవి చేసిన కుట్రలని రామ్‌నందన్ ఎలా తిప్పికొట్టాడు? ఇవన్నీ తెరపై చూడాలి.

# మోహన్‌లాల్ పూజలపై ముస్లింలు ఆగ్రహం

ఇద్దరు దక్షిణాది సూపర్‌స్టార్లే. చాలామంది వాళ్లిద్దరు ఇండస్ట్రీలో ప్రత్యర్థులని పొరపడుతారు.. కాని ఇద్దరు ఆప్తమిత్రులు మమ్ముటి , మోహన్‌లాల్ ఫ్రెండ్‌షిప్ విషయంలో కొత్త వివాదం తెరపైకి వచ్చింది. అనారోగ్యంతో బాధపడుతున్న మమ్ముట్టి తొందరగా కోలుకోవాలని శబరిమల అయ్యప్ప ఆలయంలో మోహన్‌లాల్ పూజలు చేయడంపై వివాదం రాజుకుంది. శబరిమలలో మోహన్‌లాల్ పూజలు చేసిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారడంతో ఆయనపై ముస్లిం సంస్థలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మమ్ముటి ముస్లిం.. ఆయన అసలు పేరు మహ్మద్ కుట్టి.. అలాంటప్పుడు ఆయన వేగంగా కోలుకోవాలని అల్లానే ప్రార్థించాలి .. కాని అయ్యప్పస్వామిని ఎలా మోహన్‌లాల్ వేడుకుంటారని కొన్ని ముస్లిం సంస్థలు ప్రశ్నిస్తున్నాయి. శబరిమలలో మోహన్‌లాల్ ఆయన కోసం ప్రత్యేక పూజలు చేయడాన్ని తప్పుపడుతున్నాయి. వాస్తవానికి చాలామంది అభిమానులు మోహన్‌లాల్ తీరును ప్రశంసించారు. కాని కొంతమంది ఇస్లామిక్ పద్ధతులను అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే తనపై విమర్శలు చేస్తున్న వాళ్ల తీరుపై మండిపడ్డారు మోహన్‌లాల్. మమ్ముట్టి తనకు ఆప్తమిత్రుడని , అలాంటప్పుడు ఆయన ఆరోగ్యం కోసం పూజలు చేస్తే ఎలా తప్పు అవుతుందని ప్రశ్నించారు. మమ్ముట్టి అనారోగ్యం నుంచి వేగంగా కోలుకుంటున్నారని తెలిపారు.. మమ్ముట్టి ఆరోగ్యంపై గత కొంతకాలంగా సంచలన వార్తలు వెలుగు లోకి వస్తున్నాయి. మమ్ముట్టి క్యాన్సర్‌తో బాధపడుతున్నారని పుకార్లు షికార్లు చేశాయి. అయితే ఈ వార్తలు అవాస్తవమని వివరణ ఇచ్చారు మమ్ముట్టి.. ప్రస్తుతం తాను రంజాన్ ఉపవాస దీక్షలో ఉన్నట్టు స్టేట్‌మెంట్ ఇచ్చారు.



# బీసీ ఉచ్చులో బీజేపీ

హైదరాబాద్, మార్చి 26, ( వెలుతురు)

బీసీ రిజర్వేషన్ బిల్లు శాసన సభలోను, శాసన మండలిలో ఆమోదం పొందింది. ఇక బీసీ రిజర్వేషన్లు పెరగనున్నాయి. ఇప్పటి దాకా విద్య ఉద్యోగ, రాజకీయ అవకాశాల్లో బీసీలకు 29 శాతం రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి. దాన్ని పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీని కోసం రాష్ట్రవ్యాప్తంగా కుల గణన నిర్వహించింది. ఈ గణనలో 56.36 శాతం బీసీలు రాష్ట్రంలో ఉన్నట్లు తేలింది. ఈ మేరకు బీసీలకు 42 శాతానికి రిజర్వేషన్ల పెంచుతూ రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఆ మేరకు సంబంధింత బిల్లులకు చట్ట సభలు ఆమోద ముద్ర వేశాయి. అంటే ఇక నుంచి విద్యా సంస్థల్లో, ప్రభుత్వ నియామకాల్లో, అదే రీతిలో పంచాయతీ, మున్సిపాలిటీ, కార్పోరేషన్ వంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల ఫలాలు బీసీలకు దక్కనున్నాయి. ఇంతటితో పని పూర్తి అయినట్లు కాలేదు. కేవలం రాష్ట్ర ప్రభుత్వంలోని చట్ట సభలు బిల్లుకు ఆమోద తెలిపి కేంద్రానికి పంపనుంది.దేశంలో రిజర్వేషన్ల పెంచాలన్నా, తగ్గించాలన్నా, ఆయా కులాల జాబితాను మార్చాలన్నా రాష్ట్రాలకు అధికారం లేదు. ఈ అంశం కేంద్ర జాబితాలోది. కేంద్రమే నిర్ణయం తీసుకోవాలి. ఇక చట్ట సభల ఆమోదం పొందిన ఈ రిజర్వేషన్ల పెంపు బిల్లును రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపనుంది. ఆ బిల్లును పార్లమెంట్ మూడింట రెండు వంతుల మెజార్టీతో ఆమోదించాలి. ఎందుకంటే సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పుల ప్రకారం ఎస్సీ,ఎస్టీ, బీసీలకు ఇచ్చే రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదు. అలా మించితే రాజ్యాంగ సవరణ చేసి షెడ్యూల్ -9లో చేర్చాలి. ఈ రిజర్వేషన్లు బీసీలకు రిజర్వేషన్ పెంచి ఇస్తే ప్రస్తుతం ఎస్సీలకు 15శాతం, ఎస్టీలకు 10 శాతం కలుపుకుంటే మొత్తం 67 శాతానికి చేరుకుంటుంది. ఇది సుప్రీం కోర్టు తీర్పులకు వ్యతిరేకం. అలా సవరణ చేయాలంటే అందుకు సరైన కారణాలు వెల్లడించారు. అందుకు తగిన గణాంక సమాచారం అందుబాటులో ఉంటే అప్పుడు తగిన కారణాలతో రిజర్వేషన్లు 50 శాతం కంటే ఎక్కువగా పెంచుకోవచ్చని సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఉన్నాయి. ఈ కారణలతోనే రేవంత్ సర్కార్ బీసీ కమిషన్ ఏర్పాటు చేసి లీగల్‌గా ఎదుర్కొనే రీతిలో పటిష్టంగానే బీసీ గణన చేపట్టింది. సమగ్ర కుటుంబ సర్వే తర్వాతనే బీసీ లెక్కలను తెల్చి చెప్పింది. ఆ తర్వాత చట్టసభల్లో ఈ బిల్లులకు ఆమోద ముద్ర పడింది. ఇక




ఇప్పుడు బీసీ రిజర్వేషన్ల పెంపు బంతి కేంద్రం కోర్టులో పడేసింది. పార్లమెంట్‌లో మూడింట రెండు వంతుల మద్దతు ఇస్తే రాజ్యాంగ సవరణ వీలవుతుంది. అప్పుడే రాష్ట్రంలో పెంచిన బీసీ రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయి.కాంగ్రెస్ అధికారంలోకి రాక ముందే బీసీ గణన చేపడతామని చెప్పింది. బీసీ రిజర్వేషన్లు పెంచాల్సిన అవసరం ఉందని ఆ పార్టీ ముఖ్యనేత రాహూల్ గాంధీ చెప్పారు. తెలంగాణ ఎన్నికల్లో ఇదే ప్రస్తావించారు. అందుకు అనుగుణంగా రేవంత్ సర్కార్ ఇప్పుడు బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపింది. అయితే దేశవ్యాప్త కులగణన విషయంలో మోదీ సర్కార్ సానుకూలంగా స్పందిస్తుందా అన్నది వేచి చూడాలి. ఎందుకంటే పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బీసీలంతా ఐక్యంగా ఉండాలని, బీసీ లెక్కలు అవసరం లేదన్న రీతిలో మోదీ నర్మగర్భంగా తన అభిప్రాయాన్ని వెళ్లడించారు. ఇప్పుడు తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు పెంపు బిల్లుకు ఆమోద ముద్ర వేస్తే అది కాంగ్రెస్ పార్టీకి దేశవ్యాప్తంగా ఓ అస్త్రంగా మారనుంది. తెలంగాణలో కాంగ్రెస్ ను గెలిపించినందుకు మేం బీసీలకు మేలు చేసేలా రిజర్వేషన్లు పెంచామని, పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టింది చేసి చూపించామని చెప్పుకునే పరిస్థితి ఉంటుంది. అలా బీసీ ఓటు బ్యాంకు కాంగ్రెస్‌కు దగ్గరయ్యే అవకాశం లేకపోలేదు. ఇలా కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉండేలా మోదీ సర్కార్ తెలంగాణ బీసీ రిజర్వేన్ల పెంపు బిల్లుకు సానుకూలంగా స్పందిస్తుందా లేదా చూడాలి.తెలంగాణ బీసీ రిజర్వేషన్ల పెంపునకు అనుకూలంగా ఎన్డీఏ ప్రభుత్వం ఆమోద ముద్ర వేస్తే తేనె తుట్ట కదిపినట్లే. ఇదే రీతిలో అన్ని రాష్ట్రాల నుంచి రిజర్వేషన్ల పెంచాలన్న డిమాండ్లు వస్తాయి. బీజేపీ పాలిత రాష్ట్రాల నుంచి ఈ సమస్య ఎదురుకావచ్చు. ఒక వేళ ఈ రిజర్వేషన్ల బిల్లుపై ఎలాంటి చర్చ లేకుండా పక్కన పెడితే బీసీ వ్యతిరేక పార్టీగా బీజేపికి తెలంగాణలోను, దేశవ్యాప్తంగా ముద్రపడే అవకాశం ఉంటుంది. ఇలాంటి డిమాండ్లే ఏపీ నుంచి, ఇతర ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల నుంచి వచ్చే అవకాశం ఉంది. వారిని కాదని కేంద్రంలో బలహీనంగా ఉన్న బీజేపీ పార్టీ నిర్లయం తీసుకోలేని పరిస్థితి. ఒక వేళ తీసుకుంటే ఆ సక్సెస్ తన ఖాతాలో పడుతుందా లేక మొదటి నుంచి బీసీ రాగం వినిపించిన కాంగ్రెస్ ఖాతాలో పడుతుందా అన్న డైలమా కమలనాథుల్లో లేకపోలేదు. రానున్న రోజుల్లో ఈ బీసీ ఉచ్చు నుంచి బీజేపీ ఎలా తప్పుకుంటుందో వేచి చూడాలి. అయితే తెలంగాణలోని రాజకీయ పార్టీలను తీసుకుని ప్రధానికి కలవాలని ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే ఈ రిజర్వేషన్ల బిల్లు ఎందాక ముందుకు సాగి ఆచరణలోకి వస్తుందో మాత్రం వేచి చూడాలి.

# ఘాట్ కేసర్ కు మారనున్న గులాబీ మీటింగ్




హైదరాబాద్, మార్చి 26, ( వెలుతురు)

బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకల్ని వరంగల్ బదులు ఘట్‌కేసర్‌లో నిర్వహించాలని ఆ పార్టీ భావిస్తోంది. తొలుత వరంగల్‌లో నిర్వహిస్తారని ప్రచారం జరగడంతో ఈ మేరకు స్థానిక బీఆర్ఎస్ నేతలు వరంగల్ రింగ్ రోడ్డును ఆనుకుని ఉన్న దేవన్నపేట, కడిపికొండ సమీపంలోని భట్టుపల్లి స్థలాన్ని కూడా పరిశీలిస్తున్నారు.అనూహ్యంగా పార్టీ అధినేత కేసీఆర్ సభ నిర్వహణ స్థలాన్ని మార్చేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. మేడ్చల మల్కాజ్ గిరి జిల్లా పరిధి ఘట్ కేసర్ సమీపంలో సభ నిర్వహించేందుకు నిర్ణయించినట్లు తెలిసింది. ఈ మేరకు అక్కడి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు సభ నిర్వహణకు అనువైన స్థలాన్ని పరిశీలించాల్సిందిగా సూచించినట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. సభా స్థలం మార్పుపై అధికారికంగా పార్టీ నుంచి ఎలాంటి నిర్ణయం వెలువడనప్పటికీ.. ఘట్ కేసర్ ను ఫైనల్ చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.బీఆర్ఎస్ (టీఆర్ఎస్) పార్టీ 2001 ఏప్రిల్ 27వ తేదీన ఆవిర్భవించగా.. పార్టీ ఏర్పడి 20 ఏళ్లు అవుతున్న సందర్భంగా 2021 నవంబర్ 29 దీక్ష దివస్ రోజున 'విజయ గర్జన సభ' పేరున భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు అప్పట్లో పార్టీ సన్నాహాలు చేసింది. ఈ మేరకు వరంగల్ నగర శివారులోని దేవన్నపేట సమీపంలో ఉన్న నిరుప్ నగర్ తండా స్థలాన్ని పరిశీలించారు. మొత్తంగా 1100 ఎకరాల్లో సభ నిర్వహించేలా ప్లాన్ వేశారు.అందులో 300 ఎకరాల్లో సభా ప్రాంగణం, నాలుగు చోట్లా 800 ఎకరాల్లో వెహికిల్ పార్కింగ్ కోసమని అంచనా వేశారు. కానీ అప్పటికే ఆ చుట్టుపక్కల మొత్తం రైతులు వరి, పత్తి, తదితర పంటలు సాగు చేసుకుంటుండగా, ఆ పొలాలన్నీ చదును చేసేందుకు ప్రయత్నించారు. దీంతో అక్కడి రైతులు తీవ్రంగా వ్యతిరేకించి, ఆందోళనలు చేపట్టారు.రోడ్డెక్కి నిరసనలు చేపట్టడంతో పాటు పొలాల వద్దే మకాం ఏర్పాటు చేసుకుని తమ భూములను చదును చేయకుండా కాపలా ఉన్నారు. అప్పటి ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు ఇలా.. ఎవరు వచ్చినా అడ్డుకుని తమ నిరసనను వెల్లగక్కారు. కాగా అప్పటికే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత రావడం, అంతలోనే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో విజయ గర్జన సభను పార్టీ వాయిదా వేసుకోవాల్సి వచ్చింది.గతంలో విజయ గర్జన సభ రద్దు కాగా.. పార్టీ ఏర్పడి 25 ఏళ్లు అవుతున్న సందర్భంగా 2025 ఏప్రిల్ 27న నిర్వహించనున్న రజతోత్సవ సంబరాలను పార్టీ అధిష్టానం మరోసారి వరంగల్ నే ఎంచుకుంది. ఈ మేరకు కొద్ది రోజుల కిందట పార్టీ అధినేత కేసీఆర్ పార్టీ నేతలతో సమావేశమై వరంగల్ లో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు చేయాల్సిందిగా ఆదేశించారు. దీంతో ఆ పార్టీ నేతలు దేవన్నపేట, భట్టుపల్లి ప్రాంతాల్లోని స్థలాలను పరిశీలిస్తున్నారు.అక్కడి రైతులతో మాట్లాడి స్థలాలను వెకెట్ చేయించే ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ ఇంతలోనే పార్టీ నిర్ణయం మారినట్లు తెలుస్తోంది. పార్టీ అధినేత కేసీఆర్ రజతోత్సవ సంబరాలను హైదరాబాద్ కు అతి సమీపంలో ఉన్న మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా పరిధి ఘట్ కేసర్ లో నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఈ మేరకు అక్కడి ఎమ్మెల్యే మల్లారెడ్డికి సమాచారం అందించినట్లు సమాచారం. సభ నిర్వహణకు స్థలం పరిశీలించాల్సిందిగా సూచించడంతో మల్లారెడ్డి ఈ మేరకు ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు తెలిసింది.ఓ వైపు వరంగల్ లో సభ నిర్వహణ కోసం దేవన్నపేట సమీపంలో ప్రాంతాన్ని పరిశీలిస్తుండగా, మరో వైపు ఘట్ కేసర్ పేరు అనూహ్యంగా తెర మీదకు వచ్చింది. దీంతో సభ ఎక్కడ జరుగుతుందోననే చర్చ జరుగుతోంది. హైదరాబాద్ కు దగ్గర్లో ఉన్న ఘట్ కేసర్ లో నిర్వహిస్తారా.. లేదా గతంలో వరంగల్ విజయ గర్జన సభ క్యాన్సిల్ అయ్యింది కాబట్టి వరంగల్ లోనే నిర్వహిస్తారా అనేది హాట్ టాపిక్ గా మారింది.కాగా రెండు, మూడు చోట్ల స్థలాన్ని పరిశీలించి, ఎక్కడ అనుకూలంగా ఉంటే అక్కడే సభ నిర్వహించే అవకాశం ఉంటుందని పార్టీ నాయకులు అంటున్నారు. కాగా సభ నిర్వహణ స్థలం మార్పుపై అధికారికంగా గులాబీ పార్టీ నాయకులు ఇంతవరకు స్పందించకపోవడంతో వరంగల్ లోనే సభ ఉంటుందని స్థానిక నాయకులు చెబుతున్నారు. మరి పార్టీ అధినేత సభ నిర్వహణపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో.. ఏ స్థలాన్ని ఫైనల్ చేస్తారో చూడాలి.

# అప్పులు ఉన్నా ఐటీ ఠీవి

- తెలంగాణపై లోకసభలో కేంద్రమంత్రి

హైదరాబాద్, మార్చి 26, ( వెలుతురు)



తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా ఎదుగుదల పథంలో ఉన్నప్పటికీ, దాని అప్పుల భారం గురించి కేంద్ర ప్రభుత్వం ఇటీవల లోక్‌సభలో కీలక వివరాలను వెల్లడించింది. కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ప్రకారం, తెలంగాణ రాష్ట్ర అప్పు ప్రస్తుతం రూ.4,42,298 కోట్లుగా ఉంది. ఈ మొత్తంతో దేశంలోని రాష్ట్రాల అప్పుల జాబితాలో తెలంగాణ 24వ స్థానంలో నిలిచింది. ఈ అప్పులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి తెచ్చినప్పటికీ, అదే సమయంలో రాష్ట్రంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో గణనీయమైన పురోగతి కనిపిస్తోంది. గత ఆరు సంవత్సరాల్లో 10,189 ఐఖీ కంపెనీలు ప్రారంభమవ్వడం దీనికి నిదర్శనం.కేంద్ర మంత్రి హర్ష మల్హోత్రా ఇచ్చిన సమాచారం ప్రకారం, ఈ కంపెనీలు రాష్ట్ర ఆర్థిక వృద్ధికి ఊతమిచ్చాయి. గత ఐదేళ్లలో ఈ సంస్థల ద్వారా రూ.14,865 కోట్ల టర్నోవర్ సాధించడం గమనార్హం. అయితే, అదే కాలంలో 3,369 IT సంస్థలు మూతపడటం కూడా ఆందోళనకర విషయం. ఈ గణాంకాలు తెలంగాణలో IT రంగం వేగంగా విస్తరిస్తున్నప్పటికీ, దాన్ని నిలబెట్టుకోవడంలో సవాళ్లు ఉన్నాయని సూచిస్తున్నాయి.రాష్ట్రంలో అప్పులు పెరగడానికి వివిధ కారణాలు ఉండవచ్చు. మౌలిక వసతుల అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ఇతర ఖర్చులు ఇందులో భాగంగా ఉంటాయి. అయినప్పటికీ, %ఖ% రంగం ద్వారా వచ్చే ఆదాయం ఈ అప్పుల భారాన్ని తగ్గించే దిశగా ఒక అవకాశంగా కనిపిస్తోంది. తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్‌ను %ఖ% హబ్‌గా మార్చడంలో సాధించిన విజయం దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. అయితే, సంస్థలు మూతపడకుండా నిరంతరం వృద్ధిని కొనసాగించేందుకు వ్యూహాత్మక చర్యలు అవసరం. మొత్తంగా, తెలంగాణ ఆర్థిక స్థితి ఒక వైపు అప్పుల భారంతో కొనసాగుతుండగా, మరోవైపు %ఖ% రంగంలో అవకాశాలతో సమతుల్యం పాటిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ రెండు అంశాలను సమర్థవంతంగా నిర్వహించగలిగితే, భవిష్యత్తులో ఆర్థిక స్థిరత్వం సాధ్యమవుతుంది. ఐఖీ కంపెనీల సంఖ్యను పెంచడంతో పాటు వాటి దీర్ఘకాలిక ఉనికికి ప్రణాళికలు రూపొందించడం ద్వారా అప్పులను నియంత్రించే దిశగా అడుగులు వేయవచ్చు.

## ఉపాధి కూలీలకు అండ

- పని క్షేత్రాల్లో రక్షణ చర్యలు



నిజామాబాద్,మార్చి26( వెలుతురు):

జిల్లాలో వేసవి నిబంధనలతో ఉపాధిహామీ పనులను చేపడుతున్నారు. పూర్తి రక్షణ చర్యలతో పనులకు హాజరయ్యేలా డీఆర్‌డీవో అధికారులు ప్రణాళికలు తయారు చేశారు. మరోవైపు ఎండల ప్రభావం అధికంగా ఉండడంతో కూలీలు పనిచేసే ప్రాంతాల్లో వసతులు కల్పిస్తున్నారు. నీడతో పాటు మంచినీటి సదుపాయం కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామసభల్లో గుర్తించిన పనులను చేపడుతూ స్థానికులకు ఉపాధి కల్పిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఉపాధిహామీ పథకంలో భాగంగా నీటిగుంటలు, ఇంకుడు గుంతలు, మొక్కల పెంపకం, కందకాలు, చెక్‌డ్యాం కాలువల్లో పూడికతీత పనులు ఊటకుంటలు, టేకు నర్సరీలు, కిచెన్ షెడ్‌లు, గడ్డి పెంపకం, పశువుల నీటి తొట్టెలు, పండ్లతోటల పెంపకం, డంపిగ్‌యార్డులు, మరుగుదొడ్ల నిర్మాణం, నీటి నిల్వలకు సంబంధించిన పనులు, ప్రభుత్వ పాఠశాలలో వంటశాలల నిర్మాణాలను చేపడుతారు.కూలీల సంఖ్యను మరింత పెంచేందుకు ఎంపీడీవోలు, ఉపాధిహామీ ఏపీవోలు, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పనుల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. కూలీలకు పనిరోజులు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందుకోసం అధికారులు ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు గ్రామాల్లో పర్యటిస్తూ పనులను పర్యవేక్షిస్తాయి. జూన్‌నాటికి నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేస్తామని అధికారులు అంటున్నారు. పేదలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంలో కేంద్రం ప్రవేశపెట్టిన జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలకు ఎంతగానో ఉపయోగపడుతోంది. వేసవిలో గ్రామాల్లోని పేదలు వ్యవసాయ కూలీలు పనులు లేకపోవడంతో ఎక్కువ మంది ఉపాధిహామీ పనులపై ఆధారపడుతున్నారు.

## జడ్పీటిసి ఖాళీల భర్తీ తరవాతే ఎన్నిక

- కడప జడ్పీటిసి పై హైకోర్టులో పిటిషన్

అమరావతి,మార్చి26( వెలుతురు):

ఉమ్మడి కడప జిల్లా.. జిల్లా పరిషత్ చైర్మన్ ఎన్నిక వివాదం ఇప్పుడు హైకోర్టు వరకు చేరింది.. జడ్పీ చైర్మన్ ఎన్నికను వాయిదా వేయాలంటూ గోపవరం జడ్పీటీసీ జయరాం రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కడప జిల్లాలో ఖాళీగా ఉన్న రెండు జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించాలని తన పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే, ఈ నెల 27న జిల్లా పరిషత్ చైర్మన్ ఎన్నిక నిర్వహించాలని ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. ఖాళీగా ఉన్న 2 స్థానాలకు ఎన్నికలు జరపకుండా చైర్మన్ ఎన్నిక జరపడం వల్ల తాను నష్టపోతున్నట్లు- అఫిడవిట్‌లో పేర్కొన్నారు. తాను జిల్లా పరిషత్ చైర్మన్ ఎన్నికలలో పోటీ- చేయనున్నానని.. ఖాళీగా ఉన్న స్థానాలకు ఎన్నికలు జరగకపోవడం వల్ల తనకు నష్టం జరుగుతున్నట్లు- ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సంఘం ఖాళీగా ఉన్న పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాల ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వకుండా, జడ్పీ చైర్మన్ ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వడంపై ఆయన సవాలు చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.. జడ్పీ చైర్మన్ ఎన్నికపై ఎన్నికల సంఘం ఇచ్చిన నోటిఫికేషన్ ను వాయిదా వేయాలని అందులో పేర్కొన్నారు. టీ-డీపీ జడ్పీ చైర్మన్ రేస్ లో లేదని అంటూనే మరో ప్రక్క టీ-డీపీ జడ్పీటీసీ జయరాం రెడ్డి హైకోర్టులో పిటిషన్ వేయడంపై మరోమారు ఉత్కంఠ నెలకొంది. అయితే, టీడీపీ జడ్పీటీసీ జయరాం రెడ్డి వేసిన పిటిషన్ పై హైకోర్టులో విచారణ జరగనుంది..

## కొడాలి నానికి అస్వస్థత..ఆస్పత్రిలో చేరిక

హైదరాబాద్,మార్చి26( వెలుతురు):



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి కొడాలి నాని తీవ్ర అస్వస్థతకు గురయ్యారట.. హైదరాబాద్‌లో ఉన్న కొడాలి నాని అస్వస్థతకు గురయ్యారు.. ఛాతిలో నొప్పిరావడంతో.. గుర్తించిన కుటుంబ సభ్యులు వెంటనే ఏఐజీ ఆస్పత్రికి తరలించారు.. ప్రస్తుతం ఏఐజీ ఆస్పత్రిలో వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. కొడాలి నాని గ్యాస్ట్రిక్ సమస్యతో ఆస్పత్రిలో అడ్మిట్ అయ్యారని చెబుతున్నారు ఏఐజీ వైద్యులు.. కాగా, గతంలో గుండె సంబంధిత సమస్యలతో కొడాలి నాని ఇబ్బంది పడ్డారు.. దీంతో, ఇప్పుడు గ్యాస్ట్రిక్ సమస్యయేనా..? లేక మళ్లీ గుండెకు సంబంధించిన ఏదైనా ఇబ్బంది జరిగిందా? అనేది తేల్చేందుకు సంబంధిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. కాగా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా ఉన్న కొడాలి నాని.. గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వరుస విజయాలు సాధించారు.. వైసీపీ ప్రభుత్వ హయాంలో.. వైఎస్ జగన్ తొలి కేబినెట్‌లో మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు.. జగన్ కేబినెట్ 2.0లో ఆయనకు మంత్రి పదవి దక్కలేదు.. ఇక, ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో కొడాలి నాని మరోసారి గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగినా ఓటమి పాలైన విషయం విదితమే..

## అడవిపందుల దాడితో పంటలకు నష్టం

ఆదిలాబాద్,మార్చి26( వెలుతురు):

ఆదిలాబాద్ జిల్లాలో అడవి పందుల బెడద రైతులను కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. చేతికొచ్చే పంటలను పందుల మంద ధ్వంసం చేస్తోంది. ప్రధానంగా మక్కపంటకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. పంటల రక్షణతో పాటు ప్రమాదాలను నివారించడానికి అటవీశాఖ అధికారులు పంటలపై దాడి చేస్తున్న అడవి పందులను కాల్చివేతకు చర్యలు చేపట్టారు. పందుల బారి నుంచి పంటలను కాపాడు కునేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా యాసంగిలో రైతులు వేరుశనగ, శనగ, జొన్న పంటలను సాగు చేస్తున్నారు. చేతికి వచ్చిన పంటలపై అడవి పందులు దాడి చేసి నాశనం చేస్తున్నాయి. ఫలితంగా రైతులు పంటలను నష్టపోతున్నారు. దీంతో రైతులు పంటలకు విద్యుత్తీగలను అమర్చుకుంటుండగా ప్రమాదాలు జరుగుతున్నాయి.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com